సంపుటి : 72 సంచిక : 34 పుటలు : 44

జాగృతి


కలి 5121 - శ్రీ శార్వరి జ్యేష్ఠ బహుళ తదియ
08-14 జూన్ 2020
వెల : ₹15/-

కోవిడ్ 19 @ 2,00,000


ఆహారభద్రత మీద మిడతల దాడి

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S8242 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.


జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.200/-



వెల : ₹.250/-



వెల : ₹.250/-




వెల : ₹.200/-



వెల : ₹.120/-




వెల : ₹.50/-




వెల : ₹.250/-




వెల : ₹.90/-




వెల : ₹.200/-




వెల : ₹.400/-




వెల : ₹.250/-




వెల : ₹.495/-



వెల : ₹.400/-



వెల : ₹. 499/-



వెల : ₹.399/-

నవయుగ భారతి ప్రచురణలకై సందర్శించండి

సాహిత్య నికేతన్
3-4-852, కేశవనిలయం,
బర్కత్‌పురా, హైదరాబాద్ -27
దూరవాణి : 040-27563236

సాహిత్య నికేతన్
ఏలూరురోడ్, గవర్నరుపేట,
విజయవాడ - 2.
దూరవాణి : 9440643348

సాహిత్య నికేతన్
విశాఖపట్నం
సెల్ : 90000 66776

భారతమాత బుక్ హౌస్
తిరుపతి
సెల్ : 92999 01355

జాగృతి ప్రత్యేక పోటీల ఫలితాలు

కరోనా లాక్‌డౌన్‌తో ఏర్పడిన ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో జాగృతి నిర్వహించిన వివిధ ప్రత్యేక పోటీలకు పాఠకుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ పోటీల్లో పాల్గొని జాగృతిపై శ్రద్ధ కనబరచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.. ముమ్ముందు కూడా మీ ఆసక్తి ఇలాగే ఉండాలని కోరుతున్నాం.

1. ఎ.మాధవి	తిరుపతి
2. జి. శ్రీనివాస్	నారాయణపేట్
3. జి. ప్రవీణ్	కోరుట్ల, జగిత్యాల
4. ఎం. కురుమూర్తి	వనపర్తి
5. సిహెచ్. మహేశ్వర్	రాయికల్, జగిత్యాల
6. కృష్ణకుమారి	నారాయణపేట్
7. టి. రామలింగయ్య	గద్దలగుంట, ఒంగోలు, ప్రకాశం
8. పి. శ్రీపతి	ఒంగోలు, ప్రకాశం
9. ఎ. బస్వరాజ్	జహీరాబాద్, సంగారెడ్డి
10. భగవద్గీత	వనపర్తి

గతవారం సమాధానాలు: 1-ఎ, 2-బి, 3-బి, 4-సి, 5-ఎ, 6-డి, 7-ఎ, 8-సి, 9-బి, 10-ఎ.

కార్టూన్ పోటీ విజేతలు

1. రామ్‌ప్రసాద్
2. పెండేల
3. శర్మ
4. సంబంగి
5. సత్య

'బొమ్మలు గీయండి' విజేత

గమనిక : పాఠకుల నుంచి సరైన స్పందన రానందున చిత్ర మాలిక విజేతను ప్రకటించలేకపోతున్నాం.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, 1-1-60/5, Musheerabad, RTC 'X' Road, Hyderabad-500 020. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad -500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం
(ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి	అసోసియేట్ ఎడిటర్	**9959310103**
కె. హరీష్	సబ్ ఎడిటర్	**9959991304**
డీఆర్ఎస్ నరేంద్ర	సబ్ ఎడిటర్	**9441433188**

డిజైనర్లు : సిహెచ్. కుమార్, జి. తుకారాం

జాగృతి చందా – సూచనలు

5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాము. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

చందా కట్టించే వారికి సూచనలు :

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- బ్యాంకు ఖాతాలో నగదు వేసేవారు చార్జీల కింద మరో రూ.50 పంపాలి. ఆన్‌లైన్/చెక్ ద్వారా చెల్లిస్తే చార్జీలు ఉండవు. డబ్బు పంపాక 040- 27561453 9959997013, 9440652115 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

చందా పంపవలసిన చిరునామా :

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 62170399960, SBI, Isamia Bazar Branch, IFSC : SBIN0005895, PAN : AAATJ3829L**
- **చెక్కు, డిడిపై Jagriti Prakashan Trust అని ఆంగ్లంలో రాయాలి.**

మార్కెటింగ్, సర్క్యులేషన్, వ్యాపార ప్రకటనల వివరాల కోసం
(ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

బి. నాగరాజు సర్క్యులేషన్ మేనేజర్ **040-27561453/9959997013**
వి. రామకృష్ణ అడ్వర్‌టైజింగ్ మేనేజర్ **9440652115**

కోవిడ్ 19 పాజిటివ్ కేసులు మనదేశంలో రెండు లక్షలకు చేరుకున్నాయి. జర్మనీ, ఫ్రాన్స్‌లను దేశం అధిగమించింది. మొన్నటిదాకా కొవిడ్ కేసులలో పదో స్థానంలో ఉన్న మనం హఠాత్తుగా ఏడో స్థానానికి చేరుకున్నాం. ఇవి కలవరపెట్టే వార్తలు. మరణాల రేటు తక్కువే. అది మాత్రం సంతోషించదగ్గదే. కానీ పెరిగిపోతున్న కేసులు, పర్యవసానాల గురించి పట్టించుకుంటున్నవారు స్వల్పంగానే ఉన్నారని అనిపిస్తుంది. అదేదో కేంద్రం బాధ్యత అన్నట్టే కొన్ని పార్టీలు భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. ఈ సంగతి అలా ఉంచితే, ఐదో దశ లాక్‌డౌన్ ఆరంభమైంది. దీని ఉద్దేశం, లాక్‌డౌన్ నుంచి దేశాన్ని సాధారణ పరిస్థితులలోకి తీసుకురావడం. ఇది దశల వారీగా జరిపించడం ఇందులో భాగం. ఇది మంచిదే. కానీ ఈ విషయంలో రాష్ట్రాల మధ్య సయోధ్య లేకపోతే వచ్చే సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇందుకు మంచి ఉదాహరణ, రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలు. లాక్‌డౌన్ నుంచి సడలింపు వచ్చిందన్న సాంత్వన, చిరకాలంగా వాయిదా పడుతున్న ప్రయాణాలకు అవకాశం వచ్చిందన్న తృప్తి సాధారణ ప్రజలకు లేకుండా పోయాయి.


ఐదో దశ లాక్‌డౌన్ ప్రకారం రాష్ట్రాల మధ్య రాకపోకల మీద నిషేధం తొలగిపోయింది. కానీ తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ వెళుతున్న ప్రయాణికుల అగచాట్ల గురించి వస్తున్న వార్తలు చూస్తుంటే బాధ కలుగుతుంది. అది కూడా ఒక్కొక్క సరిహద్దు దగ్గర ఒక్కొక్క నిబంధన. కొన్నిచోట్ల ఈపాస్‌లు అడుగుతున్నారు. కొన్నిచోట్ల వివరాలు తీసుకుని పంపేస్తున్నారు. ఒకటిరెండు చోట్ల క్వారంటయిన్ ముద్ర వేసి సాగనంపుతున్నారు. ఇంకొన్నిచోట్ల అసలు అనుమతించడం లేదు. ఇవన్నీ పత్రికలలో వచ్చిన విషయాలే.

ఇక్కడే ఒక ప్రశ్న. రైళ్లు తిరగడానికి కూడా నిర్ణయం జరిగింది.

లోపలి పేజీలలో...

ముఖపత్ర కథనం
ఆహారభద్రత మీద మిడతల దాడి
6లో





ధారావాహిక నవల
అంబారి - 1
18లో



వ్యవసాయం
సంస్కృతి మాదిరే సాగూ వైవిధ్యమే!
20లో

జాగృతి

సంపాదకీయం

శాలివాహన 1941 శ్రీ శార్వరి జ్యేష్ఠ బహుళ తదియ

08 జూన్ 2020, సోమవారం

ఇక సరిహద్దులలో పక్క రాష్ట్రాల నుంచి వస్తున్నవారిని నిరోధించడంలో అర్థం ఏముంది? రైళ్లను అనుమతించిన తరువాత ఇతర వాహనాలలో వచ్చిన వారిని కూడా అనుమతించవలసిన అవసరం లేదా? ఈ రెండు రకాల ప్రయాణాలు చేసి వచ్చిన వారికి సమానంగానే క్వారంటైన్ సూచిస్తున్నారు కూడా.

దాదాపు రెండుమాసాలు తీవ్ర ఆంక్షల మధ్య ఉండిపోయిన ప్రజలు

ఎవరి నిర్ణయాలు వారివేనా?

ఇప్పుడు స్వస్థలాకు వెళ్లాలని అనుకోవడం అసహజం కాదు. ఒకపక్క పాజిటివ్ కేసులు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం అనుమతి ఇచ్చిన తరువాత ఎవరూ ఆగరు. అవసరాలు అలాంటివి కావచ్చు. ఢిల్లీలో కేసులు సంఖ్య అసాధారణంగా పెరిగిపోతున్నది. దీనితో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సరిహద్దులు మూసివేశారు. ఈ చర్య పక్క రాష్ట్రాలయిన ఉత్తరప్రదేశ్, హరియాణాలకు ఆగ్రహం కలిగించింది.

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ

- బృహదారణ్యకోపనిషత్

రాకపోకలకు అనుమతిస్తూ కేంద్రం ఒక నిర్ణయం తీసుకున్నది. దీనిని రాష్ట్రాలు అనుసరించాలి. ఇక్కడ కూడా రాజకీయాలంటే ఎలా? ఇది తాజా సంగతి. ఇంతకు ముందు జరిగిన సంఘటన లను కూడా గుర్తు చేసుకోవాలి. దేశంలో వలస కార్మికులను స్వస్థలాలకు తీసుకువెళ్లడానికి శ్రామిక రైళ్లను ఏర్పాటు చేశారు. ఇందులో ఎంత గందరగోళం జరిగింది? పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన రాష్ట్రానికి ఆ రైళ్లను అనుమతించ లేదు. అలాగే రాజస్తాన్ కూడా వ్యవహరించింది. ఒకపక్క కాంగ్రెస్ అధిష్టానం వలస కార్మికులను స్వస్థలాలకు చేర్చాలని గగ్గోలు పెట్టింది. కానీ ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇందుకు భిన్నమైన విధానం అవలంబించారు.

ఈ విషయంలో బీజేపీయేతర పార్టీల వైఖరి అత్యంత వివాదాస్పదంగానే ఉంది. అంతిమంగా దీని ప్రభావం పడేది సామాన్య ప్రజల మీదే. ఇక్కట్లు పాలయ్యేది వారే. లాక్‌డౌన్ ప్రకటనలకు సంబంధించి కేంద్రం ప్రతిసారి రాష్ట్రాలను సంప్రతించింది. అప్పుడు లేని అభ్యంతరాలు ఆ నిర్ణయాన్ని అమలు చేసే సమయంలో రాష్ట్రాలలో ఎందుకు తలెత్తుతున్నాయి? ఎందుకంటే రాజకీయమనే సమాధానం వస్తుంది. ప్రధాని మోదీ చెప్పినట్టు కరోనా మీద పోరు మూడో ప్రపంచ యుద్ధానికి తీసిపోదు. ఇందులో నెగ్గాలంటే భారత్ వంటి దేశంలో సయోధ్యతోనే వీలువుతుంది. కాబట్టి కేంద్రం ఒక నిర్ణయం ప్రకటిస్తే దానికి సవరణలు సూచించడమో, లేదంటే వంకలు పెట్టడమో ధ్యేయంగా వ్యవహరించడం సరికాదు. రెండు నెలల సుదీర్ఘ స్వచ్ఛంద నిర్బంధం తరువాత స్వేచ్ఛను పొందిన పౌరులను నిరాశ పరచడం ఏ పార్టీకీ, ఏ ప్రభుత్వానికీ కూడా మంచిది కాదు. ★


అగ్రరాజ్యంలో 'విపక్ష' జ్వాల	-	09
కొవిడ్ 19 పోరులో మేము సైతం	-	11
జిత్తులమారి డ్రాగన్ - భారత్ మీద పరోక్ష యుద్ధం	-	12
సంప్రదాయం	-	17
ఆవిష్కృతమైన ఆఖరి ఘట్టం	-	22
ఏడాది పాలనలో ఎన్నో మరకలు (ఆంధ్రప్రదేశ్)	-	24
వార్తా విశేషాలు	-	29
కొవిడ్ 19 - 2,00,000	-	30
ఆధ్యాత్మికం	-	37
బాలజాగృతి	-	38
వారఫలాలు	-	40
పదరసం-287	-	41
తెలుగు చిత్రసీమలో ఏం జరుగుతోంది? (సినిమా)	-	42

ధారావాహిక నవల

రాజగురువు - 11



26లో



32లో

కథ

మార్గదర్శకులు

- గంటి భానుమతి

పుస్తక సమీక్ష

నాగేటి చాళ్లలో అక్షరాల నర్తనం




35లో

ఆహారభద్రత మిడతల


నిన్న చైనా నుంచి కొవిడ్ 19 భారతదేశం మీద దాడి చేసింది.
ఇవాళ పాకిస్తాన్ నుంచి మిడతల దండు దాడి చేస్తోంది.

కరోనా మహమ్మారితో ఒక పక్క నిద్రాహారాలు లేకుండా దేశం పోరాడుతుంటే ఇప్పుడు కొత్తగా మరొక విపత్తు వచ్చిపడింది. మొదటిది కంటికి కనిపించని వైరస్ అయితే, రెండోది కంటికి కనిపించే మిడతల దండు. రెండూ పెనుముప్పును మోసుకొస్తున్నవే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి పెను సవాలు విసురుతున్నవే. కరోనాను పాండెమిక్ అంటున్నారు. అంటే విశ్వవ్యాప్త అంటువ్యాధి. ప్రపంచ ప్రజల ఆరోగ్య సమస్య. మిడతల దండయాత్రలను లోకస్ట్ ప్లేగ్ అంటారు. ఫలితం, అంతర్జాతీయ ఆహార సమస్య. దాదాపు మూడు దశాబ్దాల తరువాత మళ్లీ ప్రమాదకర స్థాయిలో భారత్ మిడతల సమస్యను ఎదుర్కొంటున్నది. 1993 తరువాత ఇంత తీవ్ర స్థాయిలో మిడతలు దండెత్తడం మళ్లీ ఇప్పుడే. ఇవాళ్టి మిడతల సమస్యలో ఉన్న ఒక మేలు ఏమిటంటే ఇవి మానవాళికి హాని కాదు. చెట్టూచేమకే చేటు. ఇది మిడతల దాడే అని కొట్టిపారేయడానికి వీలు లేదు. పచ్చదనానికీ, పంటలకీ, చెట్టు చేమకి ఇది చేసే హాని అనూహ్యమైనది. ఒక్కమాటలో చెప్పాలంటే, వేల పుస్తకాలను కొన్ని వారాలలోనే చెదపురుగులు ధ్వంసం చేయగలిగినట్టు, వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను మిడతలు కొన్ని గంటలలో తొలిచేస్తాయి. కరువు కాటకాలలోకి వ్యవస్థలను నెట్టివేస్తాయి. ఆహార భద్రతకు పెనుముప్పుగా పరిణమిస్తాయి. అంటే ఆకలిచావులను దారుణంగా పెంచుతాయి. ఇది అంతర్జాతీయ సమస్య కాబట్టి, దుష్ఫలితాలు దారుణంగా, విస్తారంగా ఉంటాయి. తూర్పు ఆఫ్రికా మీద మిడతల దండయాత్ర కారణంగా ఆహారభద్రతకు భంగం కలిగే అవకాశం చాలా ఉందని ఐక్యరాజ్య సమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఇప్పటికే హెచ్చరించింది.



వీటిని ఎడారి మిడతలని (స్కిస్టోసెరికా గ్రెగారియా) కూడా అంటారు. ఇవి గ్రాస్‌హూపర్ జాతికి చెందినవి. తూర్పు ఆఫ్రికా, ఆసియా, మధ్య ప్రాచ్యం నుంచి మిడతల దండు దూసుకువస్తున్నదన్న సమాచారం నిజానికి మార్చి రెండోవారంలోనే వెలువడింది. కానీ దీనిని మించిన ప్రమాదం కరోనా వైరస్ కూడా అప్పుడే ప్రపంచం మీద దండెత్తింది. రెండూ అంతర్జాతీయ సమాజానికీ, సమస్త మానవాళికీ పెనుముప్పులే అయినా కరోనా నివారణకే పెద్ద పీట వేశారు. అందుకు కారణం, అది మనుషులను మిగల్చదు. మిడతలు పంటలను మిగల్చవు. మిడతల దండు యాత్ర ప్రారంభించిన వెంటనే శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఆహార పంటలకీ, జీవనోపాధికీ అపార నష్టం కలిగిస్తూ మిడతలు బీభత్సం సృష్టించే పని మొదలు పెట్టాయని ఘోషించారు. వీటిని నిరోధించకుంటే రెండు కోట్ల మంది నష్టపోతారని ఆనాటి అంచనా ప్రకారం చెప్పారు. అది ఇప్పుడు పెనుభూతమై పోయింది. కెన్యాలో ఏర్పడే మిడతల దండు ఎంత పెద్దదంటే 2400 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటుంది. అంటే మూడు న్యూయార్క్ నగరాలంత వైశాల్యంలో విస్తరించిన దండు అన్నమాట. అలాగే వంద కిలోమీటర్ల మేరకు వ్యాపించిన మిడతల సమూహాలు కూడా ఉంటాయి. మిడతల సమూహాలను నివారించడానికీ, వీటితో నష్టపోయిన ప్రజలను ఆదుకోవడానికీ కలిపి 138 మిలియన్ డాలర్లు కావాలని ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) ఐక్యరాజ్య సమితిని కోరింది.

ఇంతకీ ఈ సంవత్సరం ఇంత స్థాయిలో అవి విరుచుకుపడడానికి కారణాలు ఏమిటి? 2018 నాటి తుపానులు, 2019 నాటి వాతావరణ పరిస్థితులేనని శాస్త్రవేత్తలు తేల్చారు. 2020 ఆరంభంలోనే ఇథియోపియా, సోమాలియాలలో పెద్ద ఎత్తున మిడతల సమూహాలు బయలుదేరడం గమనించారు. అక్కడ నుంచి కెన్యా, ఉగాండా, సూడాన్ వెళ్లాయి. యెమెన్, సౌదీ, ఇరాన్, భారత్‌లలో కూడా మిడతల సమూహాలు ఏర్పడినాయి.





కరోనా తరువాత ప్రస్తుతం మిడతల దండు దాడులు భారతదేశంతో పాటు పలు ఇతర దేశాలను కూడా వణికిస్తున్నాయి. పశ్చిమ భారతం ద్వారా మిడతలు భారతదేశంలోకి చొరబడ్డాయి. అక్కడికి పాకిస్తాన్ నుంచే వచ్చాయి. ఇరాన్ నుంచి ఆ దేశంలోకి వచ్చాయి. అక్కడి అన్ని ప్రావిన్సులలోను ఆరవై జిల్లాలలో వీరవిహారం చేశాయి. పాకిస్తాన్ నుంచి రాజస్తాన్‌కు అక్కడ నుంచి పంజాబ్, హరియాణా, మధ్యప్రదేశ్‌కూ, ఆపై ఉత్తరప్రదేశ్‌లోను మిడతలు ప్రవేశించాయి. రాజస్తాన్ మీద మిడతలకి ప్రత్యేక ప్రేమ ఉంటుంది. వాటికి గుడ్లు పెట్టడానికి అనువుగా ఎడారి ఇసుక విస్తారంగా అక్కడే ఉంటుంది. అందుకే మిడతలు గంగా పరీవాహక ప్రాంతంలో లేదా గోదావరి, కావేరి పరీవాహక ప్రాంతంలోగాని గుడ్లు పెట్టవు. వాటి దాడి రాజస్తాన్ నుంచి ఆరంభం కావడానికి కారణం కూడా ఇదే. దేశ రాజధానిని కూడా మిడతలు సమీపించే ప్రమాదం ఉన్నందున, శివారు ప్రాంత రైతులు పురుగుమందులు చల్లాలని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం మే 28న ఆదేశాలు జారీ చేయవలసి వచ్చింది.

తాజా సమాచారం ప్రకారం ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతానికి చేరాయి. ఈ ప్రాంతాలలో ఉన్న పచ్చదనంతో పాటు, పంటలు, కూరగాయలు ఖాళీ చేస్తాయని అధికారులు ఆందోళన పడుతున్నారు. కొన్ని ప్రాంతాలలో పత్తి పంట కూడా ఉంది. రాజస్తాన్‌లోని దౌసా, ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ, మధ్యప్రదేశ్‌లోని ఛత్తర్‌పూర్ ప్రాంతాలు ప్రధానంగా మిడతల దండుతో నష్టపోయాయి. ఉత్తరప్రదేశ్‌లోనే ప్రయాగ్‌రాజ్ పట్టణం మీద కూడా మిడతలు దాడి చేసే అవకాశం ఉందని ఆందోళనపడుతున్నారు. నిరుడు కూడా రాజస్తాన్, గుజరాత్‌లలో వీటి సందడి కనిపించింది. కానీ ఈ సంవత్సరం ఎన్నో వందల రెట్లు ఉధృతితో మిడతలు వచ్చి పడుతున్నాయి. కాటోల్ అనే ప్రాంతంలో మిడతల నవ్వడి కనిపించడంతో బాణసంచా కాల్చమని మహారాష్ట్ర హోం మంత్రి రైతులకు సలహాలు ఇచ్చారు. చప్పుళ్లు చేస్తే ఇవి రావని చెబుతున్నారు. ఆ రాష్ట్రానికి వచ్చిన మిడతలలో యాభయ్ శాతం నిర్మూలించామని వ్యవసాయ మంత్రి చెప్పారు.

ఇప్పుడు దేశాలను గడగడలాడిస్తున్న ఈ ఎడారి మిడతలు అతివేగంగా ప్రయాణించే వలస కీటకాలు. ఒక చదరపు కిలోమీటరు పరిధిలో కనిపించే మిడతల దండు ఒక్కరోజులో 35,000 మంది ప్రజలకు సరిపోయే ఆహారాన్ని తినేస్తుంది. ఇది కూడా ఐక్యరాజ్య సమితి ఇచ్చిన సమాచారమే. ఒక కిలోమీటరు వైశాల్యంలో ఏర్పడిన దండు ఇంత నష్టం చేయగలదు. అలాగే బాగా పెద్ద మిడతల సమూహం కోటీ ఎనభయ్ లక్షల టన్నుల పచ్చదనాన్ని ఖాళీ చేస్తుందని కూడా సమితి చెప్పింది. ఒక మిడత బరువు రెండు లేదా మూడు గ్రాములే. అది తినేది కూడా సరిగ్గా అంతే. మరి ఇంతనష్టం ఎలా వస్తుంది? ఇందులో ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. పైన చెప్పినట్టు ఒక చదరపు కిలోమీటరు వైశాల్యం మొదలు, కొన్ని చదరపు కిలోమీటర్ల వైశాల్యం వరకు మిడతల దండు ఉండవచ్చు. నాలుగు కోట్ల మిడతల నుంచి ఎనిమిది కోట్ల వరకు (ఒక చదరపు కిలోమీటరు వైశాల్యంలో) మిడతలు ఉంటాయి. అందుకే వీటి ఆకలిని చూసి ఆశ్చర్యపోనక్కరలేదు. అంటే పెద్ద దండు దాదాపు ఎనిమిది కోట్ల మందికి సరిపోయే ఆహారాన్ని తినేస్తుంది. ఒక ఆడ మిడత 80 నుంచి 150 గుడ్లు పెడుతుంది. ఇప్పుడు ఈ దండు వ్యాపించి ప్రభావితం చేస్తున్న భూభాగం మొత్తం భూభాగంలో 20 శాతం. ఈ దండును ఇలాగే వదిలేస్తే జూన్ మాసాంతానికి 400 రెట్లు పెరుగుతుంది. ఇవి ఎగిరి వెళ్లిన ఒక ప్రాంతంలోనే రెండు కోట్ల నలభయ్ లక్షల మందికి ఆహార భద్రత కరువైపోతుంది. దాదాపు ఎనభయ్ లక్షల మంది వలసలు పోవలసిన దుస్థితి ఎదురవుతుంది. అంతేకాదు, ఎక్కడా పచ్చదనం మిగలదు కాబట్టి, పశుగ్రాసానికి కూడా విపరీతమైన కరువు ఏర్పడుతుంది. ప్రజలు పొదుపు చేసుకున్నదంతా ఖర్చవుతుంది. దారిద్ర్యం పెరుగుతుంది.


ఏప్రిల్ 2020 ప్రాంతంలో మొదలైన తాజా మిడతల దండు వల్ల 23 దేశాలు బాగా నష్టపోతున్నాయి. అందుకే ప్రపంచం ఇంత కంగారు పడుతోంది. కొవిడ్ 19 మహమ్మారి భయంతో ప్రపంచం ఈ మిడతల బెడదను సరిగా పట్టించుకోలేకపోయింది. దీనితో ఆఫ్రికా దేశాలు, మధ్య ప్రాచ్యదేశాలు ఆహారభద్రతకు దూరమవుతున్నాయి. ఈ ప్రమాదం నుంచి ఆ దేశాలను రక్షించడానికి ప్రపంచ బ్యాంక్ 500 మిలియన్ డాలర్లతో ఒక కార్యక్రమం చేపట్టడానికి సన్నాహాలు చేస్తున్నది. ఇవి మనుషుల మీద, జంతువుల మీద దాడి చేయవు. కానీ వాటి దాడి తరువాత కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ కూడా మిడతల దాడి గురించి రైతులను హెచ్చరించారు.

మిడతల దండులతో పోరాటంలో భారతదేశం అనుభవం ఇప్పటిది కాదు. అది రెండు వందల ఏళ్ల చరిత్ర. మిడతల దండు ప్రమాదాన్ని హెచ్చరించేందుకు ఈ దేశంలో ఒక సంస్థ కూడా పని చేస్తున్నది. అది బ్రిటిష్ ఇండియాలోనే 81 ఏళ్ల క్రితం ఏర్పడింది. ఆ అనుభవమే ఈ తాజా మిడితల దాడిని అరికట్టడంలో ఉపకరిస్తుందని ఆశిస్తున్నారు. మిడతల దండయాత్రలను నివారించడం ఎలాగో అప్పుడే వ్యూహాలు సిద్ధం చేసుకోవడమే కాదు, అసలు మిడతలు ఇలా దండెత్తడం వెనుక ఉన్న రహస్యం గురించి వారు ఆనాడే తెలుసుకునే ప్రయత్నం చేశారు. పందొమ్మిదో

శతాబ్దంలో వీటి బెడద దారుణంగా ఉంది. 1812, 1821, 1843, 1844, 1863, 1869, 1878, 1889, 1892 సంవత్సరాలలో మిడతల ప్రతాపాన్ని భారతదేశం చవిచూడవలసి వచ్చింది. ఆ తరువాత కూడా దండు దాడి చేసింది. ఆ సమాచారం మొత్తాన్ని అంగ్లేయులు సేకరించారు.

మిడతల దాడుల కట్టడి కూడా అంతర్జాతీయ సహకారంతో జరగవలసిందే. ఇవి ఒక ఖండంలో బయలుదేరితే రోజుకు వందల కిలోమీటర్లు ప్రయాణిస్తూ ఇతర ఖండాలను కూడా ఖాళీ చేస్తాయి. నివారణోపాయాలతో పాటు, పరిశోధనలో కూడా దేశాలు సహకరించుకోవాలి. అలాగే దేశంలోని రాష్ట్రాల మధ్య కూడా సమన్వయం అవసరం. 1927, 1929 సంవత్సరాలలో పశ్చిమ భారతం, మధ్య భారతాల మీద మిడతల దండయాత్ర సాగినప్పుడు ఈ విషయం అనుభవానికి వచ్చింది.

మిడతల దాడులు గతంలోనూ ఉన్నాయి. ఇప్పుడూ ఉన్నాయి. కానీ ఇప్పుడు ఇంత తీవ్ర స్థాయిలో అవి ఎలా విరుచుకుపడగలుగుతున్నాయి? శాస్త్రవేత్తలు చెప్పిన విషయాలను బట్టి పర్యావరణంలో వచ్చిన అసమతౌల్యమే ఇందుకు కారణమని స్పష్టమవుతున్నది.



ఒక కేంద్రీకృత వ్యవస్థ ద్వారానే ఈ బెడదను ఎదుర్కోవాలన్న అభిప్రాయం వచ్చింది. ఫలితంగానే 1929లో స్టాండింగ్ లోకస్ట్స్ కమిటీ ఏర్పాటయింది. ఆ తరువాత సంవత్సరమే సెంట్రల్ లోకస్ట్ బ్యూరో కూడా ఆవిర్భవించింది. దీని తరువాత పరిణామమే 1939 నాటి లోకస్ట్ వార్నింగ్ ఆర్గనైజేషన్. ఇదే ప్రస్తుతం సేవలు అందిస్తున్నది. సైప్రస్ పేపర్ అనే చమురు పూసిన కాగితాలు ఏర్పాటు చేయడం, వలలు వేయడం వంటి కొన్ని ప్రయోగాలు ఆనాడు జరిగాయి. కానీ పెద్ద ఫలితం రాలేదు. పైగా మిడతల దండును గురించి సాధారణ ప్రజలు రకరకాల కారణాలతో పట్టించుకునేవారు కాదు. మిడతల నివారణలో సహకరిస్తే పన్ను రాయితీ ఉంటుందని ప్రకటించి బ్రిటిష్ పాలకులు ప్రజలను భాగస్వాములను చేయవలసి వచ్చేది. పందోమ్మిదో శతాబ్దం చివరిలో గద్దలు, కొంగలు, కాకులు వంటి పక్షులు మిడతలను నివారించగలవని కూడా భావించారు. ఇది కొంత వరకు విజయవంతమైంది. వాటిని పెంచి, మిడతల దండు మీదకు పంపడం వల్ల మనుషుల వల్ల జరిగే నివారణ కంటే ఎక్కువే అవి నివారించాయని తేలింది. ఇదే పద్ధతి సిరియాలో ఎంతో విజయవంతమైంది. ఇరవయ్యో శతాబ్దంలో చాలాకాలం ఇలా పక్షులను ప్రయోగించే విధానమే ఉంది. కొన్ని రకాల పక్షులను నిరంతరం కాపాడుకుంటూ ఉంటే అసలు మిడతల రాకనే అవి అరికడతాయని కూడా తేలింది. పైగా పురుగుమందులు చల్లే వని తప్పుతుంది. కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిందన్న సామెత వలె, మిడతల నివారణకు పురుగుమందులు చల్లితే అది పర్యావరణానికీ, భూమికీ చేటు చేస్తున్నది. కానీ ఇప్పుడు పక్షుల సందడి కూడా తగ్గిపోయింది. కొన్ని రకాల పక్షులు అంతరించిపోయే దశలో ఉన్నాయి.

ఆధునిక భారతదేశంలో కూడా వీటి దాడి జాడలు ఉన్నాయి. 2010లో చివరిసారిగా ఇవి వచ్చి పడ్డాయి. 1964 నుంచి 1997 మధ్యన 13 లోకస్ట్ ప్లేగ్‌లను మన దేశం చూసింది. 1997 నుంచి 2010 వరకు ఐదుసార్లు మిడతల దాడులను ఎదుర్కొన్నారు. అయితే 2010 నుంచి 2018 మధ్య వీటి బెడద లేదు. 2019లో కూడా గుజరాత్, రాజస్తాన్‌ల మీద ఇవి ప్రతాపం చూపాయి. 3.5 లక్షల హెక్టార్లలో పలు పంటలను ఆరగించాయి. కానీ 1993 నాటి దాడే దారుణమని అధికారులు చెబుతున్నారు. అప్పుడు 172 మిడతల దండులు వచ్చాయి. మొత్తంగా అరవై దేశాలకు వీటి బెడదతో అనుభవం ఉంది.

ఇప్పుడు మిడతలు వలు ఖండాలను చుట్టుకుంటూ ఇండియా రావడం కొత్తేమీ కాదు. 1929 నుంచి ఇలా అడపా దడపా మిడతల దాడులు జరిగాయి. వీటి జన్మస్థానం ప్రధానంగా ఇరాన్, అరేబియా, ఆఫ్రికా. ఇప్పుడు ఈ గతాన్ని గుర్తు చేసుకోవాలి. ఆసియా, ఆఫ్రికా, మధ్య ప్రాచ్యం మిడతల బెడదను ఎదుర్కొంటున్నాయి. ఈ దేశాలు, ప్రాంతాలు తమ మధ్య సయోధ్యకు ఆ గతాన్ని గమనించవలసి ఉంటుంది. 1943లో రెండో ప్రపంచ యుద్ధం పతాకస్థాయిలో ఉన్నప్పుడు కొన్ని దేశాలు మిడతల మీద కూడా దాడి చేయవలసి వచ్చింది. ఫ్రాన్స్ మిడతల దండు నివారణ గురించి చర్చించడానికి మొరాకోలోని రాబాత్ నగరంలో ఒక అంతర్జాతీయ సమావేశమే నిర్వహించవలసి వచ్చింది. ప్రకృతి సమతౌల్యం దెబ్బతినకుండా జాగ్రత్త పడకపోతే కూడా మిడతలు పొంచి ఉంటాయన్న సంగతి చెప్పడానికి చైనా అనుభవం అక్కరకు వస్తుంది. 1958లో చైనాలో గ్రేట్ లీప్ ఫార్వాడ్ అనే చర్య తీసుకున్నారు. అందులో భాగంగా నాలుగు జాతుల ప్రాణులను పూర్తిగా నిర్మూలించాలని కంకణం కట్టుకున్నారు. అవే ఎలుకలు, ఈగలు, దోమలు, పిచ్చుకలు. కానీ పిచ్చుకల నిర్మూలనతో దేశం తరువాత అపార నష్టం చవి చూడవలసి వచ్చింది. ఆ చిట్టి జీవాలు క్రిమికీటకాలను తింటూ రైతుకు సాయపడేవి. పిచ్చుకల నిర్మూలనతో ఆ కీటకాలే విజృంభించాయి. అందులో మిడతలు కూడా ఉన్నాయి. పిచ్చుకలు కీటక జనాభాలో కొంత ఖాళీ చేసి సమతౌల్యం నిలిపేవి. తరువాతి కాలాలలో మిడతల సంఖ్య నాలుగు రెట్లు పెరిగింది. ఇందుకోసం బాతుల సైన్యాన్ని రూపొందించుకోవలసి వచ్చింది. చిత్రం ఏమిటంటే, ఇటీవల పాకిస్తాన్ మీద మిడతల దాడులు జరిగినప్పుడు ఇలాంటి బాతుల సైన్యాన్ని అక్కడకు పంపించాలని చైనా మొదట భావించింది. కానీ అది వాస్తవరూపం దాల్చలేదని వార్తలు వచ్చాయి. మిడతల నివారణలో ఇంకా పందులు, కప్పలు, పాములు కూడా ఉపకరిస్తాయి. కొన్నిరకాల పరాన్నజీవులు కూడా మిడతల బెడదను నివారించగలవు.

మిడతల దాడులు గతంలోనూ ఉన్నాయి. ఇప్పుడూ ఉన్నాయి. కానీ ఇప్పుడు ఇంత తీవ్ర స్థాయిలో అవి ఎలా విరుచుకుపడగలుగుతున్నాయి? శాస్త్రవేత్తలు చెప్పిన విషయాలను బట్టి పర్యావరణంలో వచ్చిన అసమతౌల్యమే ఇందుకు కారణమని స్పష్టమవుతున్నది. తుపానులు, అంటువ్యాధులు, మిడతల దండులు వాటి శక్తిని దారుణంగా పెంచుకోగలుగుతున్నాయి. వాటి తీవ్రత ఇంతగా ఎందుకు పెరుగుతోంది? పర్యావరణానికి జరుగుతున్న చేటు. ధర్మాన్ని మనం రక్షిస్తే, ధర్మం మనల్ని రక్షిస్తుంది. అలాగే పర్యావరణాన్ని ప్రజలు కాపాడితే, గౌరవిస్తే అది కూడా ప్రజలను కాపాడుతుంది. ★

అగ్రరాజ్యంలో 'వివక్ష' జ్వాల



అగ్రరాజ్యం అమెరికా జాత్యహంకార నేరంతో మరొకసారి బోనులో నిలబడింది. 1968లో మార్టిన్ లూథర్ కింగ్ (జూనియర్) హత్య తరువాత చెలరేగిన ఆగ్రహజ్వాలలను తలపిస్తూ ఇప్పుడు అమెరికా అతలాకుతలమవుతున్నది. కారణం, ఒక నల్లజాతీయుడి దారుణ హత్య. దీనిని బట్టి అమెరికాలో నల్లజాతీయుల మీద విద్వేషం యథాతథంగానే ఉందని ప్రపంచం మొత్తం వెంటనే నమ్మవలసి వచ్చింది. మే 25న శ్వేతజాతీయుడైన ఒక పోలీస్ ఒక నల్లజాతీయుడి కంఠాన్ని మోకాలుతో అదిమిపట్టి చంపిన ఉదంతం ఇప్పుడు అక్షరాలా ఆ దేశం పీకకు చుట్టుకుందంటే అతిశయోక్తి కాదు. జూన్ 1వ తేదీ నాటికి ఆరు రోజులుగా 140 నగరాలు నిరసనలతో అట్టుడుకుతున్నట్టు ఉడికిపోతున్నాయి. మరీ తీవ్రత ఉన్న నగరాలు 40. ఇక్కడ కర్ఫ్యూ కూడా విధించారు. లాస్‌ఏంజిలస్‌లో అత్యధికంగా అరెస్టులు జరిగాయి. ఇంకా షికాగో, హూస్టన్, ఫిలడెల్ఫియాలతో పాటు రాజధాని వాషింగ్టన్ డిసి కూడా మండిపోతున్నది. దీనికి పతాక స్థాయి అన్నట్టు జూన్ ఒకటిన అమెరికా అధ్యక్ష నివాసం శ్వేతసౌధం వరకు కూడా నిరసనకారులు చొచ్చుకు రాగలిగారు. కాల్పులు జరిగాయి. అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్‌ను కుటుంబం సహా వటిష్ట భద్రత కోసం శ్వేతసౌధంలోని నేలమాగళికి పంపించారు. అమెరికాలో ట్విన్ టవర్స్ కూల్చివేత తరువాత జార్జిబుష్‌ను ఈ విధంగా పంపించారు. కాబట్టి ఈ ఆందోళనలకు అమెరికా ప్రభుత్వం ఎంత భయపడిందో అర్థమవుతుంది. బోస్టన్‌లో పోలీసు వాహనానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఫిలడెల్ఫియాలో ఆందోళనకారులు దుకాణాలను లూటీ చేశారు. జూన్ 1 నాటి సమాచారం ప్రకారం నాలుగువేల మంది అరెస్టయ్యారు. ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. పలుచోట్ల నేషనల్ గార్డ్‌ను మోహరించారు.

ఈ ఘటనలో ఒకరి ప్రాణం పోయినా, వాస్తవానికి అసాధారణమైన పరిణామం ఏమీ కాదు. అమెరికాలో జాత్యంహంకార ధోరణి కొత్త కాదు. కానీ తాజా అల్లర్లలో పాల్గొన్నవారిలో కేవల ఆగ్రహమే కాకుండా ఆవేదన కనిపిస్తున్నది. దీనిని ప్రపంచం గుర్తిస్తున్నది. ప్రభుత్వం, రాజ్యాంగం నిర్దేశించిన రీతిలో పని చేయవలసిన పోలీసులు జాత్యహంకారం ప్రదర్శించడం జరిగింది. అయినా ఈ ఉదంతం ఒక్కటే ప్రపంచాన్ని కదిలించగలదని అనుకోలేం. ఎన్ని ఉద్యమాలు, ఎన్ని త్యాగాలూ జరిగినా ఇప్పటికీ నల్లజాతీయుల పట్ల వివక్ష అలాగే ఉండిపోయిందన్న క్షోభ, శ్వేతజాతీయుల కంటె దిగువ శ్రేణిలో నల్లజాతీయులు ఉండిపోవడం, తద్వారా గూడు కట్టుకుని ఉన్న ఆగ్రహం, నిరసన ఈ సందర్భంలో విశ్వరూపం దాల్చిందని చెప్పవచ్చు. అంటే ఇది ఒకరోజులో మండిన జ్వాల కాదు.



'ఐ కాంట్ బ్రీత్' (ఊపిరి సలపడం లేదు) ఇది ఫ్లాయిడ్ చివరి క్షణాలలో అన్నమాట. ఇదే మాటను అందుకుని అమెరికాలో ఇప్పుడు జాత్యహంకారం మీద ప్రజలు ఆందోళనలకు దిగారు.

మిన్నెసోటాలోని మినిపోలీస్ అనేచోట, కప్‌ఫుడ్స్ అన్న దుకాణం దగ్గర జరిగిన ఒక ఘర్షణ చిలికి చిలికి గాలివానై ప్రపంచం అటు దృష్టి తిప్పక తప్పని పరిస్థితిని సృష్టించింది. ఒక శ్వేతజాతి పోలీసు చేతిలో ఒక ఆఫ్రో-అమెరికన్ అతి క్రూరంగా మరణించిన సంఘటన అది. ఇతడి పేరు జార్జి ఫ్లాయిడ్ (46). కప్‌ఫుడ్స్‌లో ఒక సిగరెట్ పెట్టె తీసుకుని, నకిలీ కరెన్సీ ఇచ్చాడు. నోటు తిరిగి తీసుకుని సిగరెట్ పెట్టె తిరిగి ఇచ్చివేయాలని దుకాణం యజమాని చెప్పినా అతడు పట్టించుకోకుండా వెళ్లాడు. దాని వెల ఇరవై డాలర్లు. దీనితో ఆ దుకాణ యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు వచ్చి కారులో ఉన్న అతడిని కిందకి సంకెళ్లు వేయడానికి కింద పడుకోబెట్టారు. ఆ క్రమంలోనే డెరిక్ షవీన్ అనే ఆ శ్వేతజాతి పోలీస్ ఫ్లాయిడ్ కంఠాన్ని మోకాలితో అణచిపెట్టాడు. తనకు ఊపిరి సలపడం లేదనీ, వదలవలసిందదనీ ఫ్లాయిడ్ వేడుకున్న ఆ పోలీసు కనికరించలేదు. దారిని పోతున్నవారు వారించినా వినలేదు. డెరిక్‌తో వచ్చిన పోలీసులు ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారు. ఏడెనిమిది నిమిషాలకే అతడిలో చలనం ఆగిపోయింది. ఎవరో నాడి చూస్తే దొరకలేదు. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లినా ఫలితం దక్కలేదు. కంఠాన్ని దిగ్బంధనం చేయడం వల్లనే ఫ్లాయిడ్




మరణించినట్టు పోస్ట్‌మార్టమ్ నివేదిక కూడా వెల్లడించింది. ఈ మొత్తం ఉదంతం అరగంటలోనే ముగిసిపోయింది. ఇదంతా వీడియో తీసినవారు ఎవరో వైరల్ చేశారు. అది ప్రపంచంలో సంచలనమైపోయింది.

ఫ్లాయిడ్ స్వస్థలం హూస్టన్ (టెక్సాస్). కొద్ది సంవత్సరాలుగా మినిపోలిస్‌లో ఉంటున్నాడు. నగరంలో ఇటీవలి వరకు బౌన్సర్‌గా పనిచేశాడు. కరోనా కారణంగా ఉపాధి కోల్పోయిన కోట్లాదిమందిలో అతడు కూడా ఒకడు. కప్‌ఫుడ్స్ దుకాణంలోనే అతడు కావలసినవి కొనుగోలు చేస్తూ ఉంటాడు. ఎప్పుడూ దురుసుగా ప్రవర్తించలేదని స్వయంగా ఆ దుకాణ యజమానే చెప్పడం విశేషం. కానీ సంఘటన జరిగిన రోజున ఆయన దుకాణంలో లేరు. అనుమానాస్పద కరెన్సీ వచ్చినప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేయడం అక్కడి నిబంధన కాబట్టి ఆ దుకాణంలో ఉద్యోగి సమాచారం ఇచ్చాడు. అప్పుడు దుకాణంలో ఉన్నవారు చెప్పిన సమాచారం మేరకు ఫ్లాయిడ్ తాగిన మత్తులో ఉన్నాడు.

ఆందోళనల సమయంలో కూడా అధ్యక్షుడు ట్రంప్ సంయమనంతో మాట్లాడలేదన్న విమర్శ ఉంది. ఉద్యమకారుల మీద భద్రతా బలగాలను ప్రయోగించవలసి ఉంటుందని ఒక సందర్భంలో ఆయన హెచ్చరించడం అగ్నికి ఆజ్యం పోయడమే తప్ప మరొకటి కాదు. పైగా ఆందోళనకారులను ఆయన 'థగ్గులు' అంటూ విమర్శించడం మరింత వివాదాస్పదమయింది. నిజానికి ఆందోళనకారులలో కొందరు వ్యాపార సంస్థలను, దుకాణాలను దోచుకున్నారు. వాషింగ్టన్‌లోని కేపిటల్ బ్యాంక్‌లో చొరబడి ఆభరణాల పెట్టెను ఎత్తుకు పోయారు. ఫిలడెల్ఫియాలో పట్టపగలే అనేక దుకాణాలు లూటీ అయినాయి. దీనిని బట్టి ట్రంప్ లూటీలు మొదలయితే తూటాలు కురుస్తాయని ప్రకటించారు. ఇంతటి అల్లర్లకు కారణమైన పోలీసు డెరిక్ మీద థర్డ్ డిగ్రీ, హత్య ఆరోపణలతో కేసు నమోదు చేశారు. ఇతడు ఇంత దురుసుగా ప్రవర్తిస్తున్నా మౌన ప్రేక్షక పాత్ర వహించిన నలుగురు పోలీసులను ఉద్యోగాల నుంచి తొలగించారు. మినిపోలిస్‌లో చిన్న చిన్న నిరసలతో ఆరంభమైన గొడవ ఇప్పుడు అమెరికాను అక్షరాలా అగ్ని పాలు చేస్తున్నది.

బ్రిటిష్ లేబర్ పార్టీ ఎంపీలు క్లాడియా వెబె, డేవిడ్ ల్యామీ నల్లజాతీయుని హత్యను ఖండించారు. కెనడా ప్రధాని ట్రూడో అయితే, జాతి వివక్ష ఇప్పటికీ అమెరికాలోను, మా దేశంలోను కూడా ఉందని వ్యాఖ్యానించాడు. కానీ, ఇలాంటి వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలని స్వదేశీయులకు పిలుపునిచ్చాడు. ఐక్యరాజ్య సమితి మానవహక్కుల సంఘం కమిషనర్ మిచెల్లి బాషెలెట్ నిరాయుధుడైన పౌరుడిని ఈ విధంగా చంపడం సిగ్గుపడవలసిన విషయమని మండిపడ్డారు. దోషుల మీద చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కూడా పిలుపు నిచ్చారు. రష్యా అయితే అసలు, మానవహక్కుల ఉల్లంఘన అనేది అమెరికా చరిత్రలో ఒక భాగమని వ్యాఖ్యానించింది. టర్కీ అధ్యక్షుడు ఎర్డాగన్, ఇరాన్ నేత అయితుల్లా అలీ ఖోమైనీ కూడా విమర్శలు గుప్పించారు. యునైటెడ్ కింగ్‌డమ్, జర్మనీ, న్యూజిలాండ్ కూడా ఈ ఉదంతాన్ని తప్పు పట్టాయి. ఈ దేశాలు మానవహక్కులను ఎంత వరకు కాపాడుతున్నాయి? వాటి నిజాయితీ ఎంత అన్న ప్రశ్న పక్కన పెడితే, జాత్యహంకారం అన్న అమానవీయ ధోరణి కొనసాగే పరిస్థితులు అగ్రరాజ్యంలో ఉండడం నాగరికత కాదనే అనాలి. ★

ప్రత్యేక హోటలో బహుమతి పొందిన కార్టూన్



సంతోషలక్ష్మి



కొవిడ్ 19 పోరులో మేము సైతం..

ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకి కరోనా సృష్టిస్తున్న బీభత్సం అంతాఇంత కాదు. ఈ చైనా మహమ్మారి నిత్యం ఎందరినో పొట్టనబెట్టుకున్నది. ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు కొవిడ్ 19 వైరస్ విస్తరించ కుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా పూర్తిగా ఫలితం కనబడటం లేదు. కరోనాని ఎదుర్కోవాలంటే టీకా (వ్యాక్సిన్) ఒక్కటే మార్గమని ఇప్పటికే ఎందరో డాక్టర్లు చెప్పారు. ఈ వైరస్‌కు వ్యాక్సిన్‌ను కనుగొనడానికి మనదేశంతో పాటూ అనేక దేశాలు ప్రయత్నిస్తున్నాయి. కొన్ని దేశాల ప్రయత్నాలు మొదటిదశలో ఉంటే మరికొన్ని దేశాల ప్రయోగాలు రెండోదశలో ఉన్నాయి. అయితే మనదేశంలోనే వ్యాక్సిన్ మొదటిగా కనుగొనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య నిపుణులు భావిస్తున్నారు. ఇది సాధ్యమైతే భారత్ కీర్తి ఆకాశాన్నంటుతుందనడంలో సందేహం లేదు. అంతేకాదు ఈ వ్యాక్సిన్ తయారీలో మేము సైతం అంటున్నారు భారత స్త్రీలు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల్లో జరిగే కరోనా నివారణ పరీక్షల్లో ముందు వరసలో ఉండి సేవలందిస్తున్నారు, మరి వారి గురించి మనమూ తెలుసుకుందామా!



అరుణా సుబ్రమణియన్

చరిత్ర సృష్టించిన అరుణ

అరుణా సుబ్రమణియన్. భారతదేశానికి చెందినవారు. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో అంటువ్యాధుల విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. 1994లో మిచిగాన్ విశ్వవిద్యా లయంలో వైద్యవిద్య పూర్తిచేశారు. అమెరికన్ బోర్డ్ ఆఫ్ ఇంటర్నల్ మెడిసిన్‌లో పట్టా పొందారు. ఇరవై సంవత్సరాల క్రితం జాన్‌హాప్ కిన్స్ విశ్వవిద్యా లయంలో అంటువ్యాధుల విభాగంలో పరిశోధ కురాలిగా చేరారు. గతంలో ఎయిడ్స్, క్యాన్సర్లపై నిర్వహించిన ప్రయోగాలకు ఈమె నేతృత్వం కూడా వహించారు. 'అమెరికా సొసైటీ ఆఫ్ ట్రాన్స్‌ప్లాం టేషన్ ఫెలోషిప్'ని 2018లో అందుకున్నారు. దీంతోపాటు సిడ్నీ ఫ్రైన్‌గోల్డ్ ఔట్ స్టాండింగ్ రివ్యూయర్ అవార్డు(2009), ఇంటర్నల్ మెడిసిన్‌లో ప్రతిభ చూపినందుకు గానూ మిచిగాన్ విశ్వవిద్యా లయం నుంచి విలియండూడ్ రాబిన్సన్ అవార్డు (1994) లభించింది. కరోనా నివారణలో భాగంగా ఇటీవల స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో 'రెమిడెసివిర్' అనే ఔషధంపై నిర్వహించిన పరీక్షల బృందానికి నేతృత్వం వహించిన వారిలో అరుణ కూడా ఒకరు. అత్యంత వేగంగా ఈ పరీక్షలను నిర్వహించి చరిత్ర సృష్టించారామె. రోజురోజుకి కొవిడ్ 19 విజృంభిస్తుండడంతో కాలంతో పోటీ పడి మరీ వీరు పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం కొవిడ్‌పై వినియోగానికి ఈ ఔషధాన్ని అందుబాటులోకి తీసుకురావ



నీరా అహుజా

డంలో ఈ బృందం పాత్ర కీలకంగా మారింది.

అదే మా లక్ష్యం: అహుజా

స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో 'రెమిడెసివిర్' అనే ఔషధంపై నిర్వహించిన ప్రయోగం పరీక్షల బృందానికి నేతృత్వం వహించిన వారిలో మనదేశానికి చెందిన అరుణ ఒకరైతే; ఆ ప్రయోగాలకు పర్యవేక్షణ వహించారు నీరా అహుజా. ఈమె ప్రస్తుతం స్టాన్‌ఫర్డ్‌లో హాస్పిటల్ మెడిసిన్‌లో డివిజనల్ చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లోని హెల్త్ సైన్స్ సెంటర్ నుంచి వైద్య విద్యలో పట్టా పొందారు. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో కీలక విభాగాల్లో పనిచేశారు. 2009 నుంచి 2019 వరకు ఇంటర్నల్ మెడిసిన్ రెసిడెన్సీ ప్రోగ్రాంలో అసోసియేట్ ప్రోగ్రాం డైరెక్టర్‌గా సేవలందించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెడిసిన్‌లో హాస్పిటల్ మెడిసిన్ ప్రోగ్రాం రూపొందించారు. వైద్య విద్యలో అహుజా ప్రతిభకు గోల్డ్ హెడెడ్ కేన్ అవార్డు, క్లినికల్ టీచింగ్‌లో ప్రతిభ చూపినందుకు గానూ 2004లో గోల్డెన్ రాటిల్ అవార్డు లభించాయి. కరోనా నివారించడమే తమ తక్షణ కర్తవ్యమని, ఇందుకు ఎంత సమయాన్నైనా కేటాయిస్తామని అహుజా చెబుతున్నారు. ★

జిత్తులమారి డ్రాగన్.. భారత్ మీద పరోక్ష

కరోనా మహమ్మారి సృష్టి ద్వారా అన్ని దేశాలకూ దూరం అవుతున్న చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం తమ దేశ ప్రజల్లో కోల్పోయిన ప్రతిష్టను కాపాడుకోడానికి ఏదైనా ఒక విజయం సాధించాలని తహతహలాడుతోంది. ఇందులో భాగంగానే భారత్‌పై కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. మరోవైపు హాంకాంగ్ మీద పెత్తన్నాన్ని చాటుకునేందుకు జాతీయ భద్రతా చట్టాన్ని తీసుకొస్తోంది. ఇంకోవైపు దక్షిణ చైనా సముద్రంపై ఆధిపత్యాన్ని చాటుకునే ప్రయత్నం చేస్తోంది. కరోనా వైరస్ మీద పోరాటం చేస్తున్న భారత్‌ను చికాకు పరిచేందుకు ఒకవైపు పాకిస్తాన్, మరోవైపు నేపాల్‌తో నాటకాలు ఆడిస్తూ స్వయంగా తన సైన్యాన్ని సరిహద్దుల్లో మొహరించింది. యుద్ధానికి సిద్ధంకమ్మని తమ దేశ సైన్యానికి పిలుపునిచ్చాడు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్. అసలేం జరుగుతోంది? ప్రతి భారతీయుడు అప్రమత్తమై చైనా కుట్రలను తిప్పికొట్టాల్సిన తరుణం ఆసన్నమైంది.

ప్రపంచ వ్యాప్తంగా చైనా ప్రతిష్ట మసకబారి పోతోంది. ఇందుకు కారణం కరోనా మహమ్మారి. వూహాన్ నగరంలో పుట్టిన ఈ వైరస్ బీజింగ్ సహా ఇతర నగరాలను తాకలేదు. కానీ అమెరికా సహా ఇతర అగ్రరాజ్యాలకు వేగంగా వెళ్లిపోయింది. అన్ని ఖండాలనూ దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. చైనా కుట్రలు ప్రపంచానికి అర్థమైపోయాయి. ఆ దేశంతో తమ సంబంధాలను క్రమంగా తెంచుకుంటున్నాయి. ఈ విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పాత్రపై కూడా అనుమానాలు ఉన్నాయి. కరోనా పుట్టుక, దాని వ్యాప్తి కారణాలపై దర్యాప్తును కోరుతూ ఇటీవల దాదాపు 120కిపైగా దేశాలు కలిసి ఐరాసలో ఓ తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

అంతర్జాతీయ సమాజం ఇప్పుడు చైనాను దోషిగా నిలబెడుతోంది. మరో వైపున చైనా ఆర్థిక వ్యవస్థ పతనమైపోయింది. ఆ దేశంలో కోట్లాది మంది ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్నారు. దీంతో చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ విచక్షణ కోల్పోయారు. ఇన్నేళ్లుగా చైనీయులపై కనబర్చిన విశ్వసనీయతకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ప్రజల్లో తన పలుకుబడి పెంచుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అందుకే అటు చైనా ప్రజలకు ఇటు ప్రపంచ దేశాలకూ తానంటే ఏమిటో ఓ బలమైన సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నాడు. అందులో భాగంగానే చైనా ఇప్పుడు యుద్ధోన్మాదంతో వెర్రితలలు వేస్తోంది. అందుకే చైనా తన ఇరుగు పొరుగు దేశాలపై యుద్ధోన్మాదాన్ని ప్రదర్శిస్తున్నట్లు స్పష్టమైపోతోంది. ముఖ్యంగా ఇటు భారత్‌ను అటు హాంకాంగ్, తైవాన్‌లను లక్ష్యంగా చేసుకుంది.

మావో హయంలో చైనాలో హరిత విప్లవ వైఫల్యం కారణంగా భయంకరమైన కరువును ఎదుర్కొంది. ఆ కరువు నుంచి ప్రజల ద దృష్టి మళ్లించేందుకు 1962లో భారత్‌తో యుద్ధం చేసింది. తాజాగా చైనాలో దేశీయ ఆర్థిక వైఫల్యాలు, అంతర్జాతీయంగా కరోనా వివాదం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు మరోసారి సామ్రాజ్య విస్తరణను ప్రయోగిస్తోంది.

భారత్ మీద ప్రతీకారానికి సిద్ధం

2049 నాటికి అమెరికా కంటే శక్తిమంత మైన దేశంగా తయారవ్వాలని చైనా వ్యూహం. ఇలాంటి సమయంలో ప్రపంచ వ్యాప్తంగా పెరిగి పోతున్న భారతదేశ ప్రతిష్టను చూసి ఓర్వలేక పోతున్నారు చైనా కమ్యూనిస్టు పాలకులు. భారత్ ఆర్థికంగా, సైనికంగా ఎదగడం తమ ప్రయోజనా లకు ఇబ్బందికరంగా భావిస్తున్నారు. అందుకే భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతోంది చైనా. ఇందుకోసం అన్ని రకాల మార్గాలనూ ఉపయోగించు కుంటోంది. కరోనా వైరస్ సంక్షోభాన్ని ఎదుర్కొ నేందుకు దృష్టి పెట్టిన మన దేశానికి ఒక్కసారిగా సరిహద్దుల్లో సమస్యలు పెరగడానికి కారణం ఇదే. జమ్మూ కశ్మీర్ సరిహద్దుల్లో ఇటీవల తిరిగి ఉగ్రవాద కదలికలు, పాకిస్తాన్ కవ్వింపు చర్యలు అధిక మయ్యాయి. ఇదే సమయంలో నేపాల్ సరిహద్దుల విషయంలో మనతో పేచీ పెట్టుకుంది. మరోవైపు చైనా మన సరిహద్దుల్లో కదలికలను తీవ్రం చేసింది. ఇవన్నీ వేర్వేరుగా



కనిపిస్తున్నా ప్రణాళిక వేసింది మాత్రం చైనాయే అని స్పష్టంగా అర్థమైపోతోంది.

భారత్ సరిహద్దుల్లో దూకుడుగా వ్యవహరించా లని తన సైన్యానికి ఆదేశాలు ఇచ్చాడు చైనా అధ్యక్షుడు జిన్ పింగ్. జమ్ముకశ్మీర్, లద్దాఖ్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా చేయడం చైనాకు ఇష్టంలేదు. పాక్ ఆక్రమిత కశ్మీర్లో భారత్ పట్టు పెంచుకోవడం వల్ల పాక్–చైనా మధ్య వాణిజ్యానికి ఇబ్బందులు తప్పవని చైనా ప్రభుత్వం భావిస్తోంది.

కొద్దిరోజుల కిందట తూర్పు లద్దాఖ్‌లోని పాంగాంగ్, సిక్కింలో భారత్, చైనా సైనికులు పరస్పరం తీవ్రంగా దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణల్లో ఇరు దేశాలకు చెందిన అనేక మంది జవాన్లు గాయపడ్డారు. అప్పట్నుంచి లద్దాఖ్‌లో వాస్తవాధీన రేఖ వెంబడి పరిస్థితి నివురు గప్పిన నిప్పులా మారింది. గాల్వాన్ లోయ, దెమ్‌చోక్, దౌలత్ బేగ్ ఓల్డీ వంటి సున్నిత ప్రాంతాలకూ ఉద్రిక్తతలు పాకాయి. రెండు దేశాలు భారీగా బలగాలను మోహరించాయి. సరిహద్దులను

..

యుద్ధం





క్రాంతిదేవ్ మిత్ర

కాపాడుకునే విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. వాస్తవాధీన రేఖ వెంబడి చైనాకు దీటుగా బలగాలను మోహరించింది.

భారత్‌తో చైనాకు 3,488 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. సరిహద్దు సమస్యలకు ఏడు దశాబ్దాల చరిత్ర ఉంది. 1950 ప్రాంతంలోనే చైనా జింజియాంగ్ నుంచి పశ్చిమ టిబెట్ దాకా 1,200 కి.మీ. రోడ్డు నిర్మించింది. అందులో 179 కి.మీ. రోడ్డు భారత్ భూభాగమైన ఆక్సాయ్ చిన్ గుండా వెళ్తుంది. 1958లో చైనా ముద్రించిన మ్యాప్స్ చూసే దాకా అక్కడ చైనా రోడ్డు నిర్మించిన విషయాన్ని భారత్ గుర్తించలేక పోయింది. అప్పటి నుంచి కూడా ఆక్సాయ్ చిన్ వివాదం కొనసాగుతూనే ఉంది. 1962లో చైనా-భారత్ యుద్ధం తరువాత కొన్ని చిన్న చిన్న వివాదాలు వచ్చినా అవి పెద్దగా ఆందోళనకు దారి తీయలేదు.. సమీప చరిత్రను గమనిస్తే 2013 లో లద్దాఖ్‌లో దౌలత్ బేగ్ ఓల్డి సెక్టార్ లో వివాదం చోటు చేసుకుంది. 2014లో లద్దాఖ్ ప్రాంతంలోనే దెమ్ చోక్ గ్రామం వద్ద మరో వివాదం చోటు చేసుకుంది. 2015 సెప్టెంబర్‌లో ఉత్తర లద్దాఖ్ ప్రాంతంలో భారత్ బలగాలతో చైనా బలగాలు తలపడ్డాయి. 2017లో భూటాన్ సరిహద్దుల్లో భారత్ – చైనా మధ్య డోక్లామ్ వివాదం చోటు చేసుకుంది. కొన్ని నెలల పాటు ఈ వివాదం కొనసాగింది. 2018లో దెమ్‌చోక్ వద్ద చైనా బలగాలు సుమారు 400 మీటర్ల మేర భారత్ భూభాగంలోకి చొచ్చుకువచ్చాయి.


భారత్ భూభాగాలను ఆక్రమించుకోవడంలో చైనా అనేక రకాల వ్యూహాలను అనుసరించింది. మొదటగా చైనా గ్రామీణ ప్రాంత ప్రజలు భారత్ భూభాగాన్ని ఆక్రమించుకునేలా ప్రోత్సహిస్తుంది. ఆ తరువాత వారికి అండగా రంగంలోకి దిగుతుంది. మరో రకం వ్యూహంలో భాగంగా భారత్ సైన్యం గస్తీ తక్కువగా ఉండే ప్రాంతాల్లోకి క్రమంగా చొచ్చుకువస్తుంటుంది. ఇలా సరిహద్దుల్లో వీలు దొరికినప్పుడల్లా ఒక్కో మైలు ప్రాంతాన్ని ఆక్రమిస్తూ వచ్చింది. గత పదేళ్లలో చైనా ఈ విధంగా 2 వేల చ.కి.మీ. భూభాగాన్ని ఆక్రమించినట్లు ఒక అంచనా. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం కూడా తనదే అని చైనా అంటోంది. భారత్ పై ఒత్తిడి తేవాలనుకున్నప్పుడల్లా అరుణాచల్ ప్రదేశ్ అంశం తెరపైకి వస్తుంటుంది.

సరిహద్దు సమస్యను పరిష్కరించుకునేందుకు చైనాతో సైనిక, దౌత్య స్థాయిలో చర్చలు జరుపుతోంది భారత్. అయినా పొరుగు దేశం మాత్రం దుందుడుకు వైఖరిని ప్రదర్శిస్తోంది. వాస్తవాధీన రేఖ వెంబడి భారీగా బలగాలను మోహరిస్తోంది. పెద్ద సంఖ్యలో వాహనాలు, పోరాట ఆయుధాలను సమకూర్చు తోంది.

సైనిక, దౌత్యాధికారులు ఇప్పటి వరకు జరిపిన చర్చల్లో ఎలాంటి పురోగతి సాధించలేదని అధికారిక వర్గాలు తెలిపాయి. చైనా బలగాలు ఒక్క అంగుళం కూడా వెనక్కి కదల్లేదని, పలు చోట్ల ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణలు జరుగుతూనే ఉన్నట్లు స్పష్టం చేశాయి.

నేపాల్ మ్యాప్ వార్ వెనుక చైనా

భారత్‌తో పాటుగా నేపాల్ కూడా కరోనా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో ఐక్యంగా పోరాడే బదులు సరిహద్దు వివాదాన్ని తెరమీదకు తెచ్చింది నేపాల్. ఇండియాలో లిపులేఖ్, లింపియధుర, కాలాపానీ ప్రాంతాలు నేపాల్ భూభాగంలో ఉన్నట్లు రూపొందించిన మ్యాప్ విషయంలో నేపాల్ వెనక్కి తగ్గటం లేదు. ఈ విషయంలో మనదేశం తీవ్ర అభ్యంతరం తెలిపినప్పటికీ అక్కడి ప్రభుత్వం లెక్క చేయటం లేదు. కొత్త మ్యాప్‌కు ఆమోదం తెలిపేందుకు అధికార నేపాల్ కమ్యూనిస్ట్ పార్టీ రాజ్యాంగ సవరణకు సిద్ధమైంది. ప్రధాన ప్రతిపక్షమైన నేపాలీ కాంగ్రెస్ సైతం ఈ బిల్లుకు మద్దతు ప్రకటిస్తున్నట్లు ప్రకటించటంతో ఇందుకు సంబంధించిన బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టారు. కొత్త మ్యాప్ కు ఆమోదం తెలుపాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరి. ప్రధాని కేపీ శర్మ ఓలి అభ్యర్థనతో నేపాలీ



కాంగ్రెస్ సహా సమాజ్ వాదీ పార్టీ నేపాల్, రాష్ట్రీయ జనతా పార్టీ నేపాల్ కూడా బిల్లుకు మద్దతు పలికాయి. పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదం తెలిపిన తర్వాత అధ్యక్షురాలి ఉత్తర్వుతో కొత్త మ్యాప్ కు గ్రీన్ సిగ్నల్ రానుంది.

భారత్-నేపాల్ సరిహద్దులకు సంబంధించి ఎలాంటి కృత్రిమ మార్పులను అంగీకరించేది లేదని భారత్ ఇప్పటికే స్పష్టంగా తేల్చిచెప్పింది. నేపాల్ రూపొందించిన మ్యాప్‌కు ఎలాంటి చారిత్రక ఆధారాలు లేవని గుర్తు చేసింది. సరిహద్దు సమస్యను ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకోవాలనే భావనకు విరుద్ధంగా నేపాల్ చర్యలున్నాయని మండిపడింది భారత్.

కరోనా ఎవరి సృష్టో యావత్ ప్రపంచానికి తెలుసు. కానీ నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలి మాత్రం భారత్‌ను నిందించడానికి కారణం సుస్పష్టం. ఆయన చైనా కీలుబొమ్మగా వ్యవహరిస్తున్నారనేది అందరికీ తెలుసు. నేపాల్ కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్ట్) పార్టీని తెరవెనుక ఉండి నడిపించేది చైనా కమ్యూనిస్టు పాలకులే. నేపాల్‌లో అధికారంలో ఉన్న ఈ పార్టీ మొదటి నుంచి భారత్ వ్యతిరేకతనే ప్రదర్శిస్తోంది. నేపాల్ కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్ట్) అగ్రనేత ప్రచండతో పాటు కేపీ ఓలి కూడా ఇదే బాటలో నడుస్తున్నారు. కొద్ది నెలల క్రితం నేపాల్ కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్ట్)లో ఏర్పడిన సంక్షోభం కారణంగా ప్రధాని ఓలి పదవికి ముప్పు వచ్చిపడింది.. దీంతో బీజింగ్ చైనా పాలకులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించారు. ఈ కృతజ్ఞతా భావంతో నేపాల్ ప్రధాని బీజింగ్ ఆదేశాలకు లోబడి వారు ఆడించినట్లు ఆడుతున్నారు. ఇందులో భాగంగానే భారత్‌తో మ్యాప్ వార్‌కు తెరతీశారు. ఎవరెస్ట్ పర్వతం



ఎక్కడుందని ఎవరిని అడిగినా నేపాల్ అని చెబుతారు. అయితే ఇటీవల చైనా తన భూభాగం (టిబెట్) వైపు నుంచి ఎవరెస్టు పర్వతాన్ని తిరిగి కొలిచింది. ఇందుకు నేపాల్ పాలకులు ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదు. కానీ భారత్‌తో మాత్రం సరిహద్దు కయ్యం పెట్టుకున్నారు. ఈ ద్వంద్వ వైఖరి ఎందుకో అర్థం చేసుకోవచ్చు.

ఈశాన్యంలో వేర్పాటువాదానికి ఆజ్యం


భారత ఈశాన్య రాష్ట్రాల్లో దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న వేర్పాటువాద, తిరుగుబాటు దళాలు ఇటీవలి కాలంలో పూర్తిగా బలహీనపడ్డాయి. వీటికి తోడ్పాటునందించేందుకు చైనా సిద్దమైనట్లు తెలుస్తోంది. అసోం, మణిపూర్, నాగాలాండ్ రాష్ట్రాల్లోని శక్తులకు సహకారం అందించే దిశగా ప్రయత్నాలు మొదలయ్యాయి. నాగా తిరుగుబాటుదారులు, అసోంకు చెందిన యూఎల్ఎఫ్ఏ, మణిపూర్ చెందిన మెయితెయి తిరుగుబాటుదారులకు చైనా ప్రభుత్వంతో సంబంధాలున్నాయి. యూఎల్ఎఫ్ఏ చీఫ్ కమాండర్ పరేష్ బారువా చైనా యున్నాన్ రాష్ట్రంలోని సరిహద్దు పట్టణమైన 'రుయిలి' అనే ప్రాంతంలో పరేష్ తలదాచుకుంటున్నట్లు భావిస్తున్నారు. అక్కడి నుంచి తరచుగా మయన్మార్ అటవీ ప్రాంతంలో ఉన్న తమ ప్రధాన కార్యాలయానికి వెళ్తున్నట్లు సమాచారం.

భారత్‌లో ప్రత్యక్షంగా తలపడటంకన్నా పరోక్షంగా వేర్పాటువాదులకు అందించడం ద్వారా తన ప్రయోజనాలను నెరవేర్చుకోవాలని చైనా ప్రయత్నిస్తోంది. ఇటీవల పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో నిరసనలు వినిపించాయి. చైనా అధికారిక మీడియా ఇలాంటి ఘటనలను భూతద్దంలో చూపించే ప్రయత్నాలు చేసింది. సమస్యను మరింత జఠిలం చేసే విధంగా ఈ వివక్షలకు ఆజ్యం పోసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 14న దాదాపు 2 వేల మంది నాగా వేర్పాటువాదులు మణిపూర్‌లోని ఉఖ్రుల్లో చైనాకు మద్దతుగా పాటలు పాడారు.

భారత్‌తో ఉన్న సరిహద్దు వెంట వీలైనన్ని సైనిక స్థావరాలను ఏర్పాటు చేసేందుకు చైనా వ్యూహాత్మక రచనలు చేస్తోంది. తద్వారా భారత సైన్యం అన్ని వైపులా విస్తరించి బలహీనపడుతుందని పన్నాగాలు పన్నుతోంది. ప్రస్తుతం ఉత్తరాఖండ్, సిక్కిం రాష్ట్రాల సరిహద్దు వెంబడి ఉన్న ఈ ఘర్షణలు అరుణాచల్ ప్రదేశ్‌కు వ్యాపించే అవకాశం లేకపోలేదు. భారత్ సైతం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. సమస్యాత్మక ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన మౌలిక సదుపాయాల అభివృద్ధి చేస్తూనే సైన్యాన్ని, రక్షణ సామగ్రిని తరలిస్తోంది. ఉత్తర సరిహద్దులో ఉన్న కొద్దిపాటి సైనికులకు సహాయంగా మరింత సైన్యాన్ని మోహరిస్తోంది.

దక్షిణ చైనా సముద్రంలో దూకుడు

ఒక్క భారత్ విషయంలో మాత్రమే కాదు. ఇతర ఇరుగు పొరుగు దేశాలతో కూడా చైనాకు గిల్లికజ్జాలు ఉన్నాయి. ముఖ్యంగా దక్షిణ చైనా సముద్రం అంతా తనదేనని వాదిస్తోంది. అక్కడి ద్వీపాలపై పట్టు సాధించి సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకుంటోంది. ముఖ్యంగా దాదాపు ఎవరూ నివసించని దీవుల సముదాయాలు పరాసెల్స్,



స్ప్రాట్లిన్‌లపై సార్వభౌమాధికారం ఎవరిదనే విషయంలో చైనా, ఇతర దేశాల మధ్య సుదీర్ఘ కాలంగా వివాదం నెలకొంది. ఈ ప్రాంతం మీద సార్వభౌమాధికారంపై చైనా, వియత్నాం, ఫిలిప్పీన్స్, తైవాన్, మలేషియా, బ్రూనై దేశాల మధ్య వివాదం ఉంది. కానీ ఇవి తమవేనని చైనా వాదిస్తోంది. దీనిపై తమకు వందల ఏళ్లుగా హక్కులు ఉన్నాయని చెబుతోంది. అక్కడ పెద్ద మొత్తంలో చమురు, సహజ వాయువు నిక్షేపాలు ఉండటంతో పాటు అపార మత్స్య సంపద ఉంది. ఈ ప్రాంతం నౌకల రవాణాకు కీలకమైంది. అందుకు ఈ ప్రాంతంలో ప్రాబల్యం పెంచుకొనేందుకు చైనా ఇక్కడ సైనికపరమైన చర్యలు చేపడుతోందని ఇతర దేశాలు ఆరోపిస్తున్నాయి. గతంలో ఈ వివాదాస్పద ప్రాంతంలో చైనా బాంబర్ల మోహరింపుపై అమెరికా ఆగ్రహం వ్యక్తంచేసింది.

తాజాగా దక్షిణ చైనా సముద్రంలో చైనా కోస్ట్ గార్డ్ నౌకలు చేస్తున్న విన్యాసాలు వివాదానికి దారి తీశాయి. ఇక్కడి దేశాలన్నీ కరోనాను ఎదర్కోవడంపై దృష్టి పెడితే చైనా మాత్రం చొరబాట్ల మీద దృష్టి పెట్టింది. ఈ ఏడాది జనవరిలో చైనా కోస్ట్ గార్డ్ నౌక ఇండోనేషియా పరిధిలోని నాటునా ద్వీపాలకు సమీపంలోకి వెళ్లింది. అక్కడ చేపల వేట సాగించే ఆ దేశ మత్స్యకారులను ఇబ్బంది పెట్టడంతో ఈ ప్రాంతంలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో ఇండోనేషియా తన నావికాదళ రక్షణను పెంచుకోవాల్సి వచ్చింది. మార్చి 16 వ తేదీన దాదాపు 10 చైనా స్పీడ్ బోట్లు తైవాన్ ప్రాదేశీక జలాల్లోకి దూసుకెళ్లాయి. దీనిపై తైవానీస్ కోస్ట్ గార్డ్ అభ్యంతం వ్యక్తం చేసింది. అదే విధంగా మార్చి 30న తూర్పు చైనా సముద్రంతో అక్రమంగా వేసిన చైనీస్ ఫిషింగ్ నెట్స్‌ను తొలగిస్తు జపాన్ నౌకాదళ పెట్రోలింగ్ నౌకపై దాడి జరిగింది. మార్చి 30 న తూర్పు చైనా సముద్రంలో సంభవించిన జపనీస్ నావికాదళ ఓడను లక్ష్యంగా చేసుకుని అక్రమ చైనా ఫిషింగ్ వలలను క్లియర్ చేస్తున్న పెట్రోలింగ్ నౌకపై వారు దాడి చేశారు. పైగా జపాన్ నాకాదళమే దాడికి దిగిందని చైనా బుకాయించింది.

ఏప్రిల్ 2 న పారాసెల్ దీవుల సమీపంలో చైనా కోస్ట్ గార్డ్ నౌక వియత్నామీస్ ఫిషింగ్ బోట్‌ను ఢీకొట్టాయి. ఆ బోట్ మునిగిపోతుండగా అందులోని 8 మంది సిబ్బందిని అదుపులోకి తీసుకున్నాయి. దక్షిణ చైనా సముద్రంలో తమ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నందునే అదుపులోకి తీసుకున్నామని చెబుతోంది చైనా. ఏప్రిల్ 11వ తేదీన చైనా ఫైటర్ జెట్‌లు తైవాన్‌కు కొద్ది మైళ్ల దూరంలో కసరత్తులు నిర్వహించాయి. ఆ రోజున తైవాన్ జలసంధి ప్రాంతంలో అమెరికా విధ్వంసక నౌక ప్రయాణం చేసింది. తైవాన్ సార్వభౌమత్వానికి అమెరికా మద్దతు ఇవ్వడంపై చైనా అభ్యంతం వ్యక్తం



చేస్తోంది. ఆ తర్వాత రెండు రోజులకే అంటే ఏప్రిల్ 13న మియాకో జలసంధిలో చైనా విమాన వాహక నౌక మొహరించింది. వాస్తవానికి ఈ ప్రాంతం ఎవరికీ చెందని వ్యూహాత్మక అంతర్జాతీయ జలమార్గం. ఈ ప్రాంతంపై తన ఆధిక్యత ప్రదర్శించడానికి చైనా ప్రయత్నాలు చేస్తోంది.

ఏప్రిల్ 16వ తేదీన మలేసియా సమీపంలోని జలాల్లో చైనాకు చెందిన ఓ సర్వే నౌక ప్రవేశించింది. వాస్తవానికి ఈ ప్రాతంలో మలేసియాకు చెందిన ఎకానమిక్ జోన్స్ ఉన్నాయి. ఇక్కడ ఉన్న 25 ద్వీపాలకు చైనీస్ పేర్లతో కొత్త జిల్లాల ఏర్పాటును ప్రకటించింది. ఇక్కడి ప్రాదేశిక జలాల్లో మెరుగైన పాలన కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని చైనాకు చెందిన గ్లోబల్ టైమ్స్ వార్తా సంస్థ ప్రకటించింది. చైనా పాలకుల తీరుపై ఇక్కడి దేశాలన్నీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.

భారత్‌ను చుట్టుముట్టే ప్రయత్నం

వన్ బెల్ట్ వన్ రోడ్డు ప్రాజెక్టు ద్వారా ఆసియా, యూరోప్ దేశాలను కలిపి తన వాణిజ్యాన్ని విస్తరించుకోవాలని ప్రయత్నిస్తున్న చైనా మరోవైపు సముద్ర మార్గంలో 'ముత్యాల హారం' పేరుతో భారత్‌ను చుట్టుముట్టే ప్రయత్నం ఇప్పటికే ప్రారంభించింది. ఇందులో భాగంగా మయన్మార్ పరిధిలోని 'క్యావ్ప్యూ'లో ఓడరేవు స్థావరాన్ని ఏర్పాటు చేసుకుంది. శ్రీలంకలోని హంబన్ తోట హార్బర్ ప్రాజెక్టు తో ఇప్పటికే ఆ దేశాన్ని అప్పుల ఊబిలోకి దింపి తన గుప్పిట పెట్టుకుంది. మాల్దీవ్స్ లో కూడా స్థావరం ఏర్పాటు చేస్తోంది. పాకిస్తాన్‌లో గద్వార్ నౌకాశ్రయాన్ని విస్తరిస్తోంది. ఇందు కోసం చైనా 'పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్' పేరుతో టిబెట్, ఆక్రమిత కశ్మీర్ నేరుగా గద్వార్ కు రోడ్డు మార్గం నిర్మిస్తోంది. బంగ్లా దేశ్ ను కూడా తన ఉచ్చులోకి లాగుతోంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రం, అరేబియా సముద్రాల మీరుగా నిర్మిస్తున్న ఈ 'ముత్యాల హారం' పేరుకు వాణిజ్యం. కానీ ఇదంతా వ్యూహాత్మకంగా భారత్‌ను రక్షణ పరంగా ఇబ్బందులకు గురి చేసేందుకు చైనా పన్నిన కుట్ర అని స్పష్టంగా అర్థం అవుతోంది.

హాంకాంగ్ మీద డ్రాగన్ ఉక్కుపాదం

తాజాగా హాంకాంగ్ స్వయంప్రతిపత్తిని కాలరాస్తూ మరో వివాదాస్పద చర్యకు ఉపక్రమించింది చైనా. "ఒక దేశం.. రెండు వ్యవస్థలు"

ప్రత్యేక పాటలో బహుమతి పొందిన కార్టూన్



అనే ఒప్పందానికి విరుద్ధంగా హాంకాంగ్‌లో జాతీయ భద్రతా చట్టం అమలు చేయాలనే బిల్లుకు చైనా పార్లమెంట్ ఆమోదం తెలిపింది. 1997 జూలై 1 బ్రిటీష్ పాలకులు హాంకాంగ్‌ను చైనాకు అప్పగించిన సందర్భంలో ప్రత్యేక రాజ్యాంగాన్ని, 'వన్ కంట్రీ, టూ సిస్టమ్స్' పేరుతో ఒప్పందాన్ని రూపొందించారు. వాటి ప్రకారం హాంకాంగ్ ప్రజలకు భావ ప్రకటనా స్వేచ్ఛ, స్వతంత్ర న్యాయవ్యవస్థ, ప్రజాస్వామిక హక్కులు లభించాయి. 50 ఏళ్ల వరకు ఈ ఒప్పందాలు కొనసాగుతాయని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ.. హాంకాంగ్ స్వయంప్రతిపత్తిని ఎత్తేసి, హాంకాంగ్‌ను పూర్తిగా తనలో కలుపు కునేందుకు చైనా ప్రయత్నిస్తోంది. జాతీయ భద్రతా చట్టం అమలులోకి వస్తే ఇకపై చైనా మెయిన్ లాండ్‌లో అమలయ్యే కఠిన చట్టాలనే హాంకాంగ్ వాసులు పాటించాల్సి ఉంటుంది. చైనా జాతీయ గీతాన్ని అవమానించడాన్ని నేరంగా పరిగణిస్తారు.

బ్రిటిష్ కాలనీగా ఉన్నప్పటి నుంచే హాంకాంగ్. భౌగోళిక అనుకూలత కారణంగా సంపన్న నగరంగా ఎదిగింది. భిన్నసంస్కృతుల నిలయంగా, ప్రజాస్వామిక, పెట్టుబడిదారీ విధానాలకు అనుకూలంగా ఉండటంతో అమెరికా, యూరప్ దేశాల నుంచి పెట్టుబడులు వెల్లువెత్తాయి. చైనా సంస్థలు సైతం హాంకాంగ్ గుండానే ప్రపంచ దేశాలకు విస్తరించగలిగాయి. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల్లో కొన్నింటి ప్రధాన కార్యాలయాలు హాంకాంగ్ లోనే పనిచేస్తున్నాయి. అందుకే బంగారు బాతు హాంకాంగ్‌ను పూర్తిగా వశం చేసుకోడానికి చైనా సిద్ధమైంది.

చైనా ఆధిపత్యాన్ని నిరసిస్తూ హాంకాంగ్ వాసులు చాలా కాలంగా ఉద్యమాలు చేస్తున్నారు. చైనా పార్లమెంటులో హాంకాంగ్ జాతీయ భద్రతా చట్టం డ్రాఫ్ట్ బిల్లుకు ఆమోదం లభించినట్లు వార్తలు రాగానే

ఇన్నేళ్లుగా చైనా దురాగతాలను భారత్ సహించింది. ఇక సహించలేని పరిస్థితి వచ్చింది. చైనాకు గట్టి సమాధానం ఇవ్వాల్సిన సందర్భం వచ్చింది. అందుకు అవసరమైతే హాంకాంగ్, తైవాన్ అంశాలను వాడుకోవాలి. టిబెట్ అంశాన్ని మరోసారి తెరపైకి తేవాలి. భారత్ - చైనాల మధ్య టిబెట్ అంశం మరోసారి తెరపైకి రావడం కూడా చైనాకు మింగుడు పడని అంశం.

వేలది ప్రజలు రోడ్లపైకొచ్చి నిరసనలు తెలిపారు. స్థానిక పార్లమెంట్, ప్రభుత్వ భవంతుల ముందు నిలబడి ప్రజాస్వామ్య అనుకూల నినాదాలు చేశారు. పోలీసుల దమనకాండకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అమెరికాను బూచిగా చూపించి హాంకాంగ్‌లో కొనసాగుతోన్న ప్రజాస్వామిక ఉద్యమాలపై చైనా ఉక్కుపాదం మోపుతోంది. హాంకాంగ్ విషయంలో చైనా తీరును తప్పు పట్టిన అమెరికా ఆ దేశంపై మరిన్ని ఆంక్షలను విధించింది

భారత్ మరింత వ్యూహాత్మకంగా వ్యవహరించాలి!


కరోనాను కట్టడి చేయడంలో సరిగా వ్యవహరించనందుకు చైనా తమకు పరిహారాలు చెల్లించాలని అమెరికా సహా పలు దేశాలు కోరుతున్నాయి. అంతే కాదు వివిధ రకాల ఆంక్షలు విధించేందుకు కూడా అవి సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా మిత్ర దేశాల సరసన చేరకుండా భారత్‌ను నిరోధించేందుకు కూడా సరిహద్దు వివాదాలను చైనా ఓ అస్త్రంగా చేసుకుంటోంది. కాంగ్, తైవాన్ వివాదాల నుంచి చైనీయుల దృష్టి మళ్లించేందుకు ఈ సరిహద్దు వివాదాలను చైనా ఉపయోగించుకుంటోంది. అంతేగాకుండా పాకిస్థాన్, నేపాల్ లతో భారత్ వ్యవహరిస్తున్న తీరును చెడుగా చిత్రీకరించేందుకు కూడా చైనా ప్రయత్నిస్తోంది.

చైనా కమ్యూనిస్టు పాలకులు భారత్‌తో మాత్రమే కాకుండా అనేక ఇరుగు పొరుగు దేశాలతో తగాదాలు పెట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మనం మరింత వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. భారత్ మీద అప్రకటిత యుద్ధం చేస్తున్న చైనా విషయంలో మనం కూడా అదే రీతితో సమాధానం ఇవ్వాలి. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన 'లుక్ ఈస్ట్' విధానం పూర్తి స్థాయిలో 'యాక్ట్ ఈస్ట్' గా మారాలి. ఇందులో భాగంగా తూర్పు ఆసియా దేశాలతో మన సంబంధాలు మరింతగా పెరగాలి.

ఇన్నేళ్లుగా చైనా దురాగతాలను భారత్ సహించింది. ఇక సహించలేని పరిస్థితి వచ్చింది. చైనాకు గట్టి సమాధానం ఇవ్వాల్సిన సందర్భం వచ్చింది. అందుకు అవసరమైతే హాంకాంగ్, తైవాన్ అంశాలను వాడుకోవాలి. టిబెట్ అంశాన్ని మరోసారి తెరపైకి తేవాలి. భారత్ – చైనాల మధ్య టిబెట్ అంశం మరోసారి తెరపైకి రావడం కూడా చైనాకు మింగుడు పడని అంశం. భారత్‌లో ప్రవాస ప్రభుత్వం నిర్వహిస్తున్న టిబెటన్ల ఆధ్యాత్మిక నాయకుడు దలైలామా వయస్సు ఇప్పుడు 84 ఏళ్లు. తన వారసుడిని ఆయన ఇప్పటి వరకూ ప్రకటించ లేదు. పాతికేళ్ల క్రితం ఆయన ఎంపిక చేసిన పంచెన్ లామాను చైనా అపహరించింది. అది జరిగి పాతికేళ్లు గడిచాయి. ఇప్పటికీ చైనా ఆయన ఉనికిని బయటపెట్టలేదు. టిబెట్ అంశం నేటికీ ప్రపంచవ్యాప్తంగా నివురు గప్పిన నిప్పులా ఉంది. దానికి తోడు హాంకాంగ్, తైవాన్ లాంటి అంశాలను వివాదాలుగా చేయడం ద్వారా చైనా పై ప్రపంచ ఒత్తిడి పెరిగేలా చేయాలన్న వాదన ఇప్పుడు బలంగా వినిపిస్తోంది.

దక్షిణ చైనా సముద్రంలో ఆస్ట్రేలియా, ఇండియా, జపాన్, సింగపూర్‌లతో కలసి సైనిక కార్యకలాపాలను అమెరికా తీవ్రతరం చేసే అవకాశం ఉంది. లేదంటే.. చైనాతో అనవసర వివాదం ఎందుకనుకుంటే మాత్రం అమెరికా తన సైనిక కార్యకలాపాలను తగ్గించుకునే అవకాశం కూడా ఉంది. అమెరికాలో ఎన్నికలకు ముందు అంతర్జాతీయంగా తనకొక బలమైన విజయం కావాలనుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ విషయంలో ఎలా వ్యవహరిస్తారన్న దానిపైనే ఇప్పుడు అందరి దృష్టి పడింది.

చైనాతో మనకు ఉన్న సమస్య పరిష్కారానికి చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందే. అదే సమయంలో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు కూడా దేశం సిద్ధంగా ఉండాలి. ఇలాంటి సందర్భం ఇప్పుడు మనకు రానే వచ్చింది. ★



అరుంధతి నక్షత్రం

అరుంధత్యనసూయా చ సావిత్రీ జానకీసతి
తేజస్వనీ చ పాంచాలీ వందనీయ నిరంతరం
అరుంధతి, అనసూయ, సావిత్రి, సీత, ద్రౌపది

– ఈ అయిదుగురు స్త్రీలు సదా వందనీయులని పై శ్లోకానికి అర్థం.

ఒకనాడు బ్రహ్మదేవుడు తన మనోసంకల్పంతో అత్యంత రూపవతియైన కన్యను, వర్ణనకు అందని సుందరాకారుడిని సృష్టించాడు. ఆ కన్యపేరు సంధ్యా. ఆ యువకుని పేరు మన్మథుడు. సృష్టికార్యంలో తనకు సహాయపడమని ఆ యువకుడికి చెబుతూ బ్రహ్మ అతడికి

అరవింద మశోకంచ చూతంచ నవమల్లికా
నీలోత్పలంచ పంచైతే పంచబాణాశ్చసాయకా

– అరవిందం, అశోకం, చూతం, నవమల్లిక, నీలోత్పలమనే అయిదు బాణాలను ఇచ్చాడు. మన్మథుడు బాణ శక్తిని పరీక్షించాలని వాటిని బ్రహ్మలోక వాసులపైనే ఎక్కుపెట్టాడు. అప్పుడు బ్రహ్మతో సహా అక్కడ ఉన్నవారందరూ సంధ్యను చూసి మోహానికి లోనయ్యారు. ప్రమాదాన్ని పసిగట్టిన వాగ్దేవి ఈశ్వరుడిని ప్రార్థించింది. ఈశ్వరుడు అక్కడ



ప్రత్యక్షమై, పరిస్థితిని చక్కదిద్దాడు. రెప్పపాటు కాలంలో జరిగిన తప్పుకు తలవంచిన సృష్టికర్త కోపంతో ఈశ్వరుని నేత్రాగ్నిలో పడి భస్మమవుతావని మన్మథుడికి శాపం ఇచ్చాడు. తన వల్ల ఇంతమంది నిగ్రహం కోల్పోయారని సంధ్య చంద్రభాగా నదీ తీరంలో తపస్సు పేరిట తనువు చాలించేందుకు పయనమైంది. అప్పుడు బ్రహ్మ వశిష్ఠ మహామునిని పిలిచి సంధ్యకు తపోదీక్షను అనుగ్రహించాల్సిందిగా కోరాడు. వశిష్ఠుడు ఆమెకు శివా మంత్రానుష్ఠానం వివరించి తన ఆశ్రమానికి వెళ్లిపోయాడు. సంధ్య తదేక నిష్ఠతో తపమాచరించి శివుని అనుగ్రహాన్ని పొందింది. శివుడు ఆమెను వరం కోరుకొమ్మన్నాడు. 'ఈ లోకంలో సమస్త ప్రాణులకు యవ్వనం వచ్చేదాకా కామవికారం కలగరాద'నే వరాన్ని ఆమె కోరుకుంది. శివుడు ఆమెను మరొక వరాన్ని కూడా కోరుకోమన్నాడు. అపుడు సంధ్య 'నా భర్త తప్ప పరపురుషుడెవరైనా నన్ను కామదృష్టితో చూచినట్లైతే వారు నపుంసత్వాన్ని కోల్పోవాలనీ, అంతేకాక, తాను పుట్టగానే అనేకమందికి కామ వికారం కలిగించాను కనుక ఈ దేహం నశించిపోవాల'ని కోరుకుంది.

శివుడు తథాస్తు అంటూ, 'మేధతిథి అనే మహర్షి గత పుష్కరకాలంగా యాగం చేస్తున్నాడు. ఆయన చేస్తున్న యాగకుండంలో అదృశ్యరాలివై శరీరాన్ని దగ్ధం చేసుకుని, తిరిగి అదే అగ్నికుండం నుంచి నీవు జన్మిస్తావు. నీ శరీరం నశించే సమయంలో ఎవరినైతే భర్తగా తలుస్తావో అతడే నీ భర్త అవుతాడ'ని చెప్పి అంతర్ధానమయ్యాడు. శివాజ్ఞగా సంధ్య తన శరీరాన్ని అగ్నికుండంలో దగ్ధం చేస్తూ వశిష్ఠుడే తన భర్త కావాలని కోరుకుంది. అగ్నికుండంనుంచి తిరిగి జన్మించింది. సంస్కృత భాషలో 'అరుం' అంటే అగ్ని, తేజం, బంగారువన్నె అనే అర్థాలున్నాయి. 'ధతీ' అంటే ధరించినదనే అర్థం ఉంది. అగ్నినుంచి తిరిగి పుట్టింది కనుక ఆమె 'అరుంధతి' అయింది. పరమేశ్వర వరప్రసాదమైన అరుంధతిని యాగకర్త అయిన మేధాతిథి పెంచి పెద్ద చేసి, వశిష్ఠునికి ఇచ్చి వివాహం చేశాడు. అరుంధతి తన పాతివ్రత్య మహిమవల్ల త్రిలోక పూజ్యురాలైంది. అరుంధతి వశిష్ఠ మహర్షి ధర్మపత్ని, మహా పతివ్రత అని ఆకాశం వంక పెళ్ళి సమయంలో చూపించి చెబుతారు బ్రాహ్మణులు. అలా చేస్తే మీ సంసారిక జీవనం నల్లేరు మీద నడకలా సాగుతుందని పండితులు వధూవరులకు చెబుతారు. మాఘ మాసాది పంచ మాసాల కాలమందు తప్ప ఈ నక్షత్రం సాయంత్రవేళ కానరాదు.

రాత్రి పూట చంద్రుడ్ని, నక్షత్రాలను చూడటం వల్ల కంటి శక్తి పెరుగుతుంది. అరుంధతి నక్షత్రం నుంచి వచ్చే కిరణాల వల్ల కంటి శక్తి మరింత పెరుగుతుంది. అరుంధతి నక్షత్రం సప్తర్షిమండలంలో వుండే చిన్న నక్షత్రం. శిశిర, వసంత, గ్రీష్మఋతువులందు సాయంకాల సమయాన, మిగిలిన కాలాల్లో అర్ధరాత్రి లేదా తెల్లవారు జామున కనిపిస్తుంది. అరుంధతి నక్షత్రాన్ని చూసేందుకు ఆకాశం వంక చూస్తే గాలిపటం ఆకారంలో 7 నక్షత్రాలు ఉంటాయి. అవే సప్తరుషులు. తోక భాగంలో క్రిందినుండి రెండవది వశిష్ఠుడు. వశిష్ఠుని ప్రక్కనే అరుంధతి నక్షత్రం చిన్నగా ఉంటుంది.



మధుర మీనాక్షి లీల

బ్రిటిష్ కాలంలో మధురై జిల్లాకి పీటర్ అనే వ్యక్తి కలెక్టర్‌గా ఉండేవారు. ఆయన ఆఫీస్‌కి ఇంటికి మధ్యలోనే మీనాక్షి అమ్మవారి దేవాలయం. పీటర్ ప్రతిరోజు తన కార్యాలయానికి అమ్మవారి దేవాలయం ముందు నుండి గుర్రంమీద వెళ్లేవారు. అలా వెళుతున్న సమయంలో పీటర్ భక్తితో తన గుర్రం దిగి కాళ్లకున్న చెప్పులు తీసి నడచి వెళ్లేవారు. ఒకసారి రాత్రి ఉరుములు మెరుపులతో పెద్ద గాలితో వర్షం కురుస్తోంది. పీటర్ తన ఇంట్లో పడుకుని ఉండగా పెద్ద శబ్దం వినిపించింది. ఉలిక్కిపడి లేవగానే, ఎదురుగా ఒక స్త్రీ వంటినిండా బంగారు ఆభరణాలతో నిల్చోని ఉంది. పీటర్, ఎవరమ్మా నువ్వు అని అడుగుతుండగానే ఆ స్త్రీ బయటకు వెళ్ళిపోతూ, రా రా అని పీటర్‌ను బయటకు పిలిచింది. కనీసం కాళ్లకు పాదరక్షలు లేకుండా ఆ జోరు వర్షంలోనే వడి వడిగా నడుస్తూ కొంత దూరంలో అదృశ్యమైంది. ఇంటి నుంచి బయటకు వచ్చిన పీటర్ గమనించి వెనుతిరిగిన మరుక్షణంలోనే, అతని నివాసం ఒక్కసారిగా కుప్పకూలి పోయింది. నిర్ఘాంత పోయిన పీటర్ కొద్దిసేపటికి తేరుకుని, ఆ అర్ధరాత్రి బయటకు పిలిచి ఈ ఘోరాపద నుండి కాపాడినది, సాక్షాత్తు ఆ మధుర మీనాక్షి అమ్మవారే అని గ్రహించి చేతులెత్తి నమస్కరించాడు. ఆ మరునాడు భక్తితో ఆలయానికి వెళ్లి అర్చకులను సంప్రదించి, రాత్రి జరిగిన ఆ ఉదంతాన్ని వారికి తెలియ చేశాడు. అయ్యా రాత్రి నాకు దర్శనమిచ్చిన మీనాక్షి అమ్మవారి కాళ్లకు పాదరక్షలు లేవని గమనించాను. నేను అమ్మవారికి బంగారు పాదరక్షలు బహుమతిగా ఇవ్వదలిచాను. మీరు అంగీకరించి నాకు ఈ అవకాశాన్ని ఇవ్వగలరు అని నవినయంగా అడిగాడు. దేవస్థానం పెద్దల అంగీకారంతో 412 రూబీస్, 72 ఎమిరాల్డ్స్, 80 డైమండ్స్‌తో వజ్ర వైఢూర్య సహితమైన అత్యంత విలువైన స్వర్ణ పాదుకలను ఆ మధుర మీనాక్షి తల్లికి సమర్పించారు కలెక్టర్ పీటర్. "పీటర్ పాదుకలుగా" పిలువబడే ఆ పాదుకలను ఇప్పటికీ అమ్మవారి ఆలయంలో ప్రతి ఏటా జరిగే "చిత్ర ఫెస్టివల్" సందర్భాన అమ్మవారి ఉత్సవమూర్తి పాదాలకు అలంకరించి ఊరేగింపు నిర్వహిస్తారు. ★

1వ భాగం



సంస్కృతి కోల్పోతే అస్థిత్వం కోల్పోయినట్లే.... అస్థిత్వం కోల్పోతే జాతీయత కోల్పోయినట్లే...!

* * *

డిసెంబర్ నెలాఖరు... చలి తీవ్రంగా ఉంది.

వేగంగా నడుస్తున్న బస్సు కుదుపుకి నిద్రలో జోగుతున్న శివరామ్ సీట్లోంచి జారి క్రిందపడ్డాడు.

లీలగా 'హైదరాబాద్' అనే మాట వినిపించింది.

అంతే... ఎక్కడన్నది చూసుకోకుండా హడావిడిగా దిగిపోయాడు. ఆకాశంలో నక్షత్రాలు అస్సలు కనిపించడం లేదు.

రాత్రి పదిగంటలు దాటింది. ఎటు వెళ్లాలో అర్థం కాలేదు.

చలి పెరిగిపోతోంది.

దిగిన చోటునుండి కొంతదూరం నడిచాకా ఆ చిన్న సందు కనిపించింది. అటుగా నడిచాడు.

అలసటతో నడుస్తుండగా ఓ చిన్న అరుగు కనిపిస్తే దాని మీద కూర్చున్నాడు.

రేపు ఇంటర్వ్యూ. ట్యూషన్ చెప్పేవాళ్లు ఇంటర్వ్యూకి వెళ్లమనీ ఇచ్చిన ఎడ్రస్ కోసమే పాంట్ జేబులు వెతికాడు.

ఎక్కడ పడిపోయిందో, దొరకలేదు. ఆదర్శ్ చానల్ జూబ్లిహిల్స్ అని మాత్రం గుర్తుంది.

చల్లగాలిలో కూడా చెమటలు పట్టాయ్.

ఈ రాత్రి గడిస్తే చాలు. ఉదయం ఐతే ఎలాగోలా ఎవరో ఒకరిని అడిగి ఇంటర్వ్యూ జరిగే అడ్రస్సు కనుక్కుని వెళ్లొచ్చు.

అరుగుమీద గోడకి ఆనుకుని కూర్చున్నాడు.

కళ్లు మండుతున్నాయ్. ఆకలిగా అనిపించింది. దగ్గరలో షాపులు ఏమీ కనిపించలేదు. నిస్త్రాణగా ఉంది.

సరిగ్గా అప్పుడే వెనకనుండి ఓ కంఠం వినిపించింది.

"ఎవరు బాబు మీరు?" అని.

అటుగా చూసాడు.

ఎదురుగా యాభయ్ సంవత్సరాల వయస్సున్న మనిషి కనిపించాడు.

ప్రాణం వచ్చినట్లు అనిపించింది.

"సార్! నా పేరు శివరాం పొరబాటున ఇక్కడ దిగిపోయాను. రేపు ఇంటర్వ్యూ ఉంది" అన్నాడు.

"ఏ ఊరు నుండి వస్తున్నావ్?" శివరాం జవాబు చెప్పేంతలో–

"బాగా అలసి పోయిన్నట్టున్నావ్, ముందు లోపలికి రా" అన్నాడాయనే.

శివరాం క్షణం ఆశ్చర్యపోయాడు.

ఏ మాత్రం పరిచయం లేకపోయినా, సాటి మనిషిగా స్పందించి చూపులతోనే అవతల మనిషి పరిస్థితి గ్రహించి ఆదరణ చూపడం ఆ ఆశ్చర్యానికి కారణం.

ఆశ్చర్యంలోనే ఆ పెద్దాయనని అనుసరించాడు.

లోపలి వెలుతురులో గమనించాడు.

లోపల చిన్న గుడి కనిపించింది. గొప్ప ఆకర్షణగా ఉంది. పెద్ద వరండాలో ఆంజనేయస్వామి గుడి. గుడికి ఆనుకుని చిన్న ఇల్లు. కొన్ని పూలమొక్కలు.

ప్రాచీన కట్టడంలా ఉంది. గుడి లోపల దీపం పెనుగాలులు సైతం ఎదుర్కొనేలా ఉంది.

దండం పెట్టుకున్నాడు. లోపల నుండి ఆవు అంబా అరుపు వినిపిస్తోంది. సున్నం మట్టితో కట్టినది. శతాబ్దాల చరిత్రకి మౌనసాక్షిలా ఉంది. కాలపరీక్షని ఎదిరించి నిలిచిన యోధుడిలా అనిపించింది.

ఆత్మీయతని అందించే పెద్దమ్మలా కనిపించింది....





ఆకెళ్ల శివప్రసాద్

వరసగా గదులు ఉన్నాయి. ఓ గది దగ్గరకి వచ్చాకా ఆగి–

"మీ బ్యాగ్ ఈ గదిలో పెట్టుకోండి, వేడినీళ్లు సిద్ధం చేయిస్తాను" అని మరో గది దగ్గరకి వెళ్లి–

"అమ్మాయ్! వేడినీళ్లు పెట్టమ్మా" అన్నాడాయన.

"లక్ష్మణ్ అన్న వచ్చాడా?" అనే ప్రశ్న వినిపించింది.

"అన్న ఇంకా రాలేదు, కొత్త అబ్బాయి. ఇంటర్వ్యూ ఉందిట. పొరబాటున ఇక్కడ బస్సు దిగాడు".

శివరాంకి ఆ మాటలు వినిపిస్తున్నాయ్.

ఆ మాటల నిండా నిర్మలత్వం.

మనసులో చిత్రంగాను, కొత్తగాను ఉంది.

ఎక్కడో మహబూబ్‌నగర్ దగ్గర చిన్న పల్లెటూరు. హైవే మీద జరిగిన యాక్సిడెంట్‌లో అమ్మా నాన్న చనిపోయారు. పదేళ్ల వయసులో ఎవరో పెద్దమనిషి అనాథాశ్రమంలో చేర్పించారు.

అప్పటినుంచి ఆ ఆశ్రమమే సంరక్షించింది. ఆ ఆశ్రమానికి దగ్గరలో ఒక ఇంట్లో ట్యూషన్లు చెపుతుంటే మరొక పెద్దమనిషి తనకి తెలిసున్న చానెల్‌లో ఉద్యోగం ఉందని ఇంటర్వ్యూకి వెళ్లమని రిఫరెన్స్ ఇచ్చాడు.

ఆయనే అడ్రసు కూడా ఇచ్చారు.

డైరెక్టుగా చానెల్‌కి వెళ్లమన్నారు.

ఉదయమే బయలుదేరితే సమయానికి చేరలేకపోతే కష్టమని సాయంత్రం బయలుదేరాడు.

హైదరాబాద్ అంటూ పెద్దగా అరుపు వినిపించేసరికి హడావిడిగా దిగిపోయాడు.

"ఇంకా చెట్లు చిగురిస్తున్నాయ్ అంటే వర్షాలు కురుస్తున్నాయి అంటే మానవత్వం ప్రపంచంలో ఉన్నట్లే" ఎవరో తమ అనాథాశ్రమానికి వచ్చినప్పుడు అన్న మాటలు గుర్తుకొచ్చాయ్.

జీవితమంటే ఇంతేనేమో! ఒక్కో అనుభవాన్ని కలుపుకుని సాగడమేనేమో!

ఏవో ఆలోచనలు ముసురుకున్నాయ్.

'వేడినీళ్లు రెడీ' అన్న పెద్దాయన పిలుపుతో ఆలోచనలు చెదిరి టవలు చుట్టుకొని గది బయటికి వచ్చాడు.

ఒక బకెట్లో వేడినీళ్లున్నాయి.

"వెనుక వైపు బాత్రూమ్ ఉంది" అని ఓ పదేళ్ల అబ్బాయి దారి చూపెట్టాడు.

అటుగా నడుస్తూ 'నీ పేరు ఏంటి?' అనడిగాడు వాడిని.

'హనుమంతప్రసాద్ అంటే భజరంగభలి. అంటే బాహుబలి కన్నా గొప్ప. అంతా నన్ను అంజి అంటారు' అన్నాడు హుషారుగా వాడు.

చిన్న బాటలోంచి బాత్రూమ్ దగ్గరకి వెళ్లాడు.

అంజి బాత్రూం బైట ఆగిపోయాడు.

ప్రయాణపు బడలిక వల్ల వంటిమీద వేడినీళ్లు పడేసరికి అలసట తీరిపోయింది.

కొత్త శక్తి వచ్చింది.

బయటకి వచ్చేసరికి అంజి అక్కడే ఉన్నాడు.

'అన్నా, డ్రెస్ మార్చుకుని రా!" అన్నాడు వరస కలుపుతూ...

ఆ పిలుపుతో తెలియని ఆనందం కలిగింది.

రెండు నిముషాల్లో రెడీ అయి వచ్చాడు.

మరోపక్కగా ఉన్న గదిలో భోజనం సిద్ధంగా ఉంది.

ఆకలిగా ఉండడంతో కంచం దగ్గరకి చేరిన వెంటనే ఆత్రంగా తినడం మొదలుపెట్టాడు...

'మా అమ్మాయి యామిని' అని పెద్దాయన అనేసరికి తలెత్తి చూసాడు.

"నమస్కారం!" అందామె.

తన ఆత్రుతకి సిగ్గుపడి–

"నా పేరు శివరాం" అన్నాడు.

"నా పేరు పట్టాభి... ఈ గుడి మాదే!" అన్నాడు పట్టాభి.

"చాలా పాత గుడిలా ఉంది." చుట్టూ చూస్తూ అన్నాడు.

"ఔను దాదాపు నలుగువందల సంవత్సరాల క్రితం నుండి ఉంది. పరం పరగా వస్తోంది. అందుకే శాయశక్తులా కాపాడుకుంటూ వస్తున్నాం!" అన్నాడు గంభీరంగా పట్టాభి.


పట్టాభి మాటల్లోని ఆవేదన ఆ క్షణంలో శివరాంకి ఏ మాత్రం అర్థం కాలేదు.

భోజనం పూర్తయింది.

అలసటగా ఉన్న శివరాంకి ఆకలి తీరడంతో కళ్లు మూతలు పడుతున్నాయ్. అతని పరిస్థితి గ్రహించిన పట్టాభి–

"ఒరేయ్ అంజి! అన్న నీ దగ్గర పడుకుంటాడు... తీసుకెళ్లు" అన్నాడు.

శివరాం అంజితో గది దగ్గరకి వెళ్లేసరికి వెనక నుండి ఎవరిదో మాట వినిపించింది. ★



సంస్కృతి మాదిరే సాగు

మన దేశంలో భిన్న సంస్కృతులు భాషలు ఉన్నాయి. జీవవైవిధ్యంతో పాటు విభిన్న వాతావరణ పరిస్థితులు ఉన్నాయి. దీని ఫలితమే వైవిధ్య భరితమైన మన సేద్యం కూడా. ఇక్కడ రైతులు ఆ వైవిధ్యం ఇచ్చిన స్ఫూహతోనే మన కర్షక సోదరులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రాంతాన్ని బట్టి వరి, గోధుమ, అరటి వంటి పంటలే కాకుండా చిరుధాన్యాలు కూడా రైతాంగం పండిస్తున్నది. కానీ ఏ ఫలసాయానికైనా విలువ ఉండాలి. ఆ దృష్టి పెరగవలసి ఉంది.



మన భారత ప్రభుత్వం ఈ దిశగా ప్రస్థానం ఆరంభించింది. చిరుధాన్యల ప్రాముఖ్యాన్ని, వాటి పోషక విలువలను గుర్తించింది. ముతక ధాన్యాలుగా పిలుచుకునే జొన్న, సజ్జ, రాగి, కొర్రలు మొదలైన చిరుధాన్యాలన్నింటిని కలిపి పోషక విలువలున్న "సిరి ధాన్యాలు'' (Nutric Cereal)గా 2018 సంవత్సరంలో నామకరణం చేసింది. పరంపరాగత యోజనతోపాటు పలు పథకాల ద్వారా సిరిధాన్యాలకు ప్రభుత్వం ప్రాచుర్యం కల్పిస్తున్నది. ఈ 'సిరి' ధాన్యాల ప్రాముఖ్యం గురించిన సమాచారం వినియోగదారులకు అందుబాటులో ఉంచేందుకు ఈ పంటల సాగును ఇతోధికంగా ప్రోత్సహిస్తూ వాటి ఫ్రాశస్త్యాన్ని పదిమందికీ తెలియజేస్తున్నది. ఈ సిరిధాన్యాలు పోషక విలువలతో మనందరకు ఆరోగ్యవంతమైన ఆహారం అందజేయటమే గాక, ప్రస్తుతం ఎక్కువ ఆదరణ కలిగిన, అధిక విస్తీర్ణంలో సాగు అవుతున్న వరి, గోధుమ పంటల కన్న ఎంతో విలువైనవని, మిన్నవైనవని గుర్తు చేస్తారు.

వ్యవసాయ ఉత్పత్తులైన ధాన్యాలు, పప్పు ధాన్యాలు, కూరగాయలు, పండ్లు మొదలైన వాటితో పాటు సిరిధాన్యాల ఉత్పత్తులకు కూడా విలువలను పెంపొందించి, మార్కెటింగ్ చేస్తే గ్రామీణ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు సరిపడ పని కల్పించి నట్టవుతుంది. అయితే అనుబంధ పరిశ్రమలగా ఏర్పరచుకొని అటు ఆరోగ్యకరమైన ఆహార భద్రతతో పాటు, తదనుగుణంగా అదనపు ఆదాయ వనరులను పెంపొందించుకోవచ్చు.

పలు వ్యవసాయ ఉత్పత్తులకు తగిన విధంగా విలువలను పెంపొందించి, లాభసాటిగా ఆ విలువ ఆధారిత ఉత్పత్తులను వినియోగదారులకు అందజేసి వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా తీర్చిదిద్దు కోవచ్చు. ఆదాయం పెంపుతో పాటు, గ్రామీణ మహిళలకు, ఇతరులకు పంటసాగులేని సమయంలో ఉపాధి కల్పించినట్లవుతుంది. పలు వ్యవసాయ పంటల ఉత్పత్తులలో విలువ ఆధారిత ఉత్పత్తులను ఏలా రూపొందించుటకు వీలవుతుంతో మచ్చుకు కొన్ని ఉదాహరణతో ఇక్కడ ఇస్తున్నాం.

సిరిధాన్యాలలో విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులు :

బియ్యంతో చేసే చెక్కలు, మురుకులు, మొదలగు అన్ని అల్పాహారాలను పొట్టు తీసిన కొర్రలు, సజ్జలు, జొన్నలతో కూడా చేసుకోవచ్చు. ఇందుకు అదనంగా ఎలాంటి పరికరాలు అవసరం లేదు.

రాగులు : రాగులతో పలు వంటకాలు తయారు చేసుకోవచ్చు. రాగి మాల్ట్ తయారు చేసుకోవటం వల్ల 'అమైలేజ్' అనే పిండి పదార్థాలు త్వరగా జీర్ణం అయ్యేందుకు ఉపయోగపడే 'ఎంజైమ్' ఉత్పత్తి అవుతుంది. రాగి మాల్ట్ తయారు చేయడానికి 18 గంటలు రాగులను నానబెట్టి, నీటిని తీసివేసి గుడ్డలో వదులుగా మూట కట్టుకోవాలి. ఈ మూటకు గాలి తగిలేవిధంగా వేలాడదీయాలి. అప్పుడప్పుడు రాగి మూట మీద నీరు చిలకరించాలి. 2-3 రోజుల్లో మొలకలు వస్తాయి. వీటిని నీరెండలో ఎండ బెట్టుకోవాలి. ఆరిన తర్వాత మంచి వాసన వచ్చే వరకు వేయించుకొని పొడి చేసుకోవాలి. పొడి కొట్టేటప్పుడు ఏలకుల పొడిని కలుపుకొంటే సువాసన ఇంకా పెరుగుతుంది. మాల్ట్‌గా చేయటం వల్ల పోషకాలు పెరుగుతాయి. నీటిలోకాని, పాలలోకాని కలిపి ఉడికించి పంచదార లేదా ఉప్పు కలిపి జావలాగా తాగవచ్చు.

రాగి ముద్దను తయారు చేసుకొని ఆహారంగా తీసుకొంటే జీవశైలి మార్పుల వలన వచ్చే వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు. ఆహార పదార్థాలలో ప్రధానమైంది రాగిముద్ద లేదా సంకటి.

కొర్రలు : పొట్టు తీసిన కొర్రలు సిరిధాన్యంగా అన్నం, పిండి వంటల్లో కూడా వాడుకోవచ్చు. లైసిన్, మిథియోసిన్‌తో పాటు ముఖ్యమైన అమైనో ఆమ్లాలు కూడా ఇందులో ఉంటాయి. ఇందులో మాంస కృత్తులు, పాలలోని కేసిన్‌వలె తేలికగా జీర్ణం అవటంతో పాటు కాల్షియం, భాస్వరం ఇనుప ధాతువు, విటమిన్లు, పీచు పదార్థాలను కలిగి ఉంటాయి. ఉదయం అల్పాహారంగాను, చిన్న పిల్లలకు అనుబంధ ఆహారంగాను తయారుచేసుకో వచ్చు. ఈ సిరిధాన్యంతో (పొట్టు తీసిన) నూడిల్స్, బ్రెడ్, జావ, సూపులు, పేలాలు తయారుచేసుకో వచ్చు. ఇవి ప్లేగువ్యాధి, గుండె జబ్బులు, కాన్సర్, మధుమేహ వ్యాధులను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. అందుకు కొర్రలతో కూడా పలు వంటకాలు చేసుకోవచ్చు. ఇది ఆరోగ్యకర ఆహారంగా కూడా ప్రాశస్తమైంది.

సజ్జలు : సిరి ధాన్యాల్లో మన ముఖ్యమైన పంట. పరిస్థితులకు తట్టుకుని, తక్కువ కాల పరిమితి (70-85 రోజుల్లో) లోనే పంట వస్తుంది. సజ్జల మొలకలతో, పిండితో పలు వంటకాలు చేసుకోవచ్చు. సజ్జ రొట్టెలు,



రాగి ముద్ద, మాల్ట్



జొన్న అటుకులు



ప్రొ.పి.రాఘవరెడ్డి
9989625230

వడలు, అల్పాహారాలు గాను, (ఇతర సిరిధాన్యాలతో కలిసి కూడా స్నాక్స్) తయారు చేసుకోవచ్చు. ఈ పంట పండించే ప్రాంతాల్లో ఈ పంట ఉత్పత్తులే ప్రధాన ఆహారం.

జొన్నలు : అన్నం, సంగటి, రొట్టెల రూపంలో జొన్న పండించే ప్రాంతాల ప్రజలు ప్రధాన ఆహారంగా ఈ పంటను తీసుకుంటారు. పొట్టు తీసుకుని ఆహార వంటలకు జొన్నలను వాడుతుంటారు. పొట్టు తీసేందుకు తేలికైన పరికరాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం తయారు చేసి

ా వైవిధ్యమే!

ఉపయోగంలో ఉంది. పొట్టు తీసిన, జొన్నపిండి, గోధుమ, మైదాపిండి కన్నా ఏ మాత్రం తక్కువ కాదు. వీటి సాధారణ వంటకాలకే గాక, పిండివంటలు, బిస్కట్లు, కేకులు తయారుచేసుకో వచ్చు. కొంతమంది మహిళలు గ్రూపులుగా ఏర్పడి, పొట్టు తీసే యంత్రాన్ని ఉపయోగించుకుని స్వయం ఉపాధి పథకాలను చేపట్టవచ్చు.

సిరి (చిరు) ధాన్యాలు మన శరీరానికి అవసర మైన ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు, పోషక పదార్థాలు ఇతర లాభాలు కలిగి ఉన్నందున గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పోషక లోపాన్ని, వీటి ఆహారంగా తీసుకువటం ద్వారా నివారింపవచ్చు.

వరి : బియ్యంతో మనం అన్నం మాత్రమేగాక అటుకులు, బొరుగులు, మురుకులు, చకిలాలు,... వంటివెన్నో తయారు చేస్తారు. వరదలు వచ్చినప్పుడు ముంపుకు గురైన ప్రాంతాలలో ధాన్యం రంగు, రుచి, వాసన వల్ల దెబ్బతిన్నప్పుడు, అటువంటి ధాన్యంతో అదనపు విలువలున్న సేమియం, రైస్‌మిల్క్ ఎక్స్‌ట్రూడెడ్ స్నాక్స్ లాంటి పలురకాల ఆహార పదార్థాలను తయారు చేయవచ్చు.

పప్పుధాన్యాలు : పెసలు, మినుములు, శనగలు, కందులు మొదలగు పప్పు ధాన్యాలు మొలకెత్తించి మాల్ట్ మిశ్రమాలతో కలిపి అనుబంధాహార పదార్థాలు తయారు చేసుకోవాలి.

సోయా చిక్కుడు : సోయా చిక్కుడులో మామూలు పప్పు దినుసుల కన్నా ఎక్కువ పోషకాలు ఉన్నాయని మనందరకు తెలిసిందే. సోయా చిక్కుళ్లను 12 గంటలు నీటిలో నానబెట్టి పైన ఉన్న పొట్టను తీసివేసి మరిగేనీటిలో 15 నిముషాలు ఉంచి ఎండబెట్టి వాడుకుంటే, ఆ చిక్కుళ్లలో ఉన్న చిరు చేదును, వాసనను తగ్గించవచ్చు. ఇందువల్ల పోషకాలు శరీరానికి సులభంగా అందుబాటులోనికి వస్తాయి. ఈ సోయా చిక్కుళ్లలో అధిక మాంసకృత్తులు (40%), నూనె శాతం (22%) హెచ్చుగానే ఉండి మంచి పోషకాలను కల్గి ఉంటాయి. మార్కెట్‌లో పలు విలువ ఆధారిత ఉత్పత్తులను అందుబాటులోనికి తేవటం జరిగింది. ఇతర పప్పు ధాన్యాలతో పాటు వీటిని కూడా కూడా పలు వంటకాలతో పాటు, సోయా మిల్క్ కూడా అందుబాటులోనికి రావటం జరిగింది. ఇతర పప్పుధాన్యాలతో పాటు, సోయా పిండిని 10-20% కలిపి వాడితే వాటి పోషక విలువలు కూడా పెరుగుతాయి. ముందు చెప్పినట్లు సోయాతో పాటు, పన్నీర్, లడ్డు, టోపు, ఎక్స్‌ట్రూడెడ్ స్నాక్స్ లాంటివి తయారు చేసుకుని అదనపు ఆదా చేసుకోవచ్చు. మాంసాహారానికి ప్రత్యామ్నయంగా 'మీల్‌మేకర్' 'చంక్స్' లాంటివి అందుబాటులోనికి రావటం మనందరకు తెలిసిందే.

నూనెగింజలు : వేరుశనగ, నువ్వులు, ప్రొద్దు తిరుగుడు, కుసుమలు, ఆవాలు, అవిసెలు, పిచ్చి నువ్వులు మొదలగువన్నీ ప్రధానంగా నూనె కోసం ఉపయోగిస్తారు. ఇందులో కూడా ఆహారానికి, ఆరోగ్యానికి అనువైన నూనె పంటలను సాగుచేసి, కల్తీ లేకుండా ముఖ్యమైన నూనెలను అవసరం మేరకు మాత్రమే వాడి, ఆరోగ్యాన్ని సంరక్షించు కోవలసిన బాధ్యత మనందరిపై ఉంది. సగటు జనానికి అవసరం మేర కన్నా సుమారు 75 శాతం మేరకు పైనే అదనంగా వాడి, విదేశాల నుండి నూనెలను దిగుమతి చేసుకుని విదేశీ మారక ద్రవ్యాన్ని విరివిరిగా వాడటం మనం గ్రహించాలి.

నూనెను తీసిన తర్వాత, మిగిలిన చెక్కను ఎరువుగాను, పశువుల దాణాగాను వాడటం మనందరకు తెలిసిందే. వేరుశనగతో బర్ఫి, వేరుశనగ లడ్డు, పలిపిండి, హల్వా, చిక్కి మొదలగు నవి తయారు చేసుకోవచ్చు. వేరుశనగతో పాటు కూడా తయారు చేసుకోవచ్చు. అలాగే వేరుశనగ ఫ్లేక్స్ కూడా తయారు చేసుకోవచ్చు.

అవిసెలు : ఇందులో మాంసకృత్తులు (20-24%), నూనె (37-42%)తో పాటు ఒమెగా -3, 6 ఆమ్లాలు కల్గి ప్రత్యేకతను సంతరించు కున్నాయి. మిగతా నూనెలలో లేని క్రొవ్వు ఆమ్లాలు (ఒమెగా - 3, ఒమెగా-6) ఇందులో ఉండటంవల్ల శాఖాహారులకు ఈ నూనె ప్రకృతి ప్రసాదించిన వరమే.

పండ్లు, కూరగాయలు : పలు పంటల కాలాల్లో కూరగాయలు, పండ్లు పుష్కలంగా లభ్యమవుతాయి. వాటిలో కొన్నంటినైనా నిల్వ ఉంచుకొన్నట్లైతే అన్ని కాలాల్లో వాడుకోవచ్చు.

బొప్పాయి, జామ, మామిడి, ఉసిరి, నిమ్మ, టమోటాలు, ద్రాక్ష, చింతపండు మొదలగు వాటితో గుజ్జు, తాండ్ర, శీతల పానీయులు, నెక్టరు, వరుగులు, మురబ్బాలు, పాడులు, టాఫీలు, సూప్‌మిక్స్, పచ్చళ్లు వంటివెన్నో తయారు చేసుకోవచ్చు. అలాంటి ఉత్పత్తులు మార్కెట్‌లో ఇప్పటికే అధికధరలకు అందుబాటులో ఉన్నాయి. కొద్దిపాటి శ్రద్ధతో



సరళమైన ధర, తక్కువ ఖర్చుతో విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసుకుని, ఆరోగ్యవంతమైన ఆహారంగా తీసుకునేందుకు వీలవుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇన్సులిన్ ఔషధ మొక్క ఆకులతో 'టీ బ్యాగ్స్' తయారు చేస్తారు. వాటిని ఉపయోగించి రక్తంలో చక్కర శాతాన్ని నియత్రించ వచ్చు.

పర్యావరణ అనుకూలమైన ఆహార పదార్థాలు

సహజంగా లభించే ఆహార పదార్థాలను నిల్వచేసి ఉపయోగిస్తే ఆరోగ్యానికి మంచిది. సహజ ఆహార నిల్వ పదార్థాలు, సహజ సిద్ధమైన రంగులు, సువాసనలు గల పదార్థాల వినియోగం, అన్ని ఆరోగ్య పరిస్థితుల వారికి సురక్షితం.

- వ్యాసకర్త : వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి

ఆవిష్కృతమైన ఆఖ



తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో మరో ప్రధాన ఘట్టం ఆవిష్కృతమైంది. అదే కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్. కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైనది కొండపోచమ్మ సాగర్. అందుకే లాక్‌డౌన్ కాలంలోనూ, కరోనా మహమ్మారి విజృంభిస్తున్న దశలోనూ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. చినజీయర్‌స్వామిని ఆహ్వానించి ఆయన సమక్షంలో కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లోకి నీటిని విడుదల చేశారు. మర్కూక్ పంప్‌హౌస్ నుంచి గోదావరి జలాలు జరజరా కొండపోచమ్మ సాగర్‌లోకి ప్రవేశించాయి. ఈ అద్భుత ఘట్టాన్ని తిలకించేందుకు పరిమితికి మించి నాయకులు, ప్రజలు, స్థానికులు తరలివచ్చారు.

కొండపోచమ్మ రిజర్వాయర్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఒకరకంగా భగీరథ ప్రయత్నమే చేసిందని చెప్పాలి. ఉత్తర తెలంగాణ గుండా ప్రవహిస్తున్న గోదావరి నదీ ప్రవాహానికి అడ్డుకట్ట వేసి సముద్రమట్టానికి 100 అడుగుల ఎత్తున్న ప్రదేశం నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరం ఆ నీటిని తీసుకెళ్లి సముద్ర మట్టానికి 624 అడుగుల ఎత్తుకు చేర్చింది. అంటే 524 మీటర్ల ఎత్తుకు గోదావరి నీటిని ఎగబాకేలా చేసింది. సులువుగా అర్థమయ్యేలా చెప్పుకోవాలంటే 175 అంతస్తుల భవనంపైకి గోదావరి జలాలను తరలించిందన్నమాట. 15 టీఎంసీల గోదావరి నీటిని కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లో నిల్వ చేయనుంది. తెలంగాణ సాగు, తాగు నీటి అవసరాలు తీర్చడంలో ఈ ప్రాజెక్టు కీలక భూమిక పోషించనుంది.

కొండపోచమ్మ సాగర్ చేరుకునేందుకు గోదావరి జలాలు దాదాపు 250 కిలోమీటర్లు ప్రయాణిస్తాయి. 15టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన ఈ జలాశయం ఫుల్ రిజర్వాయర్ లెవెల్ 618 మీటర్లు. మేడిగడ్డ ఆనకట్ట ఎగువన కన్నేపల్లి పంప్‌హౌస్ వద్ద 88 మీటర్ల ఫుల్ రిజర్వాయర్ లెవెల్ నుంచి నీటిని ఎత్తి పోస్తున్నారు. ఆ తరువాత వివిధ దశల్లో అన్నారం, నంది మేడారం, గాయత్రి, అనంత సాగర్, రంగ నాయక సాగర్, మల్లన్న సాగర్, అద్దాదం పంప్‌హౌస్‌లలోని పంపుల ద్వారా నీటిని ఎగువకు ఎత్తి పోస్తున్నారు. అలా మర్కూక్‌లో మోటార్లను ప్రారంభిస్తే నేరుగా కొండపోచమ్మ సాగర్ జలాశయంలోకి గోదావరి జలాలు వచ్చి చేరతాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో ఇది 10వ దశ ఎత్తి పోతల. ప్రాజెక్టులో చివరి ఎత్తిపోతల కూడా ఇదే. మిగతా జలశయాల కాలువలకు ఇక్కడి నుంచి నీళ్లు గురుత్వాకర్షణ ద్వారానే వెళ్లనున్నాయి. కాగా కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తంలో ఈ రిజర్వాయర్ చాలా ఎత్తైనది.

రిజర్వాయర్ పూర్తి స్వరూపం

- నీటి నిల్వ సామర్థ్యం : 15 టిఎంసీలు
- ప్రాజెక్టు నిర్మాణ వ్యయం : రూ. 1668.55 కోట్లు
- నీటినిల్వ ప్రాంతం : 17.027 చదరపు కిలోమీటర్లు
- రిజర్వాయర్ పొడవు : 15.80 కిలోమీటర్లు
- ఫుల్ రిజర్వాయర్ లెవెల్ : 618మీటర్లు
- వలయాకారం కట్ట పొడవు : 15.8 కిలోమీటర్లు
- కట్ట ఎత్తు : 46 మీటర్లు..
- కట్ట వెడల్పు : 6 మీటర్లు
- ప్రాజెక్టు ముంపు ప్రాంతం : 4,636 ఎకరాలు
- ముంపునకు గురయ్యే అటవీ భూమి : 135.64 ఎకరాలు
- కొండపోచమ్మ సాగర్ ఆయకట్టు : 2,85,280 ఎకరాలు
- ముంపు గ్రామాలు : మామిడియాల, బైలంపూర్, తానేధార్‌పల్లి

కొండపోచమ్మ సాగర్ జలాశయాన్ని కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని లింక్ 4, ప్యాకేజీ 14లో భాగంగా చేపట్టారు. సిద్దిపేట జిల్లాలో ఈ ప్రాజెక్టు నిర్మించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 1668.55 కోట్లు ఖర్చు చేశారు. నీటి నిల్వ ప్రాంతం 17.027 చదరపు కిలోమీటర్లు. ఈ రిజర్వాయర్ పొడవు 15.80 కిలోమీటర్లు. వలయాకారం కట్ట 15.8 కిలోమీటర్లు నిర్మించారు. కట్ట ఎత్తు 46 మీటర్లు. కట్ట వెడల్పు 6 మీటర్లు. 4 రెగ్యులేటర్లు అమర్చారు. ఈ ప్రాజెక్టు ముంపు ప్రాంతం 4,636 ఎకరాలు. ఇందులో ముంపునకు గురయ్యే అటవీ భూమి 135.64 ఎకరాలు. ఇక, ఈ రిజర్వాయర్ ద్వారా

...రి ఘట్టం


2లక్షల 85వేల 280 ఎకరాలకు సాగు నీరు అందనుంది. మరోవైపు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తాగు నీటి అవసరాలను కూడా కొండపోచమ్మ రిజర్వాయర్ తీర్చనుంది.

ఐదు జిల్లాల పరిధిలోని గజ్వేల్, నర్సాపూర్, మెదక్, సంగారెడ్డి, దుబ్బాక, భువనగిరి, పటాన్‌చెరు, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో ఉన్న 26 మండలాల్లోని గ్రామాలకు ఎనిమిది ప్రధాన కాల్వల ద్వారా గోదావరి జలాలను ఈ ప్రాజెక్టు ద్వారా మళ్లించనున్నారు. అంతేకాకుండా నీటిని పంపింగ్ చేసేలా ఈ రిజర్వాయర్‌కు మూడు పాయింట్ల వద్ద పంప్‌హౌజ్‌లను ఏర్పాటు చేసి స్లూయిస్ గేట్లు అమర్చారు. సంగారెడ్డి కెనాల్ నుంచి సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు నీటిని పంపిస్తారు. జగదేవ్‌పూర్ కెనాల్ నుంచి యాదాద్రి జిల్లాకు నీటిని అందిస్తారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట వద్ద నిర్మిస్తున్న కేశవపూర్ రిజర్వాయర్ ద్వారా జంటనగరాలకు తాగునీరు అందిస్తారు.

కొండపోచమ్మ రిజర్వాయర్ ద్వారా తెలంగాణ లోని ఐదు జిల్లాలకు గ్రావిటీ ద్వారా తాగు, సాగు నీటికోసం గోదావరి జలాలను అందించనున్నారు. ఈ రిజర్వాయర్‌కు అనుసంధానంగా రామాయం పేట, గజ్వేల్, ఉప్పరపల్లి, కిష్టాపూర్, తుర్కపల్లి, జగదేవ్‌పూర్, తుర్కపల్లి(ఎం), శంకరంపేట, సంగారెడ్డి ప్రధాన కాల్వలు ఉన్నాయి.

వాస్తవానికి కొండపోచమ్మ రిజర్వాయర్‌కు మల్లన్న సాగర్ ద్వారా నీరు చేరాల్సి ఉంది. ప్రాజెక్టు డిజైన్‌లో భాగంగా రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుంచి కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్‌కు నీటిని పంపింగ్ చేసి, అక్కడినుంచి కొండపోచమ్మ సాగర్‌లోకి నీటిని విడుదల చేయాల్సి ఉంటుంది. మల్లన్న సాగర్‌లో నీటి మట్టం పెరిగిన తరువాత అక్కడి నుంచి 21 కిలో మీటర్ల గ్రావిటీ కెనాల్స్ ద్వారా నీటిని మళ్లించాలి. కానీ ప్రస్తుతం భూసేకరణ సమస్యలు, భూ నిర్వాసితుల డిమాండ్లు, కోర్టు కేసుల నేపథ్యంలో మల్లన్న సాగర్ రిజర్వాయర్ పనులు అనంవూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో నీటిని తరలించేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. రంగనాయక సాగర్ నుంచి డైవర్షన్ కాల్వల ద్వారా గజ్వేల్ మండలం అక్కారం, మర్కుక్‌లోని పంప్‌హౌజ్‌లకు తరలించారు. 27 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఆరు మోటార్ల ద్వారా 52 మీటర్ల ఎత్తులోని శ్రీగిరిపల్లికి నీరు చేరింది. అక్కడి నుంచి మర్కుక్ సర్జ్‌పూల్‌కు చేరాయి. అక్కడి పంప్‌హౌజ్‌లో 34 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఆరు మోటార్లు ద్వారా కొండపోచమ్మ సాగర్‌కు నీరు చేరింది.

కాళేశ్వరం దగ్గరలోని మేడిగడ్డ నుంచి 250 కిలోమీటర్లు ప్రయాణించి కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లోకి పరుగులు తీస్తున్న గోదావరి జలాలు హైదరాబాద్ జంటనగరాలకూ తరలిరానున్నాయి. ఆ దిశగా హైదరాబాద్ వాటర్ బోర్డు కసరత్తు చేస్తోంది. రెండున్నర దశాబ్దాల క్రితం వరకు హైదరాబాద్ అవసరాలను హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్ జంటజలాశయాలు తీర్చాయి. ఆ తర్వాత మంజీరా నీరు హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల దాహార్తిని తీర్చింది. తర్వాత దశలవారీగా కృష్ణా జలాలు, తెలంగాణ ఏర్పాటు తర్వాత గోదావరి నీళ్లు సరఫరా అవుతున్నాయి. అయితే.. కృష్ణా, గోదావరి నీటి కోసం వేల మెగావాట్ల విద్యుత్తును ఉపయోగించి, పంపింగ్ చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు కొండపోచమ్మ రిజర్వాయర్ అందుబాటులోకి రావడంతో.. ఎలాంటి పంపింగ్ అవసరం లేకుండానే గ్రావిటీ ద్వారా నీటిని తరలించే అవకాశాలున్నాయి. కేశవాపూర్ రిజర్వాయర్ పనులకు భూసేకరణ సవాల్‌గా మారింది. ఆ రిజర్వాయర్ పూర్తికాకున్నా, కొండపోచమ్మ రిజర్వాయర్‌కు 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న బొమ్మరాసిపేట వద్ద నీటిని శుద్ధిచేసి, నగరానికి తరలించేందుకు ప్రణాళికలు రూపొందించారు. బొమ్మరాసిపేట నుంచి శామీర్‌పేట మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు పైపులైన్లను ఏర్పాటు చేసి, అక్కడ మెయిన్ పైపులైన్‌కు కలుపుతారు.



ఐదు జిల్లాల పరిధిలోని గజ్వేల్, నర్సాపూర్, మెదక్, సంగారెడ్డి, దుబ్బాక, భువనగిరి, పటాన్‌చెరు, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో ఉన్న 26 మండలాల్లోని గ్రామాలకు ఎనిమిది ప్రధాన కాల్వల ద్వారా గోదావరి జలాలను ఈ ప్రాజెక్టు ద్వారా మళ్లించనున్నారు. అంతేకాకుండా నీటిని పంపింగ్ చేసేలా ఈ రిజర్వాయర్‌కు మూడు పాయింట్ల వద్ద పంప్‌హౌజ్‌లను ఏర్పాటు చేసి స్లూయిస్ గేట్లు అమర్చారు. సంగారెడ్డి కెనాల్ నుంచి సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు నీటిని పంపిస్తారు. జగదేవ్‌పూర్ కెనాల్ నుంచి యాదాద్రి జిల్లాకు నీటిని అందిస్తారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట వద్ద నిర్మిస్తున్న కేశవపూర్ రిజర్వాయర్ ద్వారా జంటనగరాలకు తాగునీరు అందిస్తారు.

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉంది. ఆ ఫామ్‌హౌజ్‌కు 5 కిలోమీటర్ల దూరంలోనే కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ ఉంది. దీంతో, శరవేగంగా సకల హంగులతో రిజర్వాయర్ నిర్మించేలా కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పుడు ఆ కలను సాకారం చేసుకున్నారు. అంతేకాదు.. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు కూడా రచించినట్లు తెలుస్తోంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



ఏడాది పాలనలో ఎన్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఒక మైలు రాయిని దాటింది. ఐదేళ్ల పదవీ కాలంలో తొలి ఏడాది పూర్తి చేసుకుంది. ఐదేళ్లలో ఒక సంవత్సరం అంటే పెద్ద కాలం ఏమీ కాదు, ఇంకా నాలుగేళ్లు మిగిలే ఉన్నాయి. కానీ, రాజకీయ విశ్లేషకులు మాత్రం ప్రభుత్వం పని తీరును 'పట్టి' చూసేందుకు ఈ ఒక్క మెతుకు సరిపోతుందని అంటున్నారు. అయితే, స్పష్టమైన ప్రజాభిప్రాయం ఏర్పడేందుకు మరికొంత కాలం పడుతుంది. సహజంగా రెండేళ్లు ముగిసి మూడులోకి ప్రవేశించిన తర్వాతగానీ ప్రజలు అధికార పార్టీకి మరో అవకాశం ఇస్తారా? లేదా? అనేది స్పష్టం కాదనే అభిప్రాయం కూడా లేకపోలేదు.

కానీ, ముఖ్యమంత్రి, అధికార పార్టీ నాయకులు మాత్రం అధికారం ఇక తమకే శాశ్వతం అనే భ్రమల్లో ఉన్నట్లున్నారు. ఏడాది పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి వరసగా ఐదు రోజుల పాటు, తమ ప్రభుత్వం సాధించిన ఘన విజయాలను ఏకరవు పెట్టారు. 'నభూతో నభవిష్యతి' అన్న చిత్రాన్ని చూపించారు. పేజీలకు పేజీలు ప్రకటనలు ఇచ్చారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో 90 శాతం అమలు చేశామని చెప్పుకొచ్చారు. మిగిలిన 10 శాతాన్ని త్వరలోనే అమలు చేస్తామని చెప్పారు. అలాగే ఇవ్వని హామీలూ అమలు చేశామని చెప్పారు. మొత్తానికి ముఖ్యమంత్రి తమ ఏడాది పాలన పట్ల పూర్తిసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన సంతృప్తిని వ్యక్తం చేయడమే కాదు, జనమంతా సంతృప్తితో ఉన్నారనే భ్రమల్లో ఉన్నారో ఏమో గానీ, ఆత్మసాక్షిగా ప్రభుత్వ పనితీరును మీకు మీరే బేరీజు వేసుకోండని మ్యానిఫెస్టోను ప్రజల ముందుంచారు. ఇంటింటికీ వెళ్లి మ్యానిఫెస్టోలో టిక్కులు పెట్టించే పనిని, 'సేవకుల'కు అప్పగించారు.

మరోవైపు రాష్ట్ర విభజన అనంతరం తొలి ఐదేళ్లు 'అనుభవం' ట్యాగ్‌లైన్‌గా రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు జగన్ ఏడాది పాలనపై సహజంగానే పెదవి విరిచారు. ఏడాది పాలనలోని వైఫల్యాలను మాత్రమే ఎత్తి చూపుతూ విమర్శలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అప్పటి ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఇతర నాయకులు జగన్ ఒక్క సంవత్సరంలోనే, తమ ఐదేళ్ల కష్టాన్ని, కలలను చిన్నాభిన్నం చేశారని ఆరోపించారు. కష్టపడి సాధించిన అద్భుత ప్రగతిని జగన్ సర్వనాశనం చేశారని చాలా బాధపడి పోయారు. సమయానికి కలిసొచ్చిన మహానాడు వేదికగా చంద్రబాబు, లోకేష్ సహా చిన్నాపెద్దా నాయకులు మూడు రోజులపాటు విమర్శలు గుప్పించారు. ఏడాది క్రితం ప్రజలు తమను ఎందుకు తిరస్కరించారో తెలుసుకునే ప్రయత్నం వదిలేసి జగన్ నామ జపంతో క్రతువు కానిచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యంగా ఘాటుగా, నాటుగా విమర్శలు చేశారు.

ఇలా ఇటు ఏడాది పాలన సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి, మంత్రులు, అధికార పార్టీ నాయకులు; మహానాడు సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ, 'ఆత్మ స్తుతి, పరనింద'తో సత్యాన్ని ఎంచక్కా పక్కకు నెట్టేశారు. అయితే, ప్రాంతీయ పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చిమ్ముకుంటూ రాష్ట్ర అభివృద్ధి, ప్రయోజనాలను పక్కకు పెడుతున్నా రని కొంచెం ఆలస్యంగానే అయినా ప్రజలు గ్రహిస్తున్నారు. ప్రాంతీయ పార్టీల అనర్థాలను గుర్తిస్తున్నారు. తెలుగుదేశం, వైసీపీ దొందూ దొందే అన్న నిర్ణయానికి వస్తున్నారు.

అదలా ఉంటే, జగన్ ప్రభుత్వం ఏడాది పాలనలో మెరుపులు, మరకలు రెండూ ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అలాగే, చంద్రబాబు పాలనకు కొనసాగింపుగానే జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సాగుతోందని రాజకీయ విశ్లేషకులు, మేధావులు, ఆర్థిక రంగ నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఆర్థిక క్రమశిక్షణ విషయంలో జగన్ మాజీ సీఎం చంద్రబాబు అడుగు జాడల్లోనే నడుస్తున్నారు. ఆయన అప్పుల ఊబిలో వదిలి వెళ్లిన ఆర్థిక వ్యవస్థపై, గత ఎన్నికలలో అందలం ఎక్కించిన నవరత్నాల భారం మోపి ఇంకా అధఃపాతాళానికి చేర్చేందుకు జగన్ శక్తివంచన లేకుండా శ్రమిస్తున్నారు. సంక్షేమానికి, జనాకర్షక పథకాలకు మధ్య తేడా లేకుండా ఓట్లు రాల్చే పథకాలకు కోట్లు కుమ్మరిస్తున్నారు.

నిజమే, పేద ప్రజలను అన్ని విధాల ఆదుకోవలసిన బాధ్యతా, అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నాయి. అది ఎవరూ కాదనరు. కానీ, అభివృద్ధి, సంక్షేమం మధ్య సమతుల్యత చాలా అవసరమన్న ప్రాథమిక సూత్రాన్ని విస్మరించి, కేవలం సంక్షేమమే జెండా, అజెండాగా అదే పరమార్థంగా నవరత్న పథకాలకు పెద్దఎత్తున ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారు. ఇందుకోసం, చంద్రన్న బాటలో జగనన్న అందిన కాడికి అప్పులు చేస్తున్నారు. కాదంటే, ఆస్తుల అమ్మకాలకు సిద్ధమైపోతున్నారు.

నిజానికి కరోనా కారణంగా ప్రపంచమే ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్ పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉందని ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయి. అయినా జగన్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ అవసరాన్ని గుర్తించకపోవడం ఆందోళన కలిగిస్తోందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఐవైఆర్ కృష్ణారావు వంటి పరిపాలనా అనుభవం






రాజనాల బాలకృష్ణ

ఉన్నవారు కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పట్ల ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అప్పులు తెచ్చి అనుత్పాదక రంగాల్లో ఖర్చు చేయడం వలన అప్పు పెరుగుతుందే గానీ, పేదరికం తొలగిపోదు. అలాగే, దేవుని ఆస్తులు సహా అమ్మకానికి సిద్ధమైపోవడం రాష్ట్ర భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తోందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

రాష్ట్ర విభజన ప్రక్రియలో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లు ఆస్తులతోపాటు అప్పులు కూడా పంచుకున్నాయి. అందులో రాష్ట్ర వాటాగా వచ్చిన అప్పు రూ. 1.37 లక్షల కోట్లు. ఆ తర్వాత చంద్రబాబు నాయుడు ఐదేళ్ల పాలనలో ఓ రెండున్నర లక్షల కోట్ల వరకు అప్పు చేశారు. ఇందుకు అదనంగా చంద్రబాబు రూ. 40 నుంచి రూ. 50 వేల కోట్ల వరకు పెండింగ్ బిల్లుల రూపంలో అప్పు భారాన్ని జగన్ ప్రభుత్వానికి అప్పగించారు. వెరసి తలకు మోపెడు రుణభారాన్ని నెత్తిన పెట్టుకుని జగన్మోహన్‌రెడ్డి గతేడాది మే 31న ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

నిజానికి చంద్రబాబు హయాంలోనే ఆర్థిక వ్యవస్థ

మరకలు



పూర్తిగా గాడి తప్పింది. అప్పు చేస్తేనే గాని పూట గడవని పరిస్థితిలోకి జారుకుంది. ఓడీల మీదనే రోజులు, వారాలు వెళ్లదీసిన సందర్భాలు ఉన్నాయి. చంద్రబాబు చేసిన అప్పుకు జగన్ ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20,000 కోట్ల వడ్డీ కడుతోందని ముఖ్యమంత్రి మొదలు అనేక మంది అధికార పార్టీ నాయకులు చాలా సందర్భాలలో చెప్పారు. అలాగే, ఎంతెంత బకాయిలు తీర్చింది అసెంబ్లీలోనే ఆర్థికమంత్రి బుగ్గన సవివరంగా ప్రకటించారు. అంటే, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో ప్రభుత్వానికి తెలుసు. అయినా ఎక్కడా తొణకకుండా బెణకకుండా అప్పులు, ఆస్తుల అమ్మకాల బాటలో ముదుకుసాగుతున్నారు. కొత్త కొత్త తాయిలాలతో ఓటు బ్యాంకును పదిలపరచుకునే ప్రయత్నం చేస్తున్నారు.


ఇలా ఓ వంక ప్రకటిత అజెండాతో ముందు గొయ్యిందో, గుట్టుందో చూసుకోకుండా దూసుకు పోతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, మరోవంక ఎక్కడా చెప్పని, ఎవరికీ హామీ ఇవ్వని 'రహస్య ఎజెండా'ను అమలు చేస్తున్నారు. ఎంతోకాలంగా క్రైస్తవ సంస్థలు చట్ట విరుద్ధంగా సాగిస్తున్న క్రైస్తవ మత ప్రచారానికి ముఖ్యమంత్రి రాజముద్ర వేశారు. ఇటీవల అధికార పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, రఘురామ కృష్ణంరాజు, నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో చాలా స్పష్టంగా రాష్ట్రంలో చాలా పెద్ద ఎత్తున మత మార్పిడులు జరుగుతున్నాయని, క్రిస్టియన్ మిషనరీలు ప్రజలను పెద్దఎత్తున ప్రలోభాలకు గురిచేస్తున్నాయని, డబ్బు వెదజల్లుతున్నాయని చెప్పుకొచ్చారు. సరే, ఆయన మత మార్పిడులను ప్రభుత్వం ప్రోత్సహించడం లేదని అన్నారనుకోండి, అది వేరే విషయం. కానీ, చట్టవిరుద్ధంగా జరుగుతున్న మత మార్పిడులను నిరోధించడంలో ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు? అన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పలేక పోయారు.

నిజానికి, క్రైస్తవ మత ప్రచారానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్ద పీట వేస్తున్నారు. ఇందులో దాపరికం లేదు. ఇది జగమెరిగిన సత్యం. ప్రభుత్వ ప్రకటన సాక్షిగా సత్యం. ఇటీవల ప్రభుత్వం గోప్యంగా విడుదల చేసిన ప్రకటన ప్రకారమే రాష్ట్రంలో ప్రతి 24 మంది క్రైస్తవులకు ఒక పాస్టర్ ఉన్నారు. ఆ పాస్టర్లందరికీ ప్రభుత్వం నెలకు రూ. 5000 వంతున పంచుతున్నారు. మత ప్రచారకులకు ప్రభుత్వ ఖజానా నుంచి నెల నెలా వితరణ చేయడం ఏమిటో, ఎందుకో ఎవరికీ తెలియదు. ఇదొక్కటనే కాదు, టీటీడీ భూముల విక్రయం, కాసుల కోసం స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని రాష్ట్రమంతటా విక్రయించడం.. ఒకటని కాదు, అనేక విధాలుగా జగన్ ప్రభుత్వం మత వివక్షను చూపుతోంది. హిందూ వ్యతిరేక అజెండాతో ముందుకుపోతోంది.

మరోవైపు రాజకీయంగా అలోచించి తీసుకుంటున్న తొందరపాటు నిర్ణయాలు వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణయాలు రాజ్యంగా విరుద్ధంగా ఉండడంతో కోర్టు చిక్కులు ఎదురవుతున్నాయి. 60కి పైగా ప్రభుత్వ నిర్ణయాలు వివిధ కేసుల రూపంలో కోర్టు విచారణలో ఉన్నాయంటే ప్రభుత్వం ఎంత అనాలోచితంగా నిర్ణయాలు తీసుకుంటుందో వేరే చెప్పనక్కరలేదు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకున్న రోజునే, స్థానిక సంస్థల ఎన్నికల విషయంగా తలెత్తిన వివాదం కారణంగా ప్రభుత్వం ఆర్డినెన్సు ద్వారా చట్టాన్ని సవరించి మరీ, రాష్ట్ర ఎన్నికల అధికారి నిమ్మగడ్డ ప్రసాద్‌ను తొలిగిస్తూ తీసుకున్న నిర్ణయం చెల్లదని రాష్ట్ర హైకోర్టు తీర్పునిచ్చింది. కరోనా కారణంగా ఏడాది సంబరాలకు దూరమైన జగన్ ప్రభుత్వానికి, పార్టీకి కూడా కోర్టు తీర్పు అశనిపాతమే. ఇప్పుడు ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. ఒక విధంగా ఇది రాజ్యాంగ సంక్షోభానికి దారి తీసినా ఆశ్చర్యపోనవసరం లేదు. అంతేకాదు, ప్రభుత్వం, ముఖ్యంగా సీఎం జగన్ తీసుకుంటున్న తొందరపాటు నిర్ణయాల వలన ఇప్పటికే వేర్వేరు కేసుల్లో రాష్ట్ర డీజీపీ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కోర్టు మెట్లు ఎక్కవలసి వచ్చింది. కాబట్టి జగన్మోహన్‌రెడ్డి సంవత్సర పాలన జవాబు చిక్కని ప్రశ్నగానే మిగిలింది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

ప్రత్యేక పోటీలో బహుమతి పొందిన కార్టూన్





చాణక్యుని బృందం సంవత్సర కాలంగా నివసిస్తున్న ఆ ప్రదేశానికి చుట్టూ ఉన్న అడవి దట్టమయినది. ఆ అడవుల్లో దూరదూరంగా నివసించే ఆటవికులు ఒకరి కొకరు సందేశం పంపుకోవాలంటే ఈ డప్పుల భాష ఒకటే మార్గం. ఇప్పుడు మోగుతున్న డప్పుల శబ్దం ఎప్పుడూ వినిపించే శబ్దంలా లేదు. ఏదో తేడా ఉంది.

ఆ శబ్దాలు విని, "జనసభని పిలుస్తున్నారు!" అన్నాడు రాజనీతి బోధించే ఇందుశర్మ.

"అంటే?" ఆసక్తిగా అడిగాడు చంద్రగుప్తుడు.

"ఇక్కడి అడవుల్లో వేరు వేరు తెగలు ఉన్నాయి. ప్రతి తెగకీ ఒక పెద్ద ఉంటాడు. అతనే తగవులు తీరుస్తూ ఉంటాడు. ఒకొకసారి రెండు తెగల మధ్య తగవు వస్తుంది. అప్పుడు ఇరువైపుల పెద్దలు కూర్చుని వివాదాన్ని పరిష్కరిస్తారు. ఒకొకసారి తీర్పు చెప్పే పెద్దకే తికమక పెట్టే తగవులూ వస్తుంటాయి. అలానే కొన్ని సమస్యలకు సమాధానమే లేదేమోనని పిస్తూ ఉంటుంది. అలాంటి వివాదాలన్నిటినీ కలిపి, ఆరునెలలకు ఒకసారి పిలిచే జనసభ ఎదుట ఉంచుతారు. అందులో ఆ తగవులకు సమాధానం దొరుకుతుందేమో చూస్తారు. అలా ఏర్పాటు చేసిన జనసభలో దాదాపు అన్ని తెగలు పాల్గొంటాయి. గ్రామపెద్దలే కాదు, ఎవరయినా తమకు తోచిన తీర్పు చెప్పవచ్చు. కాకపోతే ఒకటే నిబంధన. ఆ తీర్పు అందరికీ నచ్చే విధంగా ఉండాలి" అంటూ జనసభ గురించి వివరించాడు ఇందుశర్మ.



పుట్టగంటి గోపీకృష్ణ

ఆ విశేషాలు తెలుసుకున్న కైలాసచంద్రుడు, "అయితే, మనం కూడా వెళ్దామా?" అన్నాడు.

"తప్పనిసరిగా వెళ్దాం. మీరు భవిష్యత్తులో రాజ్యాన్ని ఏలాల్సినవారు. మీ ముందుకు న్యాయ నిర్ణయం కోసం ఎన్నో తగవులు వస్తాయి. ఈ అనుభవం అప్పుడు తప్పక పనికొస్తుంది" అన్నాడు ఇందుశర్మ.

"అయితే, వెంటనే వెళ్దాం పదండి!" అన్నాడు కైలాసచంద్రుడు.

అందరూ జనసభ జరుగుతున్న ప్రదేశానికి బయలుదేరారు.

"ఈ ఆటవికులకు చదువే ఉండదు కదా. ఇక న్యాయశాస్త్రం ఏం తెలుస్తుంది? ఏ న్యాయశాస్త్రం ప్రకారం తీర్పులు ఇస్తారు? తీర్పులివ్వటం ఎక్కడ నేర్చుకుంటారు?" అడిగాడు కైలాసచంద్రుడు.

ఆ మాటకు గురువు సమాధానం చెప్పేముందే చంద్రగుప్తుడు కల్పించుకుని, "ఇద్దరి మధ్య తగవు తీర్చటానికి కావలసింది న్యాయశాస్త్ర జ్ఞానం కాదు. ఇంగితజ్ఞానం" అన్నాడు.

"అదెలా?" అన్నాడు కైలాసచంద్రుడు.

అతని ప్రశ్నకు రాజనీతిశాస్త్రం బోధించే ఇందు శర్మ వివరణ ఇచ్చాడు. "ఇద్దరి మధ్య తగవు వచ్చిందంటే ముందుగా అందుకు ఎలాంటి కారణం దోహదం చేసిందో కనుక్కోవాలి. అతివ, అర్థం, అహం...ఏ తగవుకయినా ఈ మూడే కారణాలు. ఒకసారి కారణం అవగతం అయిందంటే తీర్పు చెప్పటం అన్నది ఇంగితజ్ఞానంతో కూడుకున్న వ్యవహారమే కదా!" అన్నాడు.



"ఎవరికి తోచిన తీర్పులు వారిచ్చేటట్లయితే, ఈ నీతిశాస్త్రం, రాజనీతిశాస్త్రం నేర్చుకోవటం ఎందుకు?" అక్కసుగా అన్నాడు కైలాస చంద్రుడు.

రవికాంతుడు తను చెప్పే అర్థ శాస్త్ర సూత్రాలలో ఇది లేకున్నా చెప్పాడు. "ఏ శాస్త్రమూ, ఏ చట్టమూ శాశ్వతం కాదు. ఈ రోజు సరి అనుకున్నది, రేపు తప్పు కావచ్చు. మారుతున్న కాల, మాన పరిస్థితులకు అనుగుణంగా కట్టుబాట్లు మారుతుంటాయి. వాటితో పాటు చట్టం కూడా మారాలి. అదే సమయంలో, మారుతున్న చట్టం ధర్మానికీ, న్యాయానికీ అనుగుణంగా ఉందా, లేదా అన్నది చూసుకోవలసిన బాధ్యత రాజుదే. అందుకే రాజుకు శాస్త్రజ్ఞానంతో పాటు ధర్మాధర్మాల విచక్షణ కూడా అవసరం. అన్నిటికి మించి రాజు గమనించుకోవలసింది మరొకటి ఉంది. తను చేస్తోంది సరయినదే అయినా, తన తీర్పు ధర్మబద్ధమే అయినా, అది నలుగురికి ఆమోద యోగ్యం కావడం కూడా ప్రధానమే. అప్పుడే అతను విజయం సాధించినట్లు."

మాటల మధ్య వారు ఆ ప్రదేశానికి చేరు కున్నారు.

చుట్టూ ఉన్న గూడేల నుండి, జనపదాల నుండి వచ్చి చేరిన జనంతో అంతా సందడిగా ఉంది. ఒక పక్క ఆటపాటలు జరుగుతున్నాయి. మరో పక్క గుంపుగా గుమి కూడి నృత్యం చేస్తున్నారు. అడవుల్లో పట్టుకున్న ఏనుగులను, గుర్రాలను ఒక చోట చేర్చి అమ్మకానికి పెట్టారు. ఆ రోజుల్లో ప్రతి ఊరికి ఒక ఆలయం ఉండేది. ఆలయానికో ఏనుగు ఉండేది. వాటిని ఈ సంతల్లోనే కొనుగోలు చేస్తారు. ఇక గుర్రాలనయితే ప్రయాణాలు చేసే ప్రతివారూ కొనక తప్పదు. వాటిని


కొనటానికి వచ్చిన వ్యాపారులు రకరకాలుగా బేరాలు చేస్తున్నారు. వాటి వేటి మీద ఆసక్తి లేని ఈ బృందం సరాసరి పెద్దలు కూర్చున్న జనసభ ప్రదేశానికి వెళ్లారు.

అనేక సమస్యలు ఆ జనసభ ముందుకు వస్తున్నాయి. వాటన్నిటిని ఇరు వర్గాలకు సంతృప్తి కరంగా పరిష్కరిస్తున్నారు పెద్దలు. అక్కడ జరుగు తున్న ప్రక్రియను ఆసక్తిగా గమనిస్తున్న చంద్రగుప్తుడు, కైలాసచంద్రులకు సమయం ఎలా గడిచిపోయిందో తెలియటం లేదు.

ఇంతలో ఆ సభ ముందుకు ఒక సమస్య వచ్చింది. గత రెండు జనసభలలో కూడా ఎలాంటి పరిష్కారం దొరకని సమస్య అంటూ ప్రకటించారు.

ముందుగా సమస్య ఏమిటో వివరించాడు ఒక వ్యక్తి.

ఒక గూడెం పెద్ద వద్ద కొన్ని ఏనుగులు ఉన్నాయి. అతను చనిపోతూ తన ఏనుగులలో సగం పెద్ద కొడుకుకు చెందాలని, మిగిలిన వాటిలో మూడింట రెండువంతులు రెండవ కొడుకుకు, ఇంకా మిగిలిన వాటిలో నాలుగింట మూడు వంతులు మూడవ కొడుకుకు చెందాలని చెప్పి చనిపోయాడు. ఆ నిష్పత్తిలో పంపకం చేయటం ఎవరి వల్లా కావటం లేదు. పోయిన జనసభలో కూడా ఈ సమస్యకు ఎవరూ పరిష్కారం చూపలేకపోయారు. ఈసారయినా ఎవరో ఒకరు ముందుకు వచ్చి సమస్యకు పరిష్కారం సూచించగలిగితే, దానిని అమలు చేయవచ్చునని ప్రకటించారు.



"అందులో అంత అసాధ్యమయినదేముంది?" అన్నాడు కైలాస చంద్రుడు.

"ఏనుగులెన్ని ఉన్నాయో కనుక్కో అసలు కిటుకు అక్కడ ఉంది!" అన్నాడు చంద్రగుప్తుడు.

ఎవరూ అడగక ముందే 23 ఏనుగులని

ప్రకటించాడు సమస్యను వివరిస్తున్న వ్యక్తి.

23 అనే సంఖ్యను మరే సంఖ్య చేతా భాగించటం కుదరదు. మరి అలాంటి సంఖ్యలో ఉన్న ఏనుగులను విభజించటం ఎలా అన్నది అందరి ముందు ఉన్న సమస్య.

కొద్దిసేపు ఆలోచించిన కైలాసచంద్రుడు, "ఈ సమస్యకు పరిష్కారం నేను చెప్తాను!" అన్నాడు.

అతన్ని ముందుకు పిలిచారు.

"తండ్రి దగ్గర మొత్తం 23 ఏనుగులు ఉన్నాయి కదా. మామూలుగా అయితే దానిని సగం చేయటం కుదరదు. అందుకని, పంపకానికి ముందు అందులో ఒక ఏనుగును పక్కన పెట్టండి!" అన్నాడతను.

"అలా ఎందుకు పెట్టాలి? అప్పుడది సరయిన పంపకం ఎలా అవుతుంది?" వెంటనే వింటున్న వారిలో అభ్యంతరాలు వచ్చాయి.

"మొత్తం చెప్పేది వినండి! ఎవరికీ అన్యాయం జరగదు!" అన్నాడు కైలాస చంద్రుడు.

అందరూ మౌనం వహించారు.

"మొత్తం ఏనుగుల నుండి ఒక ఏనుగును తీసేస్తే, 22 మిగులుతాయి. అందులో సగం 11. అవి పెద్ద కొడుకుకు ఇవ్వాలి."

"మరి మిగిలిన 11 ఏనుగుల్లో మూడింట రెండు వంతులు ఎలా చేస్తావ్?" అడిగారు మరెవరో.

"ఇంతకు ముందు పక్కన పెట్టిన ఏనుగు ఉందిగా! దానిని ఈ 11 ఏనుగులకు కలపండి. అప్పుడు మొత్తం ఏనుగులు 12 అవుతాయి. వాటిలో మూడింట రెండువంతులు 8. ఆ 8 ఏనుగులను రెండవ కొడుకుకు ఇవ్వండి! ఇక మిగిలింది 4 ఏనుగులు. అందులో నాలుగింట మూడు వంతులంటే-మూడు. ఆ మూడు ఏనుగులను మూడవ కొడుకుకు ఇవ్వండి!" చెప్పాడు కైలాస చంద్రుడు.

చప్పట్లతో ఆవరణ మారు మోగింది. అయితే చప్పట్లు కొట్టని వారు కూడా కొందరు ఉన్నారు. నెమ్మదిగా వారి అనుమానాలు ముందుకు వచ్చాయి. అన్నిట్లోకి ముఖ్యమైనది ఆఖరి ఏనుగు సమస్య.

"పంపకంలో చివరికి ఒక ఏనుగు మిగిలింది. దానినేం చేస్తావ్?" అడిగారు వారు.

ఆ ప్రశ్నకు సమాధానం కైలాసచంద్రుడి వద్ద లేదు. "అందులో పెద్ద సమస్య ఏముంది? మిగిలిన ఏనుగు ఎవరో ఒక కొడుక్కి ఇస్తే సరి!"

"మా నాన్న ఇవ్వని ఆస్తి మాకెందుకు?" అన్నారు కొడుకులు ముక్త కంఠంతో.

ఇంకోక్షణం ఆలోచించాడు కైలాసచంద్రుడు. "అయితే ఆ ఏనుగును తీర్పు శిస్తు కింద గూడేనికి అప్ప చెప్పండి!" అన్నాడు.

"ఇప్పటికే ఉన్న శిస్తులు చాలు. ఇది కూడా ఒకటా? అయినా మా నాన్న ఆస్తి మాకే చెందాలి. ఒక్క ఏనుగును కూడా వదులుకోం!" అన్నారు వారు.



చంద్రగుప్తుడు మాట్లాడటం ముగించిన కొన్ని క్షణాల తరువాత కానీ అతని పంపకం ఎంత బాగుందో, వారికి అర్థం కాలేదు. ఎవరూ వంక పెట్టటానికి వీలులేని ఆ తీర్పుని అవగతం చేసుకున్న జనం చప్పట్లతో అతడిని అభినందించారు. ఎన్నాళ్లగానో మిగిలిపోయిన సమస్యను అలవోకగా తీర్చిన ఆ కుర్రాడెవరా అని అందరూ అడగటం మొదలుపెట్టారు.

"ఈ తీర్పు ఎంత మందికి నచ్చింది?" అడిగాడు జనసభ నాయకుడు గుమి కూడిన జనాన్ని.

"ఇంట్లో వాళ్లకే సంతృప్తి ఇవ్వలేని తీర్పు మాకెలా అంగీకారమవుతుంది?" అంటూ ఎవరూ ఆ తీర్పును ఒప్పుకోలేదు.

కైలాసచంద్రుడు నిరాశగా వెనక్కి వచ్చాడు.

ఈలోపు జరిగినదంతా గమనిస్తున్న చంద్రగుప్తుడికి మరో ఆలోచన వచ్చింది. "నేను చెప్పనా పరిష్కారం?" అన్నాడు.

"ఎవరయినా చెప్పవచ్చు." అన్నాడు జనసభ నాయకుడు.

"ఇంతకు ముందు మా మిత్రుడు చెప్పినట్లు 23 ఏనుగుల్లో ఒక ఏనుగును తీయటం సరికాదు. దానికి బదులు ఆ 23 ఏనుగులకు నా దగ్గర ఉన్న ఒక ఏనుగును కలుపుతాను. అప్పుడు మొత్తం ఏనుగులు 24 అవుతాయి" అంటూ చెప్పబోతున్న చంద్రగుప్తుని మాటలను మధ్యలోనే ఆపారు ఏనుగులను పంచుకోబోతున్న వాళ్లు.

"ఎవరి సొమ్మూ ఉచితంగా మాకు అవసరం లేదు" అన్నారు.

"నాకూ నా ఏనుగును ఎవరికీ ఉచితంగా ఇవ్వటం ఇష్టం ఉండదు" నవ్వుతూ చెప్పాడు చంద్ర గుప్తుడు. "కాబట్టి, పూర్తిగా చెప్పేవరకు ఓపికపట్టండి" అన్నాడు.

మళ్లీ మౌనం వహించారు.

"ఇప్పుడు మొత్తం 24 ఏనుగులు ఉన్నాయి. ఇందులో సగం 12. కాబట్టి పెద్దకొడుకుకు 12 ఏనుగులు. మిగిలిన 12 ఏనుగుల్లో మూడింట రెండు వంతులు 8. రెండవ కొడుక్కి ఆ 8 ఏనుగులు ఇవ్వాలి. ఇక మిగిలింది 4 ఏనుగులు. వాటిలో నాలుగింట మూడు వంతులంటే 3 ఏనుగులు. ఆ మూడు ఏనుగులు మూడవ కొడుక్కి!"

"ఇంతకు ముందు లానే చివరికి ఒక ఏనుగు మిగిలింది. అదేం చేస్తావ్?" ఎగతాళిగా అన్నారు కొందరు.

"అది నాది కదా. నేను తీసుకెళ్తాను!" అన్నాడు చంద్రగుప్తుడు.

అప్పుడు వారికి గుర్తు వచ్చింది చంద్రగుప్తుడు మొదట్లో ఒక ఏనుగును పంపకం చేయాల్సిన ఏనుగులకు కలిపిన విషయం. అందరు రెండు మూడు సార్లు ఆలోచించి చూసుకున్నారు. ముఖ్యంగా ఆస్తి పంచుకుంటున్న ముగ్గురు అన్నదమ్ములకు, అందులో అభ్యంతరం చెప్పాల్సింది ఏమీ కనపడలేదు.

చంద్రగుప్తుడు మాట్లాడటం ముగించిన కొన్ని క్షణాల తరువాత కానీ అతని పంపకం ఎంత బాగుందో, వారికి అర్థం కాలేదు. ఎవరూ వంక పెట్టటానికి వీలులేని ఆ తీర్పుని అవగతం చేసుకున్న జనం చప్పట్లతో అతడిని అభినందించారు.

ఎన్నాళ్లగానో మిగిలిపోయిన సమస్యను అలవోకగా తీర్చిన ఆ కుర్రాడెవరా అని అందరూ అడగటం మొదలుపెట్టారు.

వివరాలేమీ చెప్పకుండానే ఆ గురుశిష్య బృందం అక్కడనుండి తప్పుకున్నారు.

"నేను చెప్పిన తీర్పుకు, నీవు చెప్పిన తీర్పుకు తేడా ఏముంది? మిగిలిన ఏనుగు పెద్దకొడుకు తీసుకుంటే సరిపోయేది. ఇంత గొడవ చేశారు" నిష్టూరంగా అన్నాడు కైలాసచంద్రుడు.

"మనం ముందు అనుకున్నది అదే! రాజు స్థానంలో ఉన్న వ్యక్తి ఇచ్చే తీర్పు ధర్మ సమ్మతంగా ఉండటమే కాదు, ఉన్నట్లు అందరికీ అనిపించాలి. నీ తీర్పులో వారికి సమన్యాయం గోచరించలేదు. చంద్రగుప్తుని తీర్పులో అది కనిపించింది" అన్నాడు ఇందుశర్మ.

కైలాసచంద్రుడు ఏమీ మాట్లాడలేదు. కానీ అతని అంతరంగంలో సముద్ర ఘోషలు చెలరేగుతున్నాయి. తను ఏ రకంగానూ చంద్రగుప్తుడి కంటే తక్కువ కాదు. నిజం చెప్పాలంటే కొన్ని విద్యల్లో అతని కంటే ఎక్కువేనేమో కూడా. కానీ అతడికి దక్కుతున్న స్థాయిలో తనకు గౌరవం దొరకటం లేదు. అందరూ అతన్ని ఇప్పుడే రాజయినంత గౌరవంతో చూస్తుంటారు. తనను వారు చూసే చూపుల్లో ఒకింత హేళన కనిపించటం నిజమా? తన అనుమానమా?

అప్పుడప్పుడూ తన అనుమానాలు నివృత్తి కాక సరాసరి చంద్రగుప్తుడితోనే వాదనకు దిగేవాడు. "ఏ విషయంలో నువు నాకంటే గొప్ప?" అని అతన్నే అడిగేవాడు.

"అదేం లేదులే. నువ్వే గొప్ప" అంటూ మామూలుగా సమాధానం చెప్పేవాడు చంద్రగుప్తుడు.

చంద్రగుప్తుడిని రెచ్చగొట్టటానికి, "నేనే

భారతదేశానికి కాబోయే సామ్రాట్టుని. అప్పుడు నీ ఏ పదవి ఇమ్మంటావ్?" అని కూడా అడిగే వాడు

ఆ మాటలకు కూడా మౌనమే సమాధానంగా చిన్నగా నవ్వి ఊరుకునే వాడు చంద్రగుప్తుడు.

కైలాసచంద్రుడి ఆఖరి ఆశ చాణక్యుడి మీదే ఉం ఆయన రాకపోతారా, తనకు న్యాయ జరగకపోతుందా? అన్న ఆశతో అడుగు తీసి అడు వేస్తున్నాడతను.

* * *

చాణక్యుడు సమయానికి విలువ ఇస్తాడు. త సరిగ్గా సంవత్సరం తరువాత వస్తానని చె హిమవత్కూటాన్ని వదిలి సంవత్సరం పూర్తయింది

చాణక్యుడు అనేక రాజ్యాలు తిరిగాడు. అ మంది రాజులను కలిశాడు. ఒక రాజ్యం నుండి మ రాజ్యం ప్రయాణించే సమయంలో సామాన్య ప్రజ అనుభవిస్తున్న బాధల గురించి తెలుసుకున్నాడు.

అతను ఊహించినట్లే ధననందుని పాలన ప్రజలు బాధలతో వేసారి పోయారు. అనేక మం సామంతరాజులు కూడా శిస్తులు, సుంకాల భారం విసిగిపోయి ఉన్నారు. అలా అని ఎవరూ బయటప ధననందుడిని ఎదిరించే ధైర్యం చేయలేకపోతున్నార బాహ్లిక, పారశిక, కాంభోజ, శక రాజులను వ్యక్తిగతం కలిశాడు చాణక్యుడు. మరికొంత మంది దగ్గరకు త శిష్యులను పంపాడు. అందరూ అతని ప్రయత్నా కొనియాడేవారే. నందుని పాలనకు చరమగీత పాడవలసిన సమయం వచ్చిందని ఏకీభవించేవా కానీ ముందుకు వచ్చి నిలబడే ధైర్యం ఎవరిలోన లేదు. దానికి ఒక కారణం, నందుని అమేయమయి సైన్యం. మరొక కారణం– పిల్లి మెడలో ముందు గం కట్టేది ఎవరన్న మీమాంస. తమ తిరుగుబాటు గురిం ఏ మాత్రం అనుమానం వచ్చినా నల్లిని నలిపినట్ నలిపేస్తాడు ధననందుడు. అందుకే అందరూ చాటు సహాయం చేయటానికి ముందుకు వస్తున్నారు తప్ప ప్రత్యక్ష సాయానికి ధైర్యం చేయటం లేదు. కా నందుని మీద ప్రత్యక్ష పోరాటం చేయటానికి సహాయం చాలదు.

ఎన్ని పనులున్నా, తను వదిలి వెళ్లిన యువకుల ఎప్పుడూ గుర్తు చేసుకుంటూనే ఉంటాడు చాణక్యుడ అఖండ భారత నిర్మాణం జరగాలంటే ధనం, సైన్య ఇవన్నీ కావాలి. నిజమే కానీ, అంతకు మిం అవసరమయింది అందరికీ ఆమోదయోగ్యుడైన చక్రవర్తి. ఇందుశర్మ బృందం పంపుతున్న నివేదిక ద్వారా అక్కడి సంగతులు తెలుస్తూనే ఉన్నాయి. కా తను ప్రత్యక్షంగా పరీక్షించి చూడాల్సిన సమయ వచ్చింది. అందుకే చెప్పిన సమయాని హిమవత్కూటం చేరుకోవాలని ప్రయత్నిస్తూనే ఉన్నాడ

అప్పుడే అనుకోని అవాంతరం ఒకటి వ పడింది.

(సశేషం)



సేవకు చేయూత

విజయవాడకు చెందిన వి. సత్యనారాయణరాజు ఆర్ఎస్ఎస్ మొదటి తరం స్వయంసేవక్. 1949లో మొదటి నిషేధ సమయంలో బళ్లారి సెంట్రల్ జైలులో ఉన్నారు. ఆ తరువాత నలభై రోజుల సంఘ శిక్షావర్గ పూర్తి చేశారు. జాగృతిలో చిన్న ఉద్యోగంలో చేరి మేనేజరుగా పదవోన్నతిని పొందారు. అనంతరం జనసంఘ్‌లో బాధ్యత తీసుకొని కొంతకాలం పని చేశారు. స్వంతంగా ప్రింటింగ్ ప్రెస్ ప్రారంభించి స్వయంకృషితో పైకి ఎదిగారు. ఫిబ్రవరి 21న ఆయన 99వ జన్మదినం సందర్భంగా జాగృతి ప్రకాశన్ ట్రస్టుకు లక్ష రూపాయలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న 'జన సంక్షేమ సమితి–విజయవాడ'కి ఐదు లక్షల రూపాయల విరాళాన్ని సహ సర్ కార్యవాహ భాగయ్య గారికి చెక్కు రూపంలో అందజేశారు. సత్యనారాయణ దాతృత్వానికి జాగృతి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాం.

సామాన్య వ్యక్తి అసామాన్య దాతృత్వం

లక్షల కోట్ల రూపాయల ఆస్తులు ఉన్న వ్యాపారస్తులు కూడా ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ఒక లక్ష ఇవ్వడానికి వెనుకడుగు వేస్తారు. కానీ ఆపత్కాలంలో ఉన్నవారి కోసం ఏకంగా ఐదులక్షలు ఖర్చు చేసి ఒక పేదవాడు తన విశాల హృదయాన్ని ప్రపంచానికి చాటాడు. కూతురు చదువు కోసం దాచిన డబ్బును ముందు వెనుక ఆలోచించకుండా పేదల రేషన్ సరుకులకై పంచిపెట్టారు. కోటీశ్వరులు ఒక లక్ష ఇస్తే మొదటి పేపర్లో హెడ్ లైన్‌లో వేస్తారు. ఇతనిని మాత్రం ఎవరు పట్టించుకోలేదు ప్రధాని మోదీ తప్ప. ఇటీవల జరిగిన మాన్ కి బాత్‌లో స్వయంగా మోదీ వీళ్ళ గురించి ప్రస్తావించారు. తమిళనాడులోని మధురైకి చెందిన సామాన్య వ్యక్తి సి.మోహన్ క్షవరం చేసి సంపాదించిన డబ్బు ఇది..!

లప్పానాయక్ తండాలో సేవ

యాదాద్రి : ఆర్ఎస్ఎస్, సేవాభారతి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా లప్పానాయక్ తండ గ్రామంలో 90 కుటుంబాలకు చెందిన మూడువందల మందికి కషాయం, మాస్కులు అందచేశారు. కరోనా సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బూడిద మత్స్య గిరి, శివ కాసోజు, ఎక్కలదేవి శివ సాయి, గుండ్లపల్లి మాదేష్, అజ్మీరా సందీప్ తదితరులు పాల్గొన్నారు.



కోవిడ్ 19 @ 2,





దండు కృష్ణవర్మ

కొవిడ్ 19ను జనం పట్టించుకోవడం మానేశారు. కానీ ఆ వైరస్ తన ప్రభావాన్ని చూపిస్తూనే ఉన్నది. జూన్ రెండు రాత్రికి అందిన సమాచారం మేరకు భారతదేశంలో కేసుల సంఖ్య అక్షరాలా రెండు లక్షలు. ఇది ప్రమాదకర హెచ్చరిక. వైరస్ వేగం పెరిగిపోయింది. కానీ వైరస్‌ను అడ్డు పెట్టుకుని స్వార్థ రాజకీయాలు నడుస్తూనే ఉన్నాయి. కేంద్రం తన పని తాను చేయకుండా, అపఖ్యాతి పాల్జేయడానికి కుయుక్తులు సాగుతూనే ఉన్నాయి. కేసులు శరవేగంగా పెరిగిపోతున్న తరుణంలో లాక్‌డౌన్‌ను ఎత్తివేయించడానికి ఒత్తిడి తెచ్చిన వారికి కృతజ్ఞతలు చెబుతూ కరోనా సాగిపోతోంది. లాకౌడౌన్ 4.0కు తెరపడింది. గ్రీష్మానికి గుడ్‌బై చెబుతున్న శుభ తరుణంలో లాక్‌డౌన్ 5.0కు తెరలేచింది.

ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా ముఖ్య మంత్రులతో సుదీర్ఘ చర్చల అనంతరం, ఐదవ విడత లాక్‌డౌన్‌ను ప్రకటించారు. ఇది జూన్ 30వ తేదీ వరకూ అమలులో ఉంటుంది. ఇంతకాలం స్వీయ నియంత్రణకు అలవాటుపడ్డ జనాలకు సీతమ్మవారి ఉద్దీపనం నేపథ్యంలో ఆర్థిక వెసులుబాటుకు మార్గాలు సుగమం అయ్యాయి. రాత్రి కర్ఫ్యూను రాత్రి 9 గంటల నుండి వేకువ 5 గంటలకు పరిమితం చేశారు. కంటైన్మెంట్ జోన్లలో నిత్యావసర వస్తువుల పంపిణీ జరుగుతున్నది. రాష్ట్రాల మధ్య రవాణాకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ పర్మిట్, పర్మిషన్‌లు అవసరమే లేదు. అంతరాష్ట్ర సరకు రవాణాకు పచ్చజెండా ఊపారు. వైద్యశాఖ సూచనల మేరకు జిల్లా అధికారులు కంటైన్‌మెంట్ జోన్లను గుర్తిస్తారు.

లాక్‌డౌన్ 5.0 సరళీకరణలను మూడు భాగాలుగా విభజించారు. మొదటి దశలో జూన్ 8 నుండి ప్రార్థనా స్థలాలు, రెస్టారెంట్లు, ఆతిథ్య విభాగాలు ప్రారంభిస్తారు. షాపింగ్‌మాల్స్‌కు అనుమతి లభిస్తుంది. రెండవ దశలో ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు విద్యాసంస్థలు, కోచింగ్ కేంద్రాలకు గ్రీన్ సిగ్నల్ అధికారులతో చర్చించి ఇస్తారు. ఆరోగ్యశాఖ సూచనల మేరకు జూలై నెలలో నిర్ణయం తీసుకుంటారు. మూడవ దశలో అంతర్జాతీయ విమాన సర్వీస్‌లు మెట్రోరైలు, సినిమాలు, ఈత కొలనులు, జిమ్‌లు, బార్లు, ఎంటర్‌టైన్‌మెంట్ పార్కులు, ఆడిటోరియాలు, సామాజిక, రాజకీయ, క్రీడలు, సాంస్కృతిక రంగాలు, సభలకు, కూటములకు అనుమతి ఇస్తారు. విద్యాసంస్థల ప్రారంభం గురించి తల్లిదండ్రులతో ఆయా రాష్ట్రాల విద్యాశాఖాధికారులు సంప్రదింపులు జరిపి నిర్ణయం తీసుకోవాలి. వైద్యశాఖ, ఎన్‌సి ఇఆర్‌టీ మార్గదర్శకాల మేరకు వ్యవహరించాలి.

సినిమాలు చూపిస్త....

తెలంగాణాలోని సినీ పరిశ్రమ నేతలు కోవిడ్ నేపథ్యంలో షూటింగ్‌లకు అనుమతులకై పరితపి స్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో చర్చించి సినీ పరిశ్రమను ఆదుకోవాలని కోరారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డి జోక్యాన్ని అభ్యర్థించారు. ఆరోగ్యరీత్యా లక్ష్మణ రేఖలను పాటిస్తామన్నారు.

రైలు ప్రయాణం - కొవిడ్ జాగ్రత్తలు

జూన్ 1 నుండి పలు రైళ్ల సర్వీసులు అమలులోకి వచ్చాయి. ప్రయాణికులు రైలు బయలుదేరే సమయానికి 90 నిమిషాల ముందే స్టేషన్లకు రావాలి. అక్కడ ధర్మల్ టెస్ట్ ఉంటుంది. తక్కువ లగేజీతో ప్రయాణించాలి. టికెట్ తప్పనిసరి (కన్ఫర్మ్‌డ్). లోపలికి, వెలుపలికి ప్రత్యేక గేట్లు స్టేషన్‌లలో ఏర్పరచారు. మాస్క్ ధారణ తప్పనిసరి. రైలులో దుప్పట్లు, తలగడలు ఇవ్వరు. మంచినీరు, తినుబండారాలను ప్రయాణీకులే తెచ్చుకోవాలి. ఆరోగ్యసేతు యాప్ ఉండాలి. అధిక రక్తపోటు, చక్కెర, హృద్రోగులు, గర్భిణిలు, 10 సంవత్సరాలలోపు పిల్లలు, 65 సంవత్సరాలపై బడినవారు తప్పనిసరి అయితే తప్ప ప్రయాణించరాదు.

ఆరోగ్యమే మహాభాగ్యం

శుచి, శుభ్రత, స్వీయ నియంత్రణ, భౌతికదూరంకు పెద్దపీట వేస్తే కొవిడ్ దరిచేరదు. లాక్‌డౌన్ జాగ్రత్తలను శ్రద్ధగా అమలుచేయాలి. చండీగఢ్, ఢిల్లీ ప్రజలు లాక్‌డౌన్‌పట్ల అప్రమత్తంగా ఉన్నారని ముంబై విశ్వవిద్యాలయం ఎకనామిక్ స్కూల్ తెలియజేసింది. కేరళ రాష్ట్రం జనాభాలో తక్కువ కావున అమలులో రాష్ట్ర యంత్రాంగం శ్రద్ధ చూపెట్టారు. ఆ కారణాన కొవిడ్‌ను కట్టడి చేశారు. చెన్నైలోకి కోయంబేడు కూరగాయల మార్కెట్, ఢిల్లీలోని నిజాముద్దీన్ తబ్లీఘీ జమాత్ ప్రార్థనల కారణాన అధిక సంఖ్యలో జనసాంద్రత, రవాణా కారణాన కొవిడ్ వ్యాప్తి పెరిగింది.

వలస కార్మికులు- శ్రామిక్ రైళ్లు

కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పలు ప్రాంతాలలో శ్రామిక రైళ్లను ప్రవేశపెట్టడంతో బిహార్, ఉత్తరప్రదేశ్, ఒడిషా, అసోం, రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, పశ్చిమబెంగాల్ ఇలా పలు ప్రాంతాలక పోయే వలస కార్మికులకు వెసులుబాటు కల్పించారు.



ఈలోపు వారు అనుభవించిన కష్టాలు వర్ణనాతీతం.

సీతమ్మ వరాలు

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రూ. 3 లక్షల కోట్ల హామీ రహిత రుణాలు 45 లక్షల చిరు వ్యాపారులకు ఊరట కలిగించారు. ప్రత్యేక ద్రవ్య లభ్యత పథకం రూ. 30వేల కోట్లు పాక్షిక రుణ హామీ పథకం, సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి కంపెనీలకు ఉద్దీపన ఎంతో ఆసరా కల్పించారు. తయారీ, సేవల రంగాలకు ఊతమిచ్చారు. 12 నెలల పాట్లు అసలుపై మారటోరియం వ్యాపారులకు ఆపన్న హస్తం అందించినట్లయింది.

కోవిడ్‌కు సరైన వ్యాక్సిన్ సమయం వచ్చేలోపు పెరటివైద్యం పుంజుకుంటుంది. కషాయాలు, పసుపు, అల్లం, వెల్లుల్లి, శోంఠి, దాల్చిన చెక్క, వేపాకు, తిప్పతీగ, ఉసిరికాయ ఇలా వంటింటి వైద్యం వెలుగులోకి వచ్చింది. ఇది ప్రకృతి తెలియజేసిన గుణపాఠమే.

ఆత్మనిర్భర భారత్

కనిష్ఠ వ్యయంతో అత్యధిక జనానికి గరిష్ఠ ప్రయోజనం కలిగించేలా ప్రధాని మోదీ పడవేసిన పలు రంగాలకు జీవం పోశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన తర్వాత ఆత్మ నిర్భర్ భారత్ దేశ ఆర్థిక పరిస్థితిని పుంజుకునేలా చేసింది. మేడ్ ఇన్ ఇండియా స్వదేశీ నినాదం స్వావలంబనకు ఊతమిచ్చింది. ఉద్దీపన ప్యాకేజీ రూ. 20 లక్షల ప్యాకేజీ సెన్సెక్స్ భారీ లాభాలు గడించేలా చేశారు.

బామ్మమాట, బంగారు బాట

కోవిడ్‌కు సరైన వ్యాక్సిన్ సమయం వచ్చేలోపు పెరటివైద్యం పుంజుకుంటుంది. కషాయాలు, పసుపు, అల్లం, వెల్లుల్లి, శోంఠి, దాల్చిన చెక్క, వేపాకు, తిప్పతీగ, ఉసిరికాయ ఇలా వంటింటి వైద్యం వెలుగులోకి వచ్చింది. ఇది ప్రకృతి తెలియజేసిన గుణపాఠమే.

చెంచులు - ఆకుల మాస్క్‌లు

కోవిడ్ జాగ్రత్తల అవగాహనలో చెంచులు ముందే ఉన్నారు. నల్లమల అడవులలోని చెంచు పెంట గిరిజనులు, 137 చెంచు గిరిజన స్థావరాలవాసులు టేకు ఆకులను మాస్క్‌లుగా వాడుతున్నారు. కిమ్స్ హాస్పిటల్ వైద్యులు డా॥ రమణప్రసాద్ ఆకుమాస్కులు ఊపిరి తీసుకోవడానికి అవరోధం కావని నిర్ధారించారు. కొవిడ్ అప్రమత్తతో గిరిజనులు అటవీ సంపద సేకరణకు వారానికి రెండుసార్లే బైటకు వెళుతున్నారు.

వందే భారత్ మిషన్

లండన్, న్యూయార్క్, సింగపూర్, కౌలాలంపూర్, ఢాకా, దుబాయ్, యూరప్, అబూధాబీలోని భారతీయులను వారి వారి స్వస్థలాలకు తరలించడానికి భారత ప్రభుత్వం చేపట్టిన వందే భారత్ మిషన్ సఫలీకృతమైంది. కొన్ని వేల మందిని విమానాలలో రవాణా సౌకర్యం కల్పించారు.

బిల్డ్ లోకల్

స్వదేశీ, స్వాభిమానం దిశలో 'బిల్డ్ లోకల్ టు గో గ్లోబల్' చైనా గుత్తాధిపత్యానికి చెక్ పెట్టినట్లయింది. స్వదేశీ జాగరణమంచ్ స్వాభిమాన జ్యోతిని దశదిశలా వెలిగేట్టు ఉద్యమంగా చేపట్టి ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయాలి.


జై కిసాన్

కిసాన్ క్రెడిట్ ద్వారా అదనంగా రూ. 2 లక్షల కోట్లు, పిఎమ్-కిసాన్ ద్వారా మూడు విడతలుగా మొత్తంగా రూ. 6వేలు, లాక్‌డౌన్ కాల సమయంలో 9. 72 కోట్ల రైతులకు రూ. 19,454 కోట్లు. శీతల గిడ్డంగులకు ఒక లక్ష కోట్ల రూపాలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు రూ. 10వేలకోట్ల మంజూరు కారణాన అసంఘటిత రంగంలోని రెండు లక్షల సంస్థలు లబ్ధి పొందనున్నాయి.

మత్స్యకారులకు అండగా...

పి.ఎమ్ మత్స్య సంపద యోజన పథకంద్వారా రూ. 20 లక్షల కోట్ల మత్స్యకారులకు లబ్ధి చేకూరనుంది. రూ. 15 వేల కోట్లను పాడి రైతులకు కేటాయింపుల ద్వారా కరోనా కాలఘట్టంలో కేంద్రం ఆసరాగా నిలిచింది.


వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



మార్గదర్శకులు

గంటి భానుమతి

ఓ ముప్ఫై ఏళ్ల తరవాత మా ఊరు వచ్చాను. రావడానికి కారణం ఉంది. మా నాన్నగారు తను పోయే ముందు నాకొక పని అప్పజెప్పారు. ఇన్ని ఏళ్లుగా తను అపురూపంగా దాచుకున్న పుస్తకాలని మా ఊరి గ్రంథాలయానికి ఇచ్చేయమన్నారు. నాకు తీరిక లేక, సెలవు దొరకక ఊరు వెళ్లడాన్ని వాయిదా వేస్తూ వచ్చాను. కానీ ఇప్పుడు ఆ సమయం వచ్చింది.



ఊరు అంటే మరీ ఓ కుగ్రామం. సౌకర్యాలు కూడా అంతంత మాత్రమే. అందుకే ఇన్నేళ్ల తరువాత వెళ్తుంటే అది అలాగే, అంటే నేను వదిలేసినప్పుడు ఎలా ఉందో అలాగే ఉంటుందన్న నమ్మకం లేదు. మారి ఉండొచ్చు. అభివృద్ధి చెంది ఉండొచ్చు. నా మనసులో ఉన్న చిత్రం మారిపోయి ఉండొచ్చు. ఆ చిత్రం మీద దట్టంగా దుమ్ము పేరుకుని పోయి ఉండొచ్చు. ఆ దుమ్ముని సుబ్బరంగా తుడిస్తే నా పేరు ఏం కనపడదు. నా లాంటి వాళ్లు ఎందరో ఆ ఊరు వదిలి వెళ్లిపోయి ఉండొచ్చు.

ఇప్పుడు నన్నెవరూ గుర్తు పట్టకపోవచ్చు. నేను మళ్లీ వస్తానని ప్రామిస్ చెయ్యలేదు. మళ్లీ రావాలి అని కూడా అనుకోలేదు. కానీ, ఇప్పుడు వెళ్లాల్సి వస్తోంది. నాన్నగారి కోసం వెళ్తున్నాను. నాకు తెలీకుండానే మనసు పొరల్లోంచి, ఆ ఊరి అనుభవాల పొరలు ఒక్కొక్కటిగా విడిపోతున్నాయి.

దేనికోసం ఆ ఊరు వదలేసాం. మంచి జీవితం కోసం. మంచి భావి కోసం. నాగరికత తలుపులు తోసుకుని బయటికి వెళ్లాం. నాగరికత అంటే విసిరేయడమే, విడదీయడమే. నాన్నగారు ఓ నలభై ఏళ్లు ఆ ఊరి రామాలయంలో అర్చకత్వం చేసారు. దానితో పాటూ పోస్టాఫీసు పని కూడా చేసే వారు. మా ఊరికి ఉత్తరాలు రావు. వచ్చిందంటే అందరికీ భయమే. ఎలాంటి వార్తని మోసుకొచ్చిందో అని. ఏ చెడు వార్తని వినాల్సి వస్తుందో అని భయం. ఎవరైనా పోతే, ఎవరికైనా ఒంట్లో బాగా లేకపోతే, మనసును కష్టపెట్టే వార్తలుంటే అలాంటి వార్తలు చెప్పడానికి నాన్నగారు చాలా ఇబ్బంది పడేవారట. చెప్పాలి కాబట్టి చెప్పేవారట. ఒక్కొక్క సారి ఫోర్జరీ చేసేవారట.

ఓసారి ఏమైందంటే, ఒక వృద్ధురాలికి ఓ ఉత్తరం వచ్చింది. ఆమె భయపడుతూనే నాన్న గారి దగ్గరికి వచ్చింది. చదివి పెట్టమంటే చదివారట. అది వాళ్లబ్బాయి దగ్గర్నుంచి వచ్చిన ఉత్తరం. కొంచెం డబ్బు పంపమని రాసాడు. కానీ ఆమె దగ్గర డబ్బెక్కడిది, ఉండదని నాన్నకి తెలుసు. నాన్నకే కాదు ఊళ్లో అందరికీ తెలుసు. అందులో ఉన్నది చదివితే ఆ ముసలమ్మ బాధ పడుతుందని, వీలు చూసుకుని డబ్బు పంపుతాను అని చదివారు. అది అబద్ధమే. కాని ఆ మునలామెని బాధపెట్టడం ఇష్టంలేక అలా చేయాల్సి వచ్చింది. ఆ తరువాత ఇంటికి వచ్చి చాలా బాధపడ్డారు. రామచంద్ర ప్రభో నన్ను క్షమించు. నా పరిస్థితిని అర్థం చేసుకో స్వామీ అని ఆ దేవుడి ముందు కూచుండి పోయారు.

చదివి పెట్టడమే కాకుండా ఊళ్లోవాళ్లకి ఉత్తరాలు అవీ రాసి పెట్టేవారు. వాటిని గుండెని బిక్కపట్టుకుని రాస్తాను అని ఇంట్లో చెప్తూంటే మేము ఎన్నోసార్లు విన్నాం.

ఆయన రాసే వాటిల్లో ఎక్కువ కన్నీటివే. పొట్ట చేతిలో పట్టుకుని వెళ్లిన కొడుకుల కోసం,
భర్తల కోసం వాళ్ల రాక కోసం,
వాళ్లు పంపే డబ్బుకోసం
ఎదురుచూసే వాళ్ల కోసం



రాసేవారు. వాళ్లు తమ బాధనీ మంచీ చెడుని నాతో చెప్పుకుంటారు. నేను రాస్తున్నది ఉత్తరాన్ని కాదు, వాళ్ల మనసుని రాస్తున్నాను. ఒక్కొక్క సారి వాళ్ల కన్నా నేనే ఎక్కువ బాధపడుతూంటాను. అలాంటప్పుడు కొన్ని పదాలని మార్చేస్తుంటాను. ఇలాంటివి ఎన్నోసార్లు జరిగాయి. అలా జరిగినప్పుడు క్షమించమని రామణ్ణి వేడుకోవడానికి రామాలయానికి వెళ్లి పోయి కూచుంటానని అనేవారు.

ఊళ్లో వాళ్లకి నాన్నగారు ఓ దేవుడైతే, మేష్టారు రాఘవయ్య గారు మాకు దేవుడు. ఆయన రోజూ మాకు పాఠాలు చెప్తూ, మాకు తెలియనివి ఎన్నో కొత్త కొత్త విషయాలు చెప్పేవారు.

క్లాసు అంతా అయ్యాక మా అందరిని చూస్తూ ఇవాళ క్లాసు బావుందా అని అనే వారు. ఎవరైనా బాగా లేదు అంటే, 'అలాగా బాగా లేదా? అయితే నేను ఫెయిలయ్యాను. నాకు నేను సున్నా మార్కులిచ్చుకోవాలి. మిమ్మల్ని సంతోషంగా ఉంచేలాగా, ఆసక్తితో వినేలాగా చెయ్యలేకపోయాను. నిజానికి ఓ గురువు అంటే పిల్లలకి ఇష్టం కలగాలి. నేనంటే ముందు మీకు ఇష్టం కలగాలి. గౌరవం కలగాలి. కాని నేను అలా చెయ్యలేదు. ఇప్పుడు నేనే నా పద్ధతిని మార్చుకుంటాను.' అనేవారు. ఆయన మాకు ఆసక్తి కలిగించే కథలు, పాఠాలు చెప్తూండే వారు. మాకు తెలియని విషయాలు చెప్తూంటే ఆయన దేవుడిలా అనిపించేవారు.

మా అమ్మ ఓసారి ఓ చక్కటి లేసు దారాలతో అల్లిన ఓ సంచీని ఇచ్చి, మేష్టారు గారికివ్వమంది. దానిని గురుపూర్ణిమ రోజున నేను మేష్టారుకి ఇవ్వాలనుకున్నాను. గురుపూర్ణిమ నాడు లేసు సంచీని తీసుకుని బయల్దేరాను. మేష్టారు గారిల్లు మా బడి పక్కనే ఉంది. కాని మా బడి మా ఇంటికి దగ్గర్లో లేదు. కాస్త దూరంలో ఉంది. బయల్దేరాను. మా ఊరి రోడ్లు మట్టివి. అంతకుముందు కురిసిన వర్షాలకి దారులన్నీ బురద బురదగా మారాయి. కాలు తీసి కాలు వేయడం కష్టం అయిపోయింది. అలా నడుస్తూంటేనే నేను పడిపోయాను. చేతిలో ఉన్న పాకెట్ పడిపోయింది. తడిసి పోయింది. అందులో ఉన్న అల్లిన సంచీ కూడా తడిసింది. దానికి కూడా బురద అంటింది. అమ్మ కష్టపడి అల్లింది. ఇప్పుడు అది పాడైంది. ఇది మేష్టారు గారికి చెప్పి నేను బాగా ఏడ్చాను.

ఆ రోజున ఆయన ఏం అన్నారో నాకు బాగా గుర్తు.

'ఎందుకేడుస్తావు. ఏడవకు. ఈ సంచీని, నిన్ను నేను ఎప్పటికీ మర్చిపోను. ఈ సంచీని చూసినప్పుడల్లా ఈ బురద మరకలని చూస్తాను. దాన్ని చూసినప్పుడల్లా అంత దూరం నుంచి నాకివ్వడం కోసం, ఈ వర్షంలో నడిచి వచ్చిన సంగతి గుర్తుంటుంది. నీ ప్రేమ, మీ అమ్మ శ్రమ దానిలో ఉన్నాయి. అది నేనెప్పటికీ మర్చిపోను' అని అన్నారు.

ఎప్పుడైనా మేం పోట్లాడుకుంటూంటే మమ్మల్ని విడదీసి, మేం వాడిన భాష గురించి చెప్పేవారు. మీరు మాట్లాడే భాష మీ సంబంధాల రక్షణకు వాడే ఆయుధం లాంటిది. దాని పట్ల జాగరూకతతో ఉండాలి. అది మహా ఆయుధం, దానితో ఆట లాడడం ప్రమాదం. పాజిటివ్‌గా మాట్లాడాలి అని అనేవారు.

ప్రతీ రోజు ఆయన చెప్పేది ఒకటే మాట. 'మీకు ఓ లక్ష్యం ఉండాలి. ఇది చిన్నప్పటి నుంచే అలవరుచుకోవాలి. అందుకని పుస్తకాలు చదవండి. ముఖ్యంగా గొప్ప వాళ్ల జీవిత చరిత్రలు మిమ్మల్ని మంచి మనుషులుగా తీర్చిదిద్దుతాయి. మీకు స్ఫూర్తినిస్తాయి. మీకు మంచి దారి చూపడానికి ఉపయోగపడతాయి.' పుస్తకాలల్లో ఏం ఉంటుందో, ఎందుకు చదవాలో, మంచి అనేది చివరికి ఎలా గెలుస్తుందో, చెడు ఎలా ఓడిపోతుందో అని అందులో ఉంటాయని అనేవారు. రోజుకి ఒకసారి వచ్చే బస్సు డ్రైవర్‌కి లిస్ట్ రాసి ఇచ్చి పుస్తకాలు తెప్పించేవారు. ఆయనే స్వయంగా ఆ కథల్ని చదివి మాకు వినిపించే వారు.

సౌగంధిక పుష్పం కోసం గుర్రం మీద కాకులు దూరని కారడవుల్లో చీమలు దూరని చిట్టడువుల్లో వెళ్తున్న రాజకుమారుడి కథ, కొత్త రాజ్యంలోకి ప్రవేశించాక పూటకూళ్లమ్మ ఇంట్లో వార్తలు విన్న

యువరాజు రాజ కుమార్తెని ఎలా ఓడించాడో, ఎలా పెళ్లాడాడో వంటి కథలు, రాకాసి లోయ కథలు, ఉత్తర దిక్కుగా వెళ్లద్దంటే వెళ్లి దారి తప్పిన రాజ కుమారుడి కథలు, రాజకుమారిని చిలకలా మార్చేసిన బాలనాగమ్మ కథలు... ఇలాంటి ఎన్నో కథలు చెప్పి మమ్మల్ని ఓ అందమైన ఊహా లోకంలోకి, ఓ మంత్రనగరిలోకి లాగేసేవారు.

మేము మూడో క్లాసులోకి వచ్చాక మాకు పుస్తకాలు ఇచ్చి చదివించే వారు. ఈ కథలు ఎందుకు చెప్తున్నానో, మిమ్మల్ని ఎందుకు చదవమంటున్నానో తెలుసా? మంచి అనేది ఎలా ఉంటుందో, చెడు అనే దానికి ఫలితం ఎలా ఉంటుందో మీరు తెలుసుకోవడం కోసం. ఏది మంచో ఏది చెడో మీ అంతట మీరే తెలుసుకోవడం కోసం. అందుకని చదవండి. మంచిని గ్రహించండి. ఈ వయసులోనే చదవాలి. ఇప్పుడు చదివినవి అన్నీ బాగా గుర్తుంటాయి. అందుకని దాని కోసం ప్రతీ నిమిషం ఉపయోగించండి. గడచిన క్షణాలు మళ్లీ రావు. ఓ అందమైన స్కూలు జీవితాన్ని, మరిచిపోలేని జీవితాన్ని మాకు అందించారు. నిజమే, ఆ కథలని నేను ఈ రోజుకీ గుర్తు చేసుకుంటాను. అవే కథలని ఇప్పుడు మా పిల్లలకి కూడా చెప్తూంటాను.

ఆనాటి జ్ఞాపకాల పొరల్ని చీల్చుకుంటూ వర్తమానంలోకి వచ్చాను.

పుస్తకాల సంచుల్ని తీసుకుని, నేను స్కూలు కెళ్లాను. అప్పటి తాటాకుల స్కూలు కాదు. చాలా పెద్దగా తయారయింది. లైబ్రరీకి వెళ్లి చూసాను. ఫరవాలేదు. ఏవో పుస్తకాలున్నాయి. నేను వెళ్లి మా నాన్నగారి పుస్తకాలన్నీ ఇచ్చాను. మేష్టారు గారిని కలుసుకుంటే బావుంటుందని అనిపించింది. కానీ కుదరదు.

ఆయన భార్య పోయింది. పిల్లల్లేరు. ఎంతో విషాదాన్ని నింపుకున్నవాడే ఇతరులకి ఆనందాన్ని పంచి ఇవ్వగలడు చార్లీచాప్లిన్ లాగా, అన్నది నిరూపించిన మహానుభావుడు. పరమహంసలు, యోగులు, రుషులు పుట్టినది ఒంటరితనం లోంచే కదా, ఆయనో పరమశివుడు విషాద గరళాన్ని గొంతులో ఉంచుకుని ఊరివాళ్లకి జ్ఞానతాండవాన్ని చూపిస్తున్నాడని నాతో వచ్చిన మనిషి అన్నాడు.



రాఘవయ్య మేష్టారుంటారని నేననుకోను. ఎందుకంటే ఆయన వయసు ఎనభై దాటి ఉంటుంది. ఆయనకి పిల్లలు ఉన్నారో లేరో తెలీదు. వాళ్లు ఎప్పుడూ మాకు కనిపించలేదు. అందుకని ఆయన పిల్లల దగ్గరికి వెళ్లి ఉంటారని అనుకోను. ఏదో ఓ వృద్ధాశ్రమంలో ఉండి ఏదో కాలక్షేపం చేస్తూ ఉంటారు.

ఇలా ఆలోచిస్తూ స్కూలు బయటికి వచ్చాను. ఆ పక్కనే మేష్టారు గారి ఇల్లు ఉండాలి. ఉందో లేదో. ఉన్నా కూడా వేరే ఎవరో ఉండి ఉంటారు. అంతలో ఎవరో కనపడితే ఆయన్ని రాఘవయ్య గారి గురించి అడిగాను. ఎక్కడికైనా వెళ్లారా? అని.

'ఎక్కడికీ వెళ్లలేదు. రిటైరయ్యాక కూడా ఇక్కడే అదే ఇంట్లో ఉంటున్నారు. రండి నేను తీసుకెళ్తాను' అని అన్నాడు. ఇద్దరం ఇంటి వైపు వెళ్లాం.

మేష్టారు గారిల్లు అప్పుడే పాతది. ఇప్పుడు ఇంకా కూలిపోయే దశలో ఉండి ఉంటుంది అనుకుంటూ వెళ్లాను. అదే పెంకుటిల్లు. కాని బాగా పాతబడింది. దగ్గరికి వెళ్లాను. ఒక్క నిమిషం బాధపడ్డాను.

మమ్మల్ని ఎంతో ఉత్తేజితుల్ని చేసి, మంచి దిశని చూపించిన మనిషి ఈ రోజున ఇంకా ఇక్కడే ఉన్నారా. ఒక్కరు ఏం చేస్తారు పాపం. ఇక్కడ ఏం తోస్తుంది, ఒంటరిగా ఉంటే కాలం ఎలా గడుస్తుంది.

లోపల్నుంచి మేష్టారు గొంతు సన్నగా వినిపిస్తోంది. ఎవరితో మాట్లాడుతున్నారో పాపం, తనలో తనే మాట్లాడుకుంటున్నారేమో. ఒంటరిగా ఉండే వాళ్లకి ఇలాంటి అలవాటు వచ్చేస్తుందని విన్నాను. చూసాను కూడా. ఎలాంటి మనిషి, ఎంత ఉత్సాహంగా ఉండే మనిషి తనలో తనే మాట్లాడుకునే స్థితికి వచ్చారా?


ఆయన భార్య పోయింది. పిల్లల్లేరు. ఎంతో విషాదాన్ని నింపుకున్నవాడే ఇతరులకి ఆనందాన్ని పంచి ఇవ్వగలడు చార్లీచాప్లిన్ లాగా, అన్నది నిరూపించిన మహానుభావుడు. పరమహంసలు, యోగులు, రుషులు పుట్టినది ఒంటరితనం లోంచే కదా, ఆయనో పరమశివుడు విషాద గరళాన్ని గొంతులో ఉంచుకుని ఊరివాళ్లకి జ్ఞాన తాండవాన్ని చూపిస్తున్నాడని నాతో వచ్చిన మనిషి అన్నాడు.

'లోపలికి వెళ్లు. నాకు పని ఉంది' అంటూ అతను వెళ్లిపోయాడు.

తలుపు తీసి ఉండడంతో లోపల గదిలోకి మెల్లగా తొంగిచూసాను. ఆశ్చర్యం. రాఘవయ్య గారు, ఓ మడత కుర్చీలో కూచుని ఉన్నారు. ఆయన చుట్టూరా అన్ని వయసుల వాళ్లూ ఉన్నారు. పెద్దవాళ్లూ చిన్నవాళ్లూ అందరూ కూచుని ఉన్నారు. వాళ్లంతా ఏదో చెప్తున్నారు. మేష్టారు అలాగా అన్నట్టు మొహం పెట్టి వింటున్నారు.

ఆయన అన్ని వయసుల వాళ్లతో కలిసి పోయారు. వయసైపోయింది, చరమాంకంలోకి వచ్చేసాను అన్న భావం ఆయన మొహంలో కనిపించడం లేదు. ఏ టీచర్ కూడా అంత లోతుగా మనుషుల్ని ప్రేమించి ఉండడు. మేష్టారు చిన్నప్పుడు స్కూలు పుస్తకాలలోని పాఠాలు చెప్పారు. ఇప్పుడు జీవితానికి కావలసిన పాఠం నేర్పించారు. ఈ వయసులో జీవితం ఇంత గొప్పగా గడపవచ్చని తెలుసుకున్నాను. ఇది నాకు కూడా పాఠమే. నా భావి జీవితానికి కావలసిన పాఠం. ★


ప్రత్యేక పోటీలో బహుమతి పొందిన కార్టూన్



శ్రీరామ్

నాగేటి చాళ్లలో అక్షరాల నర్తనం

మేడి పట్టి పొలం దున్నుతున్న సేద్యగాడు భారతదేశానికి ప్రతీక. భారత్ ఇప్పటికీ వ్యవసాయిక దేశమే. కానీ కర్షకుడు మాత్రం ఎవరికీ పట్టనివాడిగానే మిగిలిపోతున్నాడు. మరీ ముఖ్యంగా ప్రపంచీకరణ, లేదంటే పారిశ్రామికీకరణ వంటి పరిణామాల తరువాత భారత దేశంలో కర్షకుడి పరిస్థితి జాతి తలదించుకోవలసిన తీరులోనే కనిపిస్తున్నది. వారి బలవన్మరణాలు కలచివేస్తున్నాయి. 2016-2020 (ఇంతవరకు అందిన సమాచారం మేరకు) 70 వేల నుంచి 75 వేల మంది సేద్యగాళ్లు బలవన్మరణాలకు పాల్పడ్డారని లెక్కలు చెబుతున్నాయి. 1995 తరువాత పాతిక సంవత్సరాల కాలంలో ఉసురు తీసుకున్న రైతుల సంఖ్య నాలుగు లక్షలు. ఇవన్నీ జాతీయ నేరాల నమోదు బ్యూరో ఇచ్చిన వివరాలే. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో కూడా ఈ దుర్ఘటనలు తక్కువేమీ కాదు. ఏపీలో 2014-2019 మధ్య బలవన్మరణాలకు పాల్పడిన సేద్యగాళ్ల సంఖ్య 1518. అలాగే 2018లో తెలంగాణలో నమోదైన కర్షకుల బలవన్మరణాలు 908. మహారాష్ట్రలో ఆ సంఖ్య చూస్తే గుండె తరుక్కుపోతుంది. ఈ చేదునిజాలు రాష్ట్రాలలోను, నివేదికలలోను, సర్వేలలోను పుంఖాను పుంఖాలుగా పోగుపడుతున్నాయి. వాటి నిండా రుణాలు, గిట్టుబాటు ధర, నకిలీ విత్తనాలు వంటి అంశాలదే పెద్ద పీట. అంటే అదంతా సామాజిక, ఆర్థిక చరిత్ర రచనలో భాగం. ఒక సమూహం క్షోభనూ, దుస్థితినీ చరిత్ర ఇంతవరకే చెబుతుంది. కానీ బలవన్మరణానికి గురయ్యే ముందు కర్షకుడు పడిన మానసిక సంఘర్షణనీ, తన దుస్థితికి తానే నిందించుకున్న తీరునీ, ఆధునికత సాక్షిగా భంగపడుతున్న తన ఆత్మగౌరవాన్ని చూసుకుని విచలితుడైన ఆ అంతిమ క్షణం గురించీ, ఉరితాడో పురుగుమందు డబ్బానో చేతులోకి తీసుకుంటున్నప్పుడు అతడి గుండెలో పెల్లుబికిన కల్లోలాన్నీ నమోదు చేయవలసింది ఎవరు? సృజనాత్మక రచయితలే. రైతును భారత జాతీయతకు ప్రతీకగా నిలబెట్టుకున్న మన సమాజంలో ఆ పని కనీసంగా జరిగిందా? కన్నెర్ర చేసే ప్రకృతీ, నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాల వైఖరీ జమిలి శాపాలై రైతాంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టేస్తున్న వర్తమానంలో వారి స్థితిగతులను నిజాయితీగా పట్టించుకున్న కలాలు నిజంగా ఎన్ని?



తెలుగు కథానిక
రైతు జీవితచిత్రణ (పరిశోధక గ్రంథం)

పరిశోధకుడు : డాక్టర్ పీవీ సుబ్బారావు
పుటలు : 447, **వెల :** రూ.300/-
ప్రతులకు : అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలో

ఈ ప్రశ్నకు జవాబు వెతకాలి. ఆ ప్రయత్నమే చేశారు డాక్టర్ పీవీ సుబ్బారావు, తన పరిశోధన 'తెలుగు కథానిక :రైతు జీవిత చిత్రణ'లో. ఇది యూజీసీ మేజర్ రిసెర్చ్ ప్రాజెక్టు.

ఈ పరిశోధక వ్యాసం ఆధునిక తెలుగు కథలో రైతు ఉనికికే చెబుతున్నది. 'మన ప్రాచీన తెలుగు సాహిత్యంలో రైతుల ప్రస్తావన చాలా తక్కువ' అంటారు ఈ పరిశోధనకు సంచాలకులుగా వ్యవహరించిన ఆచార్య రాచపాళెం. భారత, భాగవతాలలో కర్షకుని ప్రస్తావన ఉన్నది. అలాగే ఆముక్తమాల్యద, పాండురంగ మాహాత్మ్యం, శ్రీకాళహస్తి మాహాత్మ్యం, వసుచరిత్ర వంటి ప్రబంధాలలో కూడా ఉంది. సుమతీ శతకంలో గొప్ప పద్యమే ఉంది. ఇక ఆధునిక తెలుగు సాహిత్యంలో సీఆర్ రెడ్డి 'ముసలమ్మ మరణం', దువ్వూరి రామిరెడ్డి 'కృషీవలుడు', తుమ్మల సీతారామమూర్తి 'పరిగ పంట' వంటి ఆధునిక కావ్యాలు రైతును పలికరించినవే. ఉన్నవ 'మాలపల్లి'లో రైతు జీవితం కొంచెం లోతుగానే కనిపిస్తుంది. రంగస్థలం మీద 'మా భూమి' (వాసిరెడ్డి సుంకర'), 'వెంకన్న కావురం' (ముదిగొండ లింగమూర్తి), 'మండువా లోగిలి' (పూసల) వంటివి రైతు జీవిత ఘట్టాలను చూపించాయి. కానీ ఆధునిక కథ చాలా ప్రాచుర్యం పొందింది. అందుకే ఈ ప్రక్రియలో రైతు ఎక్కడ ఉన్నాడన్నది తెలుసుకోవాలి.

'మమకారం' (1941, త్రిపురనేని గోపీచంద్) తొలి తెలుగు రైతు కథగా విమర్శకులు చిరకాలం భావించారు. తరువాత, 'రావులయ్య కథ' (1924, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి) తొలి తెలుగు రైతు కథగా తెర మీదకు వచ్చింది. అయితే, ఈ పరిశోధకుడు ఈ వాదనలను పూర్వపక్షం చేసి ఎవరికీ' (1912, మాడపాటి హనుమంతరావు) కథను తొలి తెలుగు రైతు కథగా ఆవిష్కరించారు. ఇది పరిశోధకుని లక్షణమనిపించుకుంటుంది. ఈ వాదనతో ఏది తొలి తెలుగు రైతు కథ అన్న అంశం నిర్ధారణ కావడమే కాకుండా, ఆధునిక తెలుగు కథ ఆరంభం నుంచి రైతు ఉన్నాడన్న విషయం వెల్లడయింది. నిజానికి ఆ ముగ్గురూ కూడా మహోన్నత రచయితలు. 1902లో తొలి తెలుగు కథ వెలువడిందని విమర్శకుల అభిప్రాయం. అయితే 1910 నాటి 'దిద్దుబాటు' (గురజాడ)తో తెలుగు కథ పూర్తి ఆధునికతను సంతరించుకుందని నిర్ణయించారు. 1910-2010 మధ్య, అంటే వందేళ్ల కథా సాహిత్యంలో రైతు జాడను ఈ పరిశోధకుడు గుర్తు పట్టారు. ఈ శోధనలో 319 కథలపై పరామర్శ ఉంది. కోస్తా, రాయలసీమ, తెలంగాణలకు చెందిన కథలే ఇవన్నీ. కానీ పరిశోధకుడు తీసుకున్న కొన్ని కథలను గమనిస్తే, రైతాంగ ప్రస్తావన, సేద్యం ప్రస్తావన ఉన్నా పరిశోధనకు తీసుకున్నారని అనిపిస్తుంది. ఉదాహరణకి చాసో కుంకుడాకు కథ.

వేలూరి శివరామశాస్త్రి, కవికొండల వేంకటరావు, మాధవపెద్ది గోఖలే, అడవి బాపిరాజు, సురవరం ప్రతాపరెడ్డి, గోపీచంద్, జీవీ కృష్ణారావు, నార్ల చిరంజీవి, కొకు, రావూరి భరద్వాజ,చాసో, అమరేంద్ర, రంధి సోమరాజు, చెన్నమనేని రాజేశ్వరరావు, కాళోజీ, వట్టికోట ఆళ్వారుస్వామి, రావిశాస్త్రి, తాళ్లూరి నాగేశ్వరరావు, కారా, పోలవరపు కోటేశ్వరరావు, కల్యాణ సుందరీ

జగన్నాథ్, ఇనాక్, రెంటాల నాగేశ్వరరావు, కేశవరెడ్డి, జాతశ్రీ, కె.సభా, మధురాంతకం రాజారాం, సింగమనేని, ఐతా చంద్రయ్య, తుమ్మేటి, గంటేడ గౌర్నాయుడు, అట్టాడ అప్పల్నాయుడు, పాపినేని శివశంకర్, వి. ప్రతిమ, కె. వరలక్ష్మి, అన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి, ముదిగంటి సుజాతారెడ్డి, పెద్దింటి అశోక్ కుమార్, పూడూరి రాజిరెడ్డి, రామచంద్రమౌళి, బండి నారాయణ స్వామి, సన్నపురెడ్డి వెంకటరామరెడ్డి వంటి రచయితలు తమ తమ కథలలో రైతు జీవితాన్ని చిత్రించారు. వీరందరి కథలను పరిశోధకుడు విశ్లేషించారు. కానీ రైతుల బలవన్మరణాలు లేని కాలంలో ఎంతమంది రచయితలు రైతు జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకున్నారో, సేద్యం ఘోరమైన సంక్షోభంలో చిక్కుకుని వారి బలవన్మరణాలు లక్షలకు చేరుకున్న క్రమంలో కొంచెం తక్కువగా కథలు రావడం చిత్రమే. మంచికో చెడుకో ప్రపంచీకరణ పెనుమార్పులనే తెచ్చింది. జీవితం విస్తరించింది. రైతు కుటుంబం విస్ఫోటనం చెందింది. రైతు కొడుకు రైతు కావడానికి

ఈ పరిశోధక వ్యాసం ఆరుభాగాలుగా నిర్మితమైంది. మొదటి అధ్యాయం సేద్యం నేపథ్యం చెబుతుంది. చారిత్రక, భౌగోళిక స్వరూపాలు, స్థితిగతులు, నీటి వనరులు, సమస్యలు, రైతాంగ పోరాటాలు కూడా ఇందులోనే చర్చించారు. రెండో అధ్యాయం 1910-1956 మధ్య మూడు తెలుగు ప్రాంతాలలోను వచ్చిన కథల పరిచయం ఉంది. మూడో అధ్యాయం 1956-1990 మధ్య వచ్చిన కథలు, నాలుగో అధ్యాయంలో 1991-2010 మధ్య వచ్చిన కథలలో రైతు ఉనికి ఉంది. అంటే ప్రపంచీకరణ ప్రభావానికి గురైన రైతాంగం ఇందులో కనిపిస్తుంది.

వెనుకంజ వేస్తున్న కాలం వచ్చింది. ఇందుకు రైతులను తప్పు పట్టడం లేదు. అలాంటి పరిస్థితులను సృష్టించి పెట్టారు. ఈ వాస్తవాలను రచయితలు ఇంకాస్త లోతుగా స్వీకరించవలసి ఉందనిపిస్తుంది.

ఈ పరిశోధక వ్యాసం ఆరుభాగాలుగా నిర్మితమైంది. మొదటి అధ్యాయం సేద్యం నేపథ్యం చెబుతుంది. చారిత్రక, భౌగోళిక స్వరూపాలు, స్థితిగతులు, నీటి వనరులు, సమస్యలు, రైతాంగ పోరాటాలు కూడా ఇందులోనే చర్చించారు. రెండో అధ్యాయం 1910–1956 మధ్య మూడు తెలుగు ప్రాంతాలలోను వచ్చిన కథల పరిచయం ఉంది. మూడో అధ్యాయం 1956–1990 మధ్య వచ్చిన కథలు, నాలుగో అధ్యాయంలో 1991–2010 మధ్య వచ్చిన కథలలో రైతు ఉనికి ఉంది. అంటే ప్రపంచీకరణ ప్రభావానికి గురైన రైతాంగం ఇందులో కనిపిస్తుంది. ఐదో అధ్యాయం గ్రామీణ జీవితంలో సేద్యానికీ, మిగిలిన వృత్తులకీ ఉన్న అనుబంధం గురించి చెప్పడం బాగుంది. చివరి అధ్యాయంలో ఈ కథల శిల్పాన్ని చర్చించడం కూడా అంతే చక్కగా ఉంది. కాబట్టి పరిశోధక గ్రంథం అన్న దృష్టితో ఈ పుస్తకాన్ని చూడడం సరికాదు. డాక్టర్ సుబ్బారావుగారి ఈ పరిశోధన కర్షకుడి కన్నీటినీ, పంట చేను నవ్వునీ ఏకకాలంలో చూసిస్తుందనే అనిపిస్తుంది. ★

సేవాతత్పరత



ఏడో నంబర్ జాతీయ రహదారి మీద గడచిన రెండు మాసాల నుంచి అదే దృశ్యం. ఆ దారంట వెళ్లే బస్సులు, ట్రక్కులు, ఇతర వాహనాలు అక్కడ ఆగుతున్నాయి. మహారాష్ట్రలోని యవత్‌మల్ సమీపంలో ఇది కనిపిస్తుంది. ఇంతకీ అక్కడ పాత రేకులు, ప్లాస్టిక్ గుడ్డలతో ఏర్పాటు చేసిన చిన్న శిబిరం ఉంటుంది. కానీ అక్కడ భోజనం దొరుకుతుంది. లాక్‌డౌన్ విధించిన తరువాత ఏ ఒక్కరోజు ఆపకుండా వచ్చిన వారందరికీ భోజనం పెట్టారు. అక్కడ భోజనం చేసిన వారు అక్షరాలా ఇరవై లక్షలు. ఇంత సేవ చేస్తున్న ఆ సేవాసంపన్నుడి పేరు కార్నయిల్ సింగ్ ఖైరా. అందరూ గౌరవంగా ఖైరా బాబాజీ అంటారు.

అది చాలా మారుమూలన ఉన్న ఒక గిరిజన ప్రాంతం. మూడు వందల కిలోమీటర్ల అవతల, 150 కిలోమీటర్లు ఇవతల ఒక్క దాబా కూడా లేదు. చిన్న హోటల్ కూడా లేదు. అందుకే చాలామంది డ్రైవర్లు అక్కడ ఆగుతారు. దీనిని గురు కాలంగర్ అంటారు. ఇక్కడ అంతా ఉచితమే. గురుద్వారా బాగోద్ సాహిబ్ వర్గానికి చెందిన భోజనశాల ఇది.



మార్చి 24న లాక్‌డౌన్ అమలులోకి వచ్చిన తరువాత ఈ భోజనశాల వేలాది మందికి నిత్యం ఆహారం అందించింది. అంతవరకు డ్రైవర్లు, కొందరు పర్యాటకులు తినేవారు. లాక్‌డౌన్ తరువాత వలస కార్మికులు, గ్రామస్థులు కూడా దీని మీద ఆధారపడడం ఆరంభించారు. ఇదంతా చూస్తున్న పెద్దాయన ఖైరా బాబా వయసు ఎనభయ్ సంవత్సరాలు. 'మేం విరామం లేకుండా వండి ఎవరు వచ్చినా ఆహారం పెడుతున్నాం. ఇక్కడ మొత్తం 17 మంది సేవక్‌లు ఉన్నారు. అందులో 11 మంది వంటవారు. నిరంతరం వండుతూ ఎవరు ఎప్పుడు వచ్చినా వడ్డిస్తున్నాం' అని చెప్పారు ఖైరా. గురుద్వారాతో పాటు ఖైరా బాబా సోదరుడు ఒకరి ఆర్థిక సాయంతో ఈ అన్నదానం నిరంతరాయంగా సాగుతోంది. ఖైరా బాబా సోదరుడు గురుబక్షసింగ్ ఖైరా న్యూజెర్సీలో స్థిరపడ్డారు. ఆయన అక్కడ విరాళాలు సేకరించి ఇక్కడికి పంపుతున్నారు. చపాతీలు, అన్నం, టీ, బిస్కెట్లు కూడా ఏర్పాటు చేశారు. ఆ భోజనశాల బయట ఒక డబ్బా ఉంటుంది. భోజనం చేసిన వారు ఏమైనా ధనరూపంలో ఇవ్వదలుచుకుంటే అందులో వేయవచ్చు. అంతే. ఈ రెండు మాసాల కాలంలో ఇక్కడే కూర్చుని 15 లక్షల మంది భోజనం చేసి వెళ్లారని, మరొక ఐదు లక్షల మంది ప్యాకెట్లు కట్టించుకుని వెళ్లారని చెప్పారాయన. మనుషులతో పాటు 250 వరకు కుక్కలకు కూడా చపాతీ, బెల్లం పెడుతున్నారాయన. ఆయన పుట్టినది మీరట్‌లో. పదకొండో ఏటనే ఇల్లు విడిచారు. కారణం... మానవ సేవ చేయమని ఆయనకు ఎక్కడి నుంచో వచ్చిన పిలుపేనని ఆయన చెబుతారు. యవత్‌మల్ దగ్గర గోదావరి మీద వంతెన నిర్మాణంలో ఆయన పనిచేశారట. ★

మంచిమార్గం

ఆనందానికి అసలు రూపం

నిజానికి మన తక్షణ కార్యాచరణ అంతరంగం నుంచి బహిరంగంవైపు సాగిపోవాలి. పరిసరాలను మార్చినంత మాత్రాన ప్రపంచం మారిపోదు. ముందు వ్యక్తి మనస్తత్వం మారాలి. సరిచేసుకోవలసిన అగత్యం సమాజానికి లేదు. సర్దుకోవలసిన అవసరం వ్యక్తులకే ఉంటుంది. నిరంతరం సాటి వ్యక్తుల నుంచి, వ్యవస్థ నుంచి సానుకూలమైన అంశాలనే ఆశించడం వల్ల భంగపాటు తప్పదు. 'ఇవి ఇలానే ఉండాలి. వీళ్లు ఇలా వ్యవహరించాలి' అని ఆజ్ఞాపించే అధికారం ఎవరికీ లేదు. అన్నింటినీ ఆమోదించి, అంగీకరించడంలోనే విజ్ఞత, విశిష్టత, పరిణతి, ప్రశాంతత ఆధారపడి ఉన్నాయి. పరిమితమైన అనుభవంతో ఆలోచిస్తే ఒక వ్యక్తికి ఎదురైన సంఘటనలు కొన్నిసార్లు అసాధారణంగా, అసంబద్ధంగా తోస్తాయి. దృష్టిని కొంచెం విశాలం చేసుకుంటే ఏదీ అసాధారణం కాదని అర్థమవుతోంది. అలా అని అన్నింటినీ సమర్థించమని కాదు. నిశ్చలమైన మనసుతో వాటి నేపథ్యాన్ని అర్థం చేసుకోవాలి. మేధోపరమైన ప్రణాళికలతో పోలిస్తే హృదయపరమైన ప్రణాళికలతో శాశ్వతమైన, సానుకూలమైన శుభపరిణామాలు సంభవిస్తాయి. 'ఆ భగవంతుడి సృష్టిలో ఏదైనా సంభవించవచ్చు. దేనికీ ఉద్రేకపడకూడదు' అని యుక్త వయసులో తన తండ్రి చేసిన సూచన– జీవితపర్యంతం మార్గదర్శక సూత్రమై నిలిచిందన్నారు స్వామి వివేకానంద.



సంప్రదాయం - శాస్త్రీయత

మూడుముళ్ల బంధం మంగళప్రదం

సూత్రం అంటే దారం. మంగళప్రదమైంది కనుగ మంగళ సూత్రం. ఇది వైవాహిక జీవితం నుంచి సమస్త కీడులను తొలగిస్తుందని నమ్మకం. హిందూ వివాహ సంప్రదాయంలో మాంగల్య ధారణ ప్రధానమైంది. మాంగల్యం అంటే మంచిది, ధారణ అంటే ధరించటం అని అర్థం. పెళ్లికూతురి మెడలో పెళ్లికొడుకు ఒకటి పెళ్లికూతురి తరుపున, రెండొవది పెళ్లికొడుకు తరుపున, రెండు మంగల్యాలను కడతాడు. అంటే మాంగల్యానికి రెండు బిళ్లలు ఉంటాయి. ఈ మాంగల్యం రక్షణ, నమ్మకం, మనస్సాక్షికి ప్రతిరూపంగా, జీవితాంతం తోడు నీడగా ఉంటానని పెళ్లి కొడుకు పెళ్లి కూతురికి అందరి ముందు ప్రమాణం చేస్తున్నాడనటానికి ప్రతీక. మాంగల్యధారణ సమయంలో చదివే మంత్రానికి చాలా విశిష్టత ఉంది. "మాంగల్యం తంతునానేనా మమ జీవన హేతునా, కంఠే బద్నామి శుభగే త్వంజీవ శరదాం శతమ్". అంటే 'నా జీవితానికి కారణమైన ఈ సూత్రంతో నేనే నీ మెడలో మాంగల్యం అనే ఈ బంధాన్ని వేస్తున్నాను. నీ మెడలోని మాంగల్యంతో నీవు శత వసంతాలు జీవించాలి. నీ మాంగల్యమే నాకు రక్ష. నా జీవితం, నా జీవనగమనం ఈ మాంగల్యంపైనే ఆధారపడి ఉందని అర్థం'. ఇక మూడు ముళ్లకు దైవాంశిక పరమార్థం ఉందని పెద్దలు చెబుతుంటారు. ప్రాచీన కాలం నుండి 'మూడు' అనే అంకెకు ప్రత్యేక స్థానాన్ని ఇచ్చారు. దేవుళ్ళకు సంబంధించి: బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ముగ్గురు. సృష్టి పరంగా సృష్టి, స్థితి, లయలు మూడు అని తెలిసిందే. ఆధ్యాత్మిక పరంగా ఆధి దైవిక, ఆదిభౌతిక, ఆధ్యాత్మిక శాంతులు మూడు. యాగానికి కావలసిన అగ్నులు మూడు. తాంబూలంలో ఆకు, వక్క, సున్నం ఈ మూడూ తాంబూలంకు ముఖ్యం. యజ్ఞోపవీతంలోని పోగులు మూడు. ఒక్కో పోగులోని లోపలి పోగులు మూడు. బ్రహ్మ సూత్రంలోని ముడులు మూడు. అలాగే మంగలసూత్రపు పేటలు మూడు, ముడులు కూడా మూడు.

ఇవి కాక మరొక ముఖ్య విశేషం ప్రతీ వ్యక్తికీ స్థూల – సూక్ష్మ – కారణ అని మూడు శరీరాలుంటాయి. మాంసం, రక్తం, ఎముకలు – వీటన్నింటినీ కప్పే ఈ కనిపించేది స్థూల శరీరం. వ్యక్తిని ఆకర్షించేది ఈ శరీరమే. (ఒడ్డు, పొడుగు, రంగు మొదలైన వాని ద్వారా) శరీరానికి ఆధారభూతుడైన జీవుడు నివసించేది సూక్ష్మ శరీరం. జీవుడు అనుభవించ వలసిన సుఖ దు:ఖాలని అనుభవిస్తుంది లేనిది అని సాక్షిభూతంగా పరమాత్మ చూసే శరీరం కూడా ఇదే. పూర్వ జన్మలో చేసిన పుణ్య పాపాల బాకీని తీర్చుకోవడానికి ఈ శరీరం పుడుతుంది అది కారణ శరీరం. రోగాలూ, నొప్పులూ, బాధలూ, మానసిక శాంతీ, ఆధ్యాత్మిక చింతనా ఏది వచ్చినా అది పూర్వ జన్మ సంస్కార ఫలితమే. అది ఈ శరీరానికి కలుగుతుంది. విజ్ఞాన శాస్త్రం ప్రకారం ఆరోగ్యవంతునికి ఆరోగ్యవంతుడే పుట్టవలసి ఉన్నా, కారణ శరీరం ద్వారా అనారోగ్య వంతుడు పుట్టవచ్చు. చాలా మంది పుత్రులు తల్లిదండ్రులలాగా ఉండకపోవడానికి ప్రత్యక్షసాక్ష్యం కారణ శరీరం. ఇలా మూడు శరీరాలకు మూడు ముడులను మాంగల్యధారణ సమయంలో వరుడు పెళ్లి మంటపంలో అందరి సమక్షంలో వేస్తాడు.కనుకనే ఇది పెళ్లి ఘట్టంలో ప్రముఖమైంది విశేషమైంది. ★

అసలు నిజం

మహిళకు మేలు చేసే ఆచారం



ఆడవారు మంగళసూత్రంలో పగడాన్నీ, ముత్యాన్ని ధరిస్తారు. అవి అలంకారానికి మాత్రమే కాదు. ఆరోగ్య పరంగా మహిళలకు ఎంతో మేలు చేస్తాయి. పగడం సూర్యునికి కుజునికి, ముత్యం చంద్రునికి ప్రతీకలు. ఆ రెండు సూర్య చంద్రుల తేజాన్ని తమలో నిక్షిప్తం చేసుకొని ఉంటాయి. స్త్రీ శరీరానికి కావల్సిన ఉత్తేజాన్ని పగడం అందిస్తోంది. నాడీ మండలాన్ని చురుకుగా ఉంచుతుంది. ముత్యం అతి వేడిని తగ్గిస్తుంది. ప్రశాంతని, సహనాన్ని ప్రసాదిస్తుంది. ఇలా హిందూ సంప్రదాయంలో ఆచరించే విధానాలన్నీ శాస్త్రీయమైనవని నేడు అందరూ అంగీకరిస్తున్నారు. పాశ్చాత్యులు కూడా భారతీయ పద్ధతులను ముఖ్యంగా వివాహ వ్యవస్థలో దాగి ఉన్న అంతరార్థాలను గ్రహిస్తున్నారు. ఆచరణ దిశగా అడుగులు వేస్తున్నారు. ★



తెలుసుకుందాం

గుర్రంకొండ కోట



ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో ఉంటుంది. ఇది పర్యాటక ప్రదేశం కూడా. శత్రు దుర్భేద్యమైన ఈ కోటను గోల్కొండ సుల్తానులు నిర్మించినట్లు తెలుస్తున్నది. ఇది మహమ్మదీయ నిర్మాణ శైలిలో ఉంటుంది. భూమికి 500 అడుగుల ఎత్తున ఉన్న ఒక పెద్ద కొండ మీద దీన్ని నిర్మించారు. టిప్పుసుల్తాను ఈ కోటలో నాణేలను ముద్రించేందుకు ఒక టంకశాలను ఏర్పాటు చేశాడని చెబుతారు. కోటలోని 'రంగిన్‌మహల్' చూపరులను ఆకట్టుకుంటుంది.

కథ

సుబుద్ధి-కుబుద్ధి

ఒక గ్రామంలో ఇద్దరు వర్తకులు– సుబుద్ధి, కుబుద్ధి స్నేహంగా ఉండేవారు. సుబుద్ధికి ఆ సంవత్సరం నష్టాలు వచ్చాయి. తన స్నేహితుడు కుబుద్ధి వద్దకి వచ్చి 'నేను ఒక సంవత్సరం విదేశాలకి వెళ్లి వ్యాపారం చేసుకుందామను కుంటున్నాను. నా దగ్గరున్న ఇనుము నీ దుకాణం వెనుక పెట్టి ఉంచుకుంటావా? నేను తిరిగి వచ్చాక తీసుకుంటాను' అన్నాడు. కుబుద్ధి ఒప్పుకున్నాడు. కానీ ఆ సంవత్సరం ఇనుముకి చాలా ధర పలికింది. కుబుద్ధి తన సరుకుతో పాటు, సుబుద్ధి సరుకుని కూడా అమ్మేశాడు.

సంవత్సరం గడిచిపోయింది. సుబుద్ధి తిరిగి వచ్చాడు. 'నా సరుకు నేను తీసుకుంటాను' అని కుబుద్ధితో అన్నాడు. అప్పుడు కుబుద్ధి 'నీ ఇనుమునంతా ఎలుకలు తినేసాయి' అని చెప్పాడు. సుబుద్ధి కుబుద్ధి చేసిన మోసాన్ని గ్రహించాడు. తగిన గుణపాఠం చెప్పాలనుకున్నాడు.

వారం రోజులయ్యాక, తన కొడుకు పుట్టినరోజు వేడుకకి కుబుద్ధి కొడుకుని పంపమని కోరాడు సుబుద్ధి. సరేనని తన కొడుకుని పంపించాడు. సుబుద్ధి ఆ పిల్లాడిని ఎక్కడో దాచేసాడు.

ఆలస్యం అవుతోందని కంగారు పడుతూ తన కొడుకుని వెతుక్కుంటూ వచ్చాడు



పద్యము

ఎప్పటి కెయ్యది ప్రస్తుత
మప్పటి కా మాటలాడి యన్యుల మనముల్
నొప్పింపక తా నొప్పక
తప్పించుక తిరుగువాడె ధన్యుడు సుమతీ

భావం : ఏ సమయంలో ఆ మాట సరిపోతుందో ఆలోచించి, దానికి తగినట్లు ఇతరులను బాధపెట్టకుండా, తానూ బాధపడకుండా సమయోచిత చాతుర్యంతో మాట్లాడి విషయాలను పరిష్కరించేవాడే వివేకవంతుడు.

శ్లోకము

కర్తా కారయితా చైవ
ప్రేరకో హ్యనుమోదకః
సుకృతే దుష్కృతే చైవ
చత్వారః సమభాగినః

భావం : ఏ పుణ్యకార్యంలోనైనా, పాపకార్యంలోనైనా – చేసేవాడు, చేయించేవాడు, చేయమని ప్రోత్సహించేవాడు, ఆమోదించేవాడు – ఈ నలుగురు తలో పావుభాగం ఫలాన్ని సమంగా పంచుకుంటారు.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

వరంగల్	కర్నూలు
ఇందూర్	మహబూబ్‌నగర్
కందవోలు	నిజామాబాద్
పాలమూరు	ఓరుగల్లు

జవాబులు : వరంగల్–ఓరుగల్లు; ఇందూర్–నిజామాబాద్; కందవోలు–కర్నూలు; పాలమూరు–మహబూబ్‌నగర్.

నిర్వహణ : నయనశ్రీ

భారత స్వాతంత్ర్య సమరయోధులు

చిన్నస్వామి సుబ్రహ్మణ్య భారతి



ప్రముఖ రచయిత, కవి, పత్రికా సంపాదకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. 1882 డిసెంబరు 11న తమిళనాడులో జన్మించారు. ఆధునిక తమిళ కవిత్వానికి మార్గదర్శిగానూ, 'మహాకవి భారతి'గానూ సుప్రసిద్ధుడు. ఈయన అసంఖ్యాక రచనలు భారత స్వాతంత్రోద్యమంలో ప్రజల్లో దేశభక్తి, జాతీయత భావాలను పెంపొందించాయి. 1921 సెప్టెంబరు 11న మరణించారు.

జనరల్ నాలెడ్జ్

1. ప్రపంచంలో అత్యధికంగా ఉన్ని ఉత్పత్తి చేసే దేశం?
2. భాష ప్రాతిపదికన ఏర్పడిన మొదటి రాష్ట్రం?
3. రాజస్తాన్ రాజధాని?

జవాబులు: 1. ఆస్ట్రేలియా, 2. ఆంధ్రప్రదేశ్, 3. జైపూర్

మెదడుకు మేత

సన్నని స్తంభం..
ఎక్కలేరు, దిగలేరు.

జవాబు : ఉయ్యాల



కుబుద్ధి. 'అయ్యో! నీ పిల్లవాడిని పంపించాను. కానీ దారిలో ఒక గద్ద వాడిని ఎత్తుకుపోయింది' అన్నాడు సుబుద్ధి.

'ఇది మోసం.. అబద్ధం..' అంటూ వెంటనే రాజు వద్దకి న్యాయం కోసం వెళ్లాడు కుబుద్ధి. రాజుగారు సుబుద్ధిని పిలిపించి 'పిల్లాడిని ఎక్కడ దాచావు? ఎక్కడైనా గద్ద పిల్లాడిని ఎత్తుకెళ్తుందా?' అని నిలదీశారు. 'రాజా! కుబుద్ధి నా ఇనుముని ఎలుకలు తినేశాయంటే నేను నమ్మలేదూ? అలాగే ఇది కూడా.' అన్నాడు సుబుద్ధి.

రాజుగారు కుబుద్ధి అన్యాయం తెలుసుకుని దండించాడు. ఆ సొమ్ము కూడా తిరిగి ఇప్పించాడు. వెంటనే ఆ పిల్లాడిని తండ్రికి అప్పచెప్పాడు సుబుద్ధి. ★

మంచిమాట



ధనం కష్టపడి సంపాదిస్తే
వస్తుంది.. గౌరవం
మంచితనం వల్ల
ఏర్పడుతుంది..



వారఫలాలు

2020 జూన్ 8 నుంచి 14 వరకు



సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం :అశ్విని, భరణి, కృత్తిక1వపాదం

సమాజంలో మీ గౌరవం పెరుగుతుంది. ఆస్తి సమస్యలు తీరతాయి. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. నిరుద్యోగులకు కాస్త ఊరట లభిస్తుంది. ఇంటి నిర్మాణయత్నాలు కొంత ఫలిస్తాయి. వ్యాపారులకు గతం కంటే మెరుగ్గా ఉంటాయి. ఉద్యోగులు పనిఒత్తిడులు అధిగమిస్తారు. 9,10 తేదీల్లో ఖర్చులు. శారీరక రుగ్మతలు. ఆకస్మిక ప్రయాణాలు. నృసింహ స్తోత్రాలు పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

మొదట్లో సమస్యలు ఎదురైనా క్రమేపీ తొలగుతాయి. ఆస్తుల విషయంలో కొత్త ఒప్పందాలు చేసుకుంటారు. ఇంటి నిర్మాణ యత్నాలలో కదలికలు. దేవాలయాలు నందర్శిస్తారు. వ్యాపారులకు గతం కంటే మరింత అనుకూల పరిస్థితి ఉంటుంది. ఉద్యోగులకు బాధ్యతలు కొంత తగ్గే సూచనలు. 8.9 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

మిథునం: మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు

వీరికి పట్టింది బంగారమే అన్నట్లుగా ఉంటుంది. నిరుద్యోగులకు అనుకూల వాతావరణం. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆస్తుల విషయంలో చిక్కులు తొలగుతాయి. వ్యాపారులకు మరింత లాభసాటిగా ఉంటుంది. ఉద్యోగులు విశేష గుర్తింపు పొందుతారు. రాజకీయవర్గాల కృషి ఫలిస్తుంది. 10,11 తేదీల్లో కుటుంబసభ్యులతో విభేదాలు. మానసిక అశాంతి. లక్ష్మీస్తుతి మంచిది.

కర్కాటకం : పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఉద్యోగయత్నాలు సానుకూలం. అదనపు ఆదాయం సమకూరుతుంది. సన్నిహితుల నుంచి ధనలాభ సూచనలు. స్థిరాస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. ఇంటి నిర్మాణాల్లో ముందడుగు వేస్తారు. చేపట్టిన కార్యక్రమాలు మరింత ఉత్సాహంగా పూర్తి చేస్తారు. వ్యాపారులకు విస్తరణ కార్యక్రమాలలో కొత్త ఆశలు. ఉద్యోగులకు నిరుత్సాహం. 13,14 తేదీల్లో వృథా ఖర్చులు. కుటుంబంలో ఒత్తిడులు. దుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

సింహం :మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం

కొన్ని సమస్యలు ఎదురైనా పట్టుదలతో అధిగమిస్తారు. ఆదాయం గతం కంటే మెరుగ్గా ఉంటుంది. అనుకున్న కార్యక్రమాలు పూర్తి చేసే వరకూ విశ్రమించరు. ఇంటి నిర్మాణయత్నాలలో పురోగతి. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు గందరగోళం తొలగుతుంది. రచయితలు, కళాకారులకు కాస్త అనుకూలత ఉంటుంది. 9,10 తేదీల్లో ఆరోగ్యసమస్యలు. శ్రీకృష్ణాష్టకం పఠించండి.

కన్య: ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

అదనపు ఆదాయం సమకూరి అవసరాలు తీరతాయి. కొన్ని పనుల్లో జాప్యం జరిగినా పూర్తి చేస్తారు. నిరుద్యోగులకు ఒక ప్రకటన ఊరటనిస్తుంది. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు. వ్యాపారులు అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. పారిశ్రామిక వర్గాలు, కళాకారులు, పరిశోధకుల యత్నాలు సఫలం. 8,9 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో తగాదాలు. విష్ణుసహస్రనామ పారాయణం చేయండి.

తుల: చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

చేపట్టిన పనులు చకచకా పూర్తి. ఆదాయం కొంత పెరిగి అవసరాలు తీరతాయి. సమస్యలు పరిష్కరించుకుంటారు. వ్యాపారులకు కొత్త ఆశలు. ఉద్యోగులకు కొత్త బాధ్యతల నుంచి విముక్తి లభిస్తుంది. కళాకారులు, క్రీడాకారులు, పరిశోధకులకు ఆహ్వానాలు అందుతాయి. 9,10 తేదీల్లో వృథా ఖర్చులు. కుటుంబంలో సమస్యలు. హయగ్రీవ స్తోత్రాలు పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వపాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఒక సమాచారం ఆశ్చర్యపరుస్తుంది. శ్రమానంతరం కార్యక్రమాలు పూర్తి కాగలవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆదాయ, వ్యయాలు సమానంగా ఉంటాయి. ఆస్తుల వ్యవహారాలలో ఒప్పందాలు వాయిదా పడవచ్చు. వ్యాపారులకు సామాన్య లాభాలు. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు ఎదురుకావచ్చు. 11,12 తేదీల్లో శుభవార్తలు. వాహనసౌఖ్యం. విష్ణుధ్యానం చేయండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. దీర్ఘకాలిక రుణాలు, సమస్యల నుంచి బయట పడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. వాహనాలు, భూములు కొనుగోలు చేస్తారు. వ్యాపారులు విస్తరణ పనులు చేపడతారు. 13,14 తేదీల్లో వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో తగాదాలు. అన్నపూర్ణాష్టకం పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

శత్రువులను సైతం మాటలతో ఆకట్టుకుంటారు. అనుకున్న కార్యక్రమాలు సకాలంలో పూర్తి. సమాజంలో పలుకుబడి పెరుగుతుంది. కుటుంబంలో చికాకులు తొలగుతాయి. వాహనాలు, ఇళ్లు కొనుగోలు యత్నాలలో పురోగతి. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు పని ఒత్తిడుల నుంచి విముక్తి. 8,9 తేదీల్లో బంధువులతో తగాదాలు. శారీరక రుగ్మతలు. ఆదిత్య హృదయం పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఆదాయం గతం కంటే కాస్త పుంజుకుంటుంది. అనుకున్న పనులు స్నేహితుల సహకారంతో పూర్తిచేస్తారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు పెట్టుబడులు సకాలంలో అందుతాయి. ఉద్యోగులకు విధుల్లో అవాంతరాలు తొలగుతాయి. 11,12 తేదీల్లో దూర ప్రయాణాలు. శారీరక రుగ్మతలు. ఆంజనేయ దండకం పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

అనుకున్న కార్యక్రమాలు సమయానికి పూర్తి చేస్తారు. సమాజంలో ప్రత్యేక గౌరవం పొందుతారు. ఆశించిన రాబడి దక్కి అవసరాలు తీరతాయి. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. స్థిరాస్తి వివాదాలు పరిష్కారం. విద్యార్థుల యత్నాలు కాస్త ఫలిస్తాయి. వ్యాపారులకు లాభాలు దక్కుతాయి. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది. 12,13 తేదీల్లో శారీరక రుగ్మతలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

పదరసం – 287

అడ్డము

1. నీహారం (2)
2. నీళ్ల వంటివి మోసుకురావటానికి రెండు చివరల ఉట్లున్న వెదురుబద్ద (3)
4. ఉసురు, ప్రాణం (3)
7. చిన్నగిన్నె, మట్టి దీపం (2)
8. నోరెత్తక, మాట్లాడక (4)
10. సీసాకు వేసే కొయ్యమూత (3)
11. బకము (2)
12. విష్ణువు భార్య (2)
13. తడబడిన ఇంతి (3)
14. ఒకరి పరిపాలనతో చేరిన సంవత్సరం (2)
16. అక్క కొడుకుకు నాన్న గారు నీకేమవుతారు (2)
17. పెళ్లిలో వధూవరులు ఒకరితలపై ఒకరు పెట్టుకునేది (6)
20. ఆనందం, తృప్తి (3)
21. అరవ అరంగేట్రం 2,7 (2)
22. నమ్మదగినవాడు (6)
25. పిపీలికాలు (3)
28. రాయు, బాధించు (3)
30. మరిచిపోలేని (5)
31. తడబడిన కోరికలు (4)

నిలువు

1. వృద్ధురాలు, గంగ (4)
3. స్వాధీనం, లోకువ (2)
4. అప్పడాలు చేసే కర్ర (6)
5. పూదేనె శీర్షాసనమేసింది (3)
6. ఒక రకమైన పెద్ద పాము (4)
7. చాలాకాలం ఉండేది (2)
9. తలక్రిందులైన నిలవక (3)
10. ఖిన్నము, నిరుపేద (2)
13. దానము, పగలు (3)
14. మునికోల, ముల్లుకర్ర (2)
15. అల్లుడు మామగారింట్లోనే నివాసముండటం (3)
16. బ్రాహ్మీ చెట్లమీద ఉండే గోరోజన వర్ణంగల ఒక జాతి పెద్దచీమ (5)
18. శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి జరిపిన క్రీడ శీర్షాసనమేసింది (4)
19. చెట్టుకు పైన ఉండే తోలు (3)
23. దుష్కృతాలు (3)
24. తడబడిన కొడుకు (3)
26. రహస్యం, కీలు (2)
27. క్రిందుగా రత్నమాలిన్యం, కసవు (2)
29. ఇనుప ముక్కను వేడిచేసి శరీరానికి పెట్టుట, డాగు (2)

సమాధానాలను పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి జూన్ 22 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసినవారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

1		❁	2	3		❁	4	5
	❁	6	❁		❁	7	❁	
8			9	❁	10		❁	
	❁	11		❁		❁	12	❁
❁	13			❁	❁	14	❁	15
16		❁	❁	17	18		19	
20			❁	❁		❁	❁	21
	❁	❁	22			23	24	❁
25	26	27	❁	❁	28		❁	29
30					❁	31		

పదరసం-287

పేరు : .....

చిరునామా:.....

.....

పిన్‌కోడ్ : ..... మొబైల్ : .....

పదరసం 283 సమాధానాలు

1 శి	వ	2 రా	త్రి	❁	3 పే	4 ల	వం	❁ 5 శ
ఖ	❁	మా	❁	6 ఉ	రు	ము	❁	7 అ ట
8 రం	9 గ	నా	10 థు	దు	❁	11 కా	12 దం	ట రి
❁	13 డు	యు	న	త	❁	❁	14 డం	ద్ర ❁
15 శి	వు	డు	❁	❁	16 మ	❁	17 పె	ము ❁
ర	❁	❁	18 వే	ల్లు	ది	❁	ట్లు	❁ 19 ఉ
న్ను	❁	❁	ళ్ళ	❁	20 క	21 రి	❁	22 పీ పా
❁	23 నే	24 ఓ	మా	25 లు	❁	26 పు	రి	❁ ధ్యా
27 మా	మి	డి	కా	య	❁	వు	❁	28 దా యు
29 య	త	నం	❁	30 పా	దం	❁	31 ఱు	డా లు

విజేతలు : ఎ. నాగేంద్ర మణి, పులికంటి రాజేశ్వర్‌రావు, తిరుమల ద్వారకానాథ్, కె. అరవింద్, జి.ఆర్.కె. రెడ్డి, జి.విజయలక్ష్మి, బి. ఇందు శేఖర్ – హైదరాబాద్, ఎస్.ఎల్.ఎన్. రాజు, ఆర్.సి. వనమాల, వి.రామలింగాచారి – యాదాద్రి, బి.రామేశ్వరి– సూర్యాపేట, నాగుల రాజేందర్ గౌడ్ – నిజామాబాద్, తుప్పలి అనురాధ– ఖమ్మం, కడలి ప్రకాశరావు – విజయనగరం, పూర్ణకుమారి, ఎస్.వి. సుబ్బారావు, జి. వెంకటేష్ బాబు, ఇంకొల్లు బ్రహ్మేంద్ర స్వామి, ఎస్. పద్మావతీ దేవి– ఒంగోలు, సి.హెచ్. వి. చక్రపాణి– గుంటూరు, నేమాన సుభాష్ చంద్రబోస్ – విశాఖపట్నం, జి.వి. మురళీమోహన్, గెద్దాడ విజయశ్రీ– తూ.గో., పప్పిరెడ్డి వీరారెడ్డి– చిత్తూరు, ఉ. భాస్కరయ్య – చెన్నయ్.

బహుమతి పొందిన విజేత : ఎ. నాగేంద్రమణి - హైదరాబాద్

పదరసం సమాధానాలను పంపవలసిన చిరునామా
పదరసం, జాగృతి వారపత్రిక, కాచిగూడ, హైదరాబాద్ – 27.



తెలుగు చిత్రసీమలో ఏం జరుగుతోంది!

ఓవైపు కరోనా మహమ్మారి ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తోంది. మరోవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీలైనన్ని జాగ్రత్తలు తీసుకుంటూ దానిని అరికట్టడానికి కృషి చేస్తున్నాయి. ఇంకోవైపు నిస్సత్తువ నిండిన వ్యక్తులలో కొత్త ఉత్సాహాన్ని నింపి, కుదేలైన పరిశ్రమలను గాడిలో పెట్టడానికి ప్రభుత్వయంత్రాంగం ప్రయత్నిస్తోంది. అయితే... ఇదే సమయంలో తెలుగు చిత్రసీమ ఏం చేస్తోందో గమనిస్తే ఆశ్చర్యం కలగక మానదు. కోట్లాదిమందికి ఆదర్శంగా నిలవాల్సిన సినీ ప్రముఖులు ఆపన్నులను ఆదుకునే సంగతిని పక్కన పెట్టి తమ అహాన్ని సంతృప్తిపరచుకునే పనిలో పడిపోయారు. పరస్పర దూషణలతో, అవాకులూ చెవాకులతో ప్రజల దృష్టిలో చులకనైపోయారు.

ఎన్టీయార్ జయంతి రోజున నటుడు బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు వివాదాలకు కారణమయ్యాయి. ప్రస్తుతం చిత్రసీమలో జరుగుతున్న సంఘటనలను తాను మీడియా ద్వారానే తెలుసుకుంటున్నానని ఎన్టీయార్ ఘాట్‌లో చెప్పిన బాలకృష్ణ, ఆ తర్వాత బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌లో మీడియా వ్యక్తితో జరిపిన వ్యక్తిగత సంభాషణలో 'సీఎం కేసీఆర్‌తో జరిగిన సమావేశానికి తనని ఎవరూ పిలవలేదని, చిరంజీవి ఇంట్లో తలసాని సమావేశం కావడం కూడా భూముల గురించి మాట్లాడుకోవడానికే అన్నట్టుంద'ని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రైవేట్ సంభాషణను ప్రసారం చేయడం సబబు కాదని తెలిసికూడా ఓ ఛానెల్ దానిని సెన్సేషనల్ న్యూస్‌గా మలచడంతో చిత్రసీమలో వేడి రాజుకుంది. నిజానికి బాలకృష్ణ ఆవేశంతో చెప్పిన ఆ మాటలలో రెండు విషయాలు దాగి ఉన్నాయి. సీఎం కేసీఆర్ తనను పట్టించుకోలేదని, చిరంజీవి, నాగార్జునకు మాత్రమే ప్రాధాన్యం ఇచ్చారనే అక్కసు ఒకటి కాగా, గతంలో తమ పార్టీలోనే ఎమ్మెల్యేగా గెలిచి, ఆ పైన పార్టీ ఫిరాయించిన తలసాని శ్రీనివాస్‌యాదవ్... చిరంజీవి ఇంటికి వెళ్లి అక్కడ సినీ ప్రముఖులతో మీటింగ్ పెట్టడం ఆయనకు కంటగింపును కలిగించి ఉండొచ్చు. ఇటు సీఎంతో పాటు అటు సినీ రంగానికి చెందిన ప్రముఖులు సైతం తనను పక్కన పెట్టేశారనే భావన బాలకృష్ణకు కలిగి ఉండొచ్చు. అయితే... ఈ విమర్శలలో బాలకృష్ణ ప్రస్తావించిన రియల్ ఎస్టేట్ వ్యాపారం అనేమాట... నాగార్జునను ఉద్దేశించి చేసిందనే వారూ లేకపోలేదు. గతంలో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను కూల్చేస్తామని బుల్‌డోజర్స్‌ను పంపిన తెలంగాణ ప్రభుత్వం ఆ తర్వాత మనసు మార్చుకుని, అతనితోనే చేతులు కలిపింది. ఇప్పుడు కూడా అదే వ్యక్తితో తలసాని చనువుగా ఉండటం కూడా బాలకృష్ణకు నచ్చి ఉండకపోవచ్చు. ఎందుకంటే దీనికి కొన్ని నెలల ముందు చిరంజీవి, నాగార్జునలతో తలసాని రెండు దఫాలు ప్రత్యేకంగా సమావేశమై సినీరంగ సమస్యలను గురించి చర్చించారు.

దాసరి మరణానంతరం చిత్రసీమను ఏకత్రాటిపైకి తీసుకొచ్చి నడిపే వ్యక్తి లేడన్నది గడిచిన మూడేళ్లలో అనేకసార్లు నిరూపణ అయ్యింది. దాసరికి చిత్రసీమలోని అన్ని శాఖలపై గట్టి పట్టు ఉండేది. అవసరమైతే గట్టిగా కోపగించి లేదా ఓ మెట్టు తానే దిగి బుజ్జగించి ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదర్చడంలో దాసరి సిద్ధహస్తుడు. అయినా ఆయన సైతం పరిష్కరించలేక గాలికి వదిలేసిన సమస్యలూ చాలానే ఉన్నాయి. ఇదిలా ఉంటే... ఇవాళ దాసరి స్థానంలో చిరంజీవిని కూర్చోబెట్టాలని దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, నిర్మాతల మండలి అధ్యక్షుడు సి. కళ్యాణ్ వంటి వారు కోరుకుంటున్నారు.


కరోనా కష్టకాలంలో సినీరంగానికి చెందిన వారంతా అటు ప్రధాని సహాయ నిధితో పాటు ఇటు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయనిధికి విరాళాలు ఇచ్చారు. ఇదే సమయంలో చిరంజీవి సినీ కార్మికులకు విరాళం ప్రకటించారు. అక్కడ నుండి వరదలా విరాళాలు వెల్లువెత్తాయి. కానీ ఈ మొత్తాన్ని ఎవరి చేతుల్లో పెట్టాలన్నదే పెద్ద సమస్యగా మారింది. ఎందుకంటే... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌తో పాటు తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్‌కూ ప్రాధాన్యం పెరిగింది. దాంతో కొందరు సినీ పెద్దలు అక్కడి, ఇక్కడి వ్యక్తులను కలుపుతూ చిరంజీవి ఛైర్మన్‌గా కరోనా క్రైసిస్ ఛారిటీని ఏర్పాటు చేశారు. అయితే... ఇది కొందరికి నచ్చలేదు. సినిమా రంగానికి పెద్దగా చిరంజీవిని ప్రకటించడం ఏమిటన్నది వారి బాధ. దీనికి తోడు తలసాని శ్రీనివాస్‌యాదవ్ లాక్‌డౌన్ టైమ్‌లో సినీ రంగానికి చెందిన వివిధ విభాగాల వారిని చిరంజీవి ఇంటికే పిలిపించి చర్చలు జరిపారు. వారిలో కొందరికి అసలు సమాచారమే లేదు. ఆ తర్వాత వీరంతా సీఎం కేసీఆర్‌నూ కలిశారు. ఇటు తెలంగాణ ప్రభుత్వం, అటు చిత్రసీమలోని కొందరు ప్రముఖులు చిరంజీవికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం బాలకృష్ణ వర్గానికి సహజంగానే కష్టమని పించిది. అందుకే సీఎంతో జరిగిన సమావేశాల గురించి తనకు ఎవరూ చెప్పలేదని బాలకృష్ణ ప్రకటించ గానే ఈ వర్గాలన్ని కాస్తంత గొంతు పెంచాయి. దీనికి తోటు బాలకృష్ణను విమర్శిస్తూ నాగబాబు ప్రకటన చేయడం అగ్నికి ఆజ్యం పోసినట్టయ్యింది.

బాలకృష్ణను ఆహ్వానించకపోవడం చిరంజీవి తప్పు అని, సినీరంగానికి చెందిన సంస్థలు ఉండగా, చిరంజీవి తన ఇంట్లో పరిశ్రమకు సంబంధించిన సమావేశాలు ఎలా నిర్వహిస్తారని నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. దాసరి సినిమా రంగానికి సంబంధించిన వివిధ యూనియన్లకు దన్నుగా ఉంటే, చిరంజీవి వంటి వారు ఆ వ్యవస్థలను బలహీన పరుస్తున్నారని ఆరోపించారు. బాలకృష్ణను పిలిచారా లేదా అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా, లేని వివాదాన్ని కొందరు కావాలని పెద్దది చేస్తున్నారని కల్యాణ్, భరద్వాజ వంటి వారు ఎదురుదాడికి దిగారు. అంతేకాదు బాలకృష్ణతో తాము మాట్లాడి జరిగిన విషయాలను కూలంకషంగా తెలియచేశామని వారు చెబుతున్నారు. కొసమెరుపు ఏమిటంటే... ఈ నేపథ్యంలో సీనియర్ నిర్మాత, నటుడు కృష్ణ సోదరుడు జి. ఆదిశేషగిరి రావు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇటు ఫిల్మ్ ఛాంబర్, అటు నిర్మాతల మండలి క్రియాశీలక పాత్ర పోషిస్తే మరో వ్యక్తి కల్పించుకోవాల్సిన అవసరమే ఉండదని, ఆయా సంస్థలలోని కార్యవర్గ సభ్యులు అహాన్ని వీడి కార్యాచరణపై దృష్టి పెట్టాలని అన్నారు. సినిమా సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తున్న వారిని విమర్శించడం తగదని హితవు పలికారు. మరి కరోనా కారణంగా రోడ్డున పడ్డ సినీ కార్మికులకు సీసీసీ ఆధ్వర్యంలో ఒకసారి సాయం చేసిన ఈ పెద్దలంతా, తుదివిడత సాయంపై దృష్టి పెడతారా? లేక తమలో తామే కీచులాడుకుంటూ కాలయాపన చేస్తారా? అనేది వేచి చూడాలి!


తామెవరో, ఎటువంటి ఘనచరిత్రకు వారసులో
మన భావితరాలకు తెలియాలి గదా!
ఆ దృష్టితో రూపొందించినదే ఈ బాల పుస్తకమాల

భారత భారతి











అతి తక్కువ ఖరీదులో లభిస్తున్న అత్యంత ఉపయోగకరమైన
భారత భారతి పుస్తకమాలను మీ ఇంటిలో,
పాఠశాలలో చదివించండి.
మీ పిల్లలు సవ్యమైనది ఎదగడానికి దోహదపడండి.

భారత భారతి బాల పుస్తకమాలగా ఇప్పటికి వెలువడిన
166 పుస్తకాలు విడివిడిగా ఒక్కొక్కటి 15 రూపాయలు.
మొత్తం సెట్ 2150 రూ॥లకే లభిస్తుంది.









సాహిత్యనికేతన్
3-4-852, కేశవనిలయం,
బర్కత్‌పురా, హైదరాబాద్ - 27.
దూరవాణి : 040-27563236

సాహిత్యనికేతన్
ఏలూరురోడ్, గవర్నరుపేట,
విజయవాడ - 2.
దూరవాణి : 9440643348

Volume : 72 Issue : 34
JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1,
Lingampally, Kachiguda, Hyderabad-500027
email : jagritiweekly@gmail.com, web : jagritiweekly.com

Date of Publication Every Monday : 08.06.2020
Date of Posting Every Friday : 05.06.2020
Postal Regn. No. HSE/1052/2018-2020
RNI Regd. No. 3270/57

MAHAVEER
GROUP OF INSTITUTIONS

(AN ISO 9001-2008 CERTIFIED INSTITUTION)







Counseling Code : MHVR

MAHAVEER
INSTITUTE OF SCIENCE & TECHNOLOGY

Estd : 2001

(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)
Email: mist.admissions@gmail.com | website : mist.ac.in

Courses Offered :

B.Tech	ECE | EEE | CSE | IT | MECH. | CIVIL | AERO	PG	
M.Tech	DE & CS | VLSI | PE & ES | CSE | SE | AMS	MBA	

Counseling Code : MHVR

MAHAVEER
Institute of Science & Technology Polytechnic (2nd Shift)

Estd : 2009

(Approved by AICTE, Affiliated to SBTET Hyderabad.)
Email: mist.admissions@gmail.com | website : mist.ac.in

Courses Offered :

Polytechnic	DECE | DEEE | DCME | DME | DCE

Counseling Code : AARM

AAR MAHAVEER
ENGINEERING COLLEGE

Estd : 2010

(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)
Email: aarm.admissions@gmail.com | website : aarm.ac.in

Courses Offered :

B.Tech	ECE | EEE | CSE | MECH.

MAHAVEER DEGREE COLLEGE
For Arts, Commerce & Science

Estd : 2014

(Approved by Telangana Govt. - Affiliated to Osmania University)
Email: mdc.admissions@gmail.com | website : mahaveerdegreecollege.com

Courses Offered :

B.Com	Computers & General	B.Sc	MSCs

Sponsored by MAHAVEER EDUCATIONAL SOCIETY

FOR NRI / MANAGEMENT SEATS

Ph: 040-29880079, 29880086, 29880089, 29880081, 29880087
Cell : 9542001907, 9849944411
Vyasapuri, Bandlaguda, Post : Keshavgiri, Hyderabad - 500 005.